RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal



సంపుటి: 19 సంచిక:251 హైదరాబాద్, శుక్రవారం,11 ఏప్రిల్ 2025 పేజీలు: 12 వెల: 1.00

## దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉంది: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: పోలీసులకు యంగ్ ఇండియా స్కూల్ అత్యంత ముఖ్యమైందని సీఎం రేవంత్‌రెడ్డి ( అన్నారు. రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో ఆయన యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌ను ప్రారంభించి మాట్లాడారు. పోలీసు శాఖపై తనకు స్పష్టమైన ఆలోచన ఉందన్నారు. దేశంలో ఉన్న గొప్ప వర్సిటీలు నెహ్రూ స్థాపించినవేనని చెప్పారు. "16 నెలలైనా బ్రాండ్ ఎందుకు సృష్టించుకోలేదని నన్ను కొందరు అడుగుతున్నారు. యంగ్ ఇండియాలో చదువు, ఉపాధే నా బ్రాండ్. కొందరు ఉద్యమ నేతలం, తెలంగాణ ప్రదాతలమని అనుకుంటున్నారు. దేశానికే దార్శనికుడు పీవీ నరసింహారావు. యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని స్థాపించాం. దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉంది. కేజీ టు పీజీ వరకు నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు రావు. యంగ్ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్‌ను సమకూర్చుకోవాలి. నిధుల విషయంలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.



## ఉప ప్రధానిగా నీతీశ్ కుమార్.. ?

బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ దేశ ఉప ప్రధాని పదవిని చేపట్టనున్నారా..? ఇప్పుడు ఈ వార్త దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. భాజపా సీనియర్ నేత చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణం.



మాజీ కేంద్రమంత్రి అశ్వినీ కుమార్ చౌబే ( తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. జేడీయూ అధినేత నీతీశ్ కుమార్‌ను ఉపప్రధానిగా చూడాలనుకుంటున్నట్లు చెప్పారు. "ఎన్డీయేకు నీతీశ్ చేసిన సేవలు వెలకట్టలేనివి. సంకీర్ణ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సేవలను గుర్తించి ఆయనకు డిప్యూటీ పీఎం పదవి ఇవ్వాలన్నది నా కోరిక. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం. ఒకవేళ అదే జరిగితే.. బిహార్ నుంచి ఆ స్థానానికి చేరిన రెండో వ్యక్తిగా నీతీశ్ నిలుస్తారు" అని అన్నారు. అంతకుముందు బిహార్ నుంచి బాబూ జగ్జీవన్ రామ్ ఉపప్రధానిగా పనిచేశారు.

ఈ ఏడాది చివర్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లనుంది. నీతీశ్ మరోసారి ఎన్నికల్లో పోటీ చేయాలని అనుకుంటున్నారు. రెండు దశాబ్దాలకుపైగా రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న నీతీశ్.. ముఖ్యమంత్రి పదవిపై ఆశతో మళ్లీ కూటమి మారే ప్రయత్నం చేస్తారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఏ పార్టీతో జట్టుకట్టినా ముఖ్యమంత్రి స్థానం మాత్రం ఆయనదే. రాష్ట్రంలో ఈ రాజకీయాలతో కూటమిలో రెండోస్థానానికే పరిమితమైన భాజపా.. ఆయన్ను గౌరవప్రదంగా పక్కన పెట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే సీఎం అభ్యర్థిగా నీతీశ్ కుమార్‌ను ప్రకటించేందుకు భాజపా ఆసక్తి చూపడం లేదంటూ ఇటీవల ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల మధ్య భాజపా నేత ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది.

## చల్లబడిన వాతావరణం.. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం




హైదరాబాద్: నగరంలో పలు చోట్ల వర్షం కురుస్తోంది. ఉదయం నుంచే వాతావరణం చల్లబడగా.. తాజాగా వర్షం మొదలైంది. మియాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. మేడ్చల్, గగిల్లాపూర్ తదితర ప్రాంతాల్లో చిరు జల్లులు పడుతున్నాయి. ఎస్ఆర్ నగర్, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రోడ్లు జలమయం అయ్యాయి. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో వర్షాలు పడుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్‌లో ఇవాళ తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు కొనసాగే అవకాశం ఉందని వెల్లడించింది. నగరంలో రానున్న 48 గంటల పాటు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని పేర్కొంది.

రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఇవాళ సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే సూచనలున్నాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఇప్పటికే ఎల్లో హెచ్చరికలు జారీచేసినట్లు తెలిపింది. రేపు (ఏప్రిల్ 11న) కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. వికారాబాద్ జిల్లా తాండూరులో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తోంది. విద్యుత్ సరఫరా మూడు గంటలుగా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

### అప్రమత్తంగా ఉండాలి: సీఎం రేవంత్

రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. వాతావరణ శాఖ సూచనలను అధికారులు పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అప్రమత్తంగా ఉంటూ.. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

## ఏఐ రాకతో సాంకేతిక యుద్ధం జరుగుతోంది: రాజ్‌నాథ్ సింగ్

చెన్నై: రాజకీయ, సైనిక లక్ష్యాలను సాధించుకునేందుకు కొందరు సైబర్ దాడులను సాధనాలుగా వినియోగిస్తున్నారని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం కూడా ఇందులో ఓ భాగమని వ్యాఖ్యానించారు. తమిళనాడులోని (డిఫెన్స్ సర్వీస్ స్టాఫ్ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

ప్రస్తుతం కొనసాగుతున్న సంఘర్షణలు, పరిస్థితులు సంప్రదాయ యుద్ధాలకు భిన్నంగా మారుతున్నాయని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. "నానాటికీ అభివృద్ధి చెందుతున్న సాంకేతికత మానవ ప్రమేయం లేని వ్యవస్థను సృష్టిస్తోంది. చాలా విషయాలను ఏఐ అంచనా వేయడం చూస్తున్నాం. ఇప్పుడు సంప్రదాయ యుద్ధాలు (భూమి, జల, వాయు మార్గాల్లో చేసే యుద్ధం) చేసుకునే కాలం పోయింది. ఏఐ రాకతో సాంకేతిక యుద్ధం జరుగుతోంది" అని ప్రసంగించారు. "ప్రస్తుతం మనమంతా 'గ్రే జోన్', హైబ్రిడ్ యుద్ధ శకంలో ఉన్నాము. రాజకీయ, సైనిక లక్ష్యాలను సాధించుకోవడానికి కొందరు సైబర్ దాడులను వినియోగిస్తున్నారు. ఆర్థిక యుద్ధం అనేది ఒక్క తూటా కూడా పేల్చకుండా రాజకీయ, సైనిక లక్ష్యాలను అమలుచేయగలవు.

## కంచ గచ్చిబౌలి భూములపై కేంద్ర కమిటీకి తెలంగాణ ప్రభుత్వం నివేదిక

హైదరాబాద్: నగరంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం లో పర్యావరణ, అటవీ శాఖల కేంద్ర సాధికారిక కమిటీతో తెలంగాణ ప్రభుత్వ అధికారుల భేటీ ముగిసింది. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని పరిశీలించేందుకు కేంద్ర



సాధికారిక కమిటీ హైదరాబాద్‌కు వచ్చింది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసింది. అనంతరం అధికారులతో భేటీ అయింది. దాదాపు 3 గంటలపాటు ప్రభుత్వ అధికారులతో కమిటీ భేటీ అయింది. సీఎస్ శాంతికుమారి, పరిశ్రమల శాఖ కార్యదర్శి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, డీజీపీ జితేందర్, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమావేశానికి హాజరయ్యారు. 400 ఎకరాల భూమికి సంబంధించిన రికార్డులు, ప్రభుత్వ విధివిధానాలు, ఈ క్రమంలో చోటుచేసుకున్న పరిణామాలపై పూర్తి వివరాలతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కమిటీకి నివేదిక సమర్పించారు.

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ఇవాళ కమిటీ వరుస సమావేశాలు నిర్వహించింది. ఉదయం భూములను సందర్శించిన కమిటీ.. క్షేత్రస్థాయిలో పరిస్థితులపై వివరాలను తెలుసుకుంది. అనంతరం ఎంసీహెచ్ఆర్‌డీలో విద్యార్థి సంఘాల నేతలతో భేటీ అయి.. వివరాలు సేకరించింది. తాజ్ కృష్ణలో భారాస నేతలతో భేటీ అయింది. మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలోని బృందం ఈ వ్యవహారంపై కమిటీకి నివేదిక ఇచ్చింది. హెచ్‌సీయూ పాలకవర్గం, భాజపా ఎంపీలతోనూ భేటీ అయిన కమిటీ.. భూముల అంశంపై సమగ్ర వివరాలు తీసుకుంది.

టీజీఐఐసీ ఈ భూములను చదును చేపట్టిన నేపథ్యంలో.. సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నివేదిక అందజేయాలని కమిటీకి సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే బుధవారం సెంట్రల్ ఎంపవర్ కమిటీ ఛైర్మన్ సిద్ధాంత దాస్, మరో ఇద్దరు సభ్యులు హైదరాబాద్‌కు వచ్చారు. వీరు కంచ గచ్చిబౌలి భూముల్లో పరిశీలన జరిపి.. వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసి సుప్రీంకోర్టుకు నివేదిక అందించనున్నారు.

## అత్యుత్తమ స్కూల్ గా యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్

దేశంలో ఎక్కడా లేని విధంగా పోలీసుల పిల్లలకు ప్రత్యేకంగా స్కూల్ ను ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణకే దక్కుతుంది. ఈ రోజు చరిత్రలో నిలిచిపోతుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. గురువారం నాడు యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో అయన మాట్లాడారు. పోలీసుల విధి నిర్వహణ కత్తిమీద సాములాంటిది. వారి త్యాగాలకు మనం వెల కట్టలేం. మనం ప్రశాంతంగా ఉంటున్నామంటే దానికి కారణం పోలీసులే. వారి కోసం మనమేం చేసిన తక్కువే.

పోలీసుల సంక్షేమానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాబోయే పదేళ్లలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ దేశంలోనే అత్యుత్తమ స్కూల్స్ లో ఒకటిగా నిలిపేందుకు కృషి చేస్తామని అన్నారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రైవేట్ ఇంటర్నేషనల్ స్కూల్స్ కు ధీటుగా ఈ పాఠశాలను తీర్చి దిద్దుతాం.

ఇక్కడ చదువుకునే విద్యార్థులను అకడమిక్స్ తో పాటు అన్ని రంగాల్లోనూ మెరుగ్గా రాణించేలా ప్రత్యేక శిక్షణ ఇస్తాం. హోంగార్డు నుంచి డీజీపీ పిల్లల వరకు అందరికీ ఇక్కడ చదువుకునే అవకాశం కల్పించాం. విద్య, వైద్యంపై మా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతాం. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ లో చదివే విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చి దిద్దుతాం. స్కూల్ నిర్మాణానికి ఎంతో మంది దాతలు ముందుకొస్తున్నారు. వారికి ప్రభుత్వం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు. ఈ స్కూల్ నిర్వహణలో అందర్నీ భాగస్వామ్యం చేసి... గొప్ప స్కూల్ గా తీర్చి దిద్దుతామని అన్నారు.

## భారాస తీరు.. దొంగే దొంగ అని అరిచినట్లుంది: ఎంపీ రఘునందన్‌రావు

%హైదరాబాద్: నగరంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో భారాస నేతల తీరుపై భాజపా ఎంపీ రఘునందన్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్, హరీశ్‌రావుపై విమర్శలు గుప్పించారు. "భారాస ప్రభుత్వంలో భూములను అడ్డగోలుగా అమ్మేశారు. ఇప్పుడు దొంగనే దొంగ అని అరిచినట్లు ఉంది. భారాస పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఎక్కడికి పోయారు? హెచ్‌సీయూ భూములపై ఎందుకు సమీక్ష చేయలేదు? ఆ భూములను రికార్డుల్లోకి ఎందుకు ఎక్కించలేదు? ఇప్పుడేమో భారాస నేతలు మొసలి కన్నీళ్లు కార్చుతున్నారు. భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. హెచ్‌సీయూ భూములను కాపాడాలని మేము కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను కలిశాం. ఇంచు భూమి పోకుండా విద్యార్థుల తరఫున పోరాడతాం"అని రఘునందన్‌రావు అన్నారు.



భారత శక్తి
VOICE OF INDIAN

## భారత్-అమెరికా కొత్త ఫార్ములా

టారిఫ్స్.. ప్రపంచ వ్యాప్తంగా కల్లోలం సృష్టిస్తున్న వన్ అండ్ ఓన్లీ వర్డ్ ఇది. ట్రంప్ యాక్షన్‌కు చైనా వంటి దేశాలు ప్రతీకారానికి దిగడం ప్రపంచాన్ని కలవరపెడుతోంది. ఈ వాణిజ్య యుద్ధం.. ఎక్కడ ఆర్థిక మాంద్యంగా మారుతుందో అన్న ఆందోళనలే చాలా దేశాల్లో కనిపిస్తున్నాయి. మరి డొనాల్డ్ ట్రంప్ టారిఫ్స్‌పై భారత్ రియాక్షన్ ఏంటి?.. చైనా చేసినట్టు ప్రతీకార పన్నులకు దిగుతుందా? లేక ట్రంప్‌కు తలవంచి సర్దుకుపోతుందా? అంటే ఈ రెండూ కాదు.. అంతకుమించిన ఫార్ములాను తెరపైకి తెచ్చింది. ఆ ఫార్ములా కనుక వర్కౌట్ అయితే ట్రంప్ టారిఫ్స్ ప్రభావం మన దేశంపై ఉండకపోగా.. వాణిజ్యంలో సరికొత్త లక్ష్యాలను చేరుకోవడం ఈజీ అవుతుంది. పైగా ఆ ఫార్ములాను జైశంకర్ హ్యాండిల్ చేస్తున్నారు. కాబట్టి ఫెయిల్ అయ్యే ఛాన్స్ కూడా ఉండకపోవచ్చు. ఇంతకూ, ట్రంప్ టారిఫ్స్ టెర్రర్ పుట్టిస్తున్న వేళ.. భారత్-అమెరికా అమలు చేయబోతున్న ఫార్ములా ఏంటి 2022 ఫిబ్రవరి 24న ఉక్రెయిన్‌పై రష్యా దండెత్తింది. అప్పుడు ప్రపంచం రెండుగా చీలింది. ఉక్రెయిన్, రష్యాలో ఎవరు ఎవరివైపు అనే ప్రశ్న తలెత్తింది. కొన్నిదేశాలు ఉక్రెయిన్ వైపు నిలిస్తే.. మరి కొన్ని దేశాలు రష్యా వైపు నిలబడ్డాయి. భారత్ మాత్రం ఎవరివైపూ నిలబడలేదు. తన సిద్ధాంతం శాంతి మాత్రమే అని తేల్చి చెప్పింది. కీవ్‌వైపు నిలవాలని అమెరికా తీవ్ర ఒత్తిడి తెచ్చినా డోంట్ కేర్ అంటూ..అదే మాటపై నిలబడింది. మొదట్లో భారత్ ధైర్యం ఏంటో ప్రపంచ దేశాలకు అర్థం కాలేదు. ఆ తర్వాత మాత్రం భారత్ నిర్ణయమే భేష్ అని ప్రపంచమే అంగీకరించింది. తొందర పడి ఏదో ఒక నిర్ణయం తీసు కుని, గుడ్డిగా ఎవరో ఒకరి పక్షాన నిలవడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని ప్రపంచానికి అర్థమైంది. ఇప్పుడు ట్రంప్ టారిఫ్స్ విషయంలో కూడా భారత్ అంతే కూల్‌గా వ్యవహరిస్తోంది. 26శాతం టారిఫ్స్ ప్రకటించగానే తొందరపడి ప్రతీకార పన్నులు ప్రకటించలేదు. ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిం చింది. ఇప్పుడు ఆ మార్గాలే భారత్‌ను బెటర్ పొజిషన్‌లో నిలబెట్టబోతున్నాయి.ట్రంప్ విధించిన టారిఫ్‌లపై చాలా దేశాలు ప్రతీకార చర్యలకు సిద్ధమవుతున్న వేళ భారత్ చేస్తున్న భిన్నమైన ఆలోచనలకు సాక్ష్యమే ఈ ట్వీట్. అగ్రరాజ్యంపై పరస్పర సుంకాలకు బదులుగా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంపై మోడీ సర్కార్ దృష్టిసారించింది. దీనిపై ఇరుదేశాల విదేశాంగ మంత్రులు జైశంకర్, మార్కో రూబియో ఫోన్‌లో కీలక చర్చలు జరిపారు. ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందానికి త్వరగా ఆమోదం తెలపాలని ఇరుపక్షాలు అంగీకారానికి వచ్చాయి. ఈ విషయాన్నే భారత విదేశాంగ మంత్రి జైశంకర్ సోషల్ మీడియాలో వెల్లడించారు. "అమెరికా విదేశాంగ మంత్రి రూబియోతో ఫోన్‌లో మాట్లాడా. ఇండో-పసిఫిక్, భారత ఉపఖండం, యూరప్, మధ్య ఆసియా, పశ్చిమాసియా, కరేబి యన్‌లో నెలకొన్న పరిస్థితులపై చర్చలు సాగించాం. భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని వీలైనంత త్వరగా చేసుకోవాల్సిన ఆవశ్యకతపై ఏకాభిప్రాయానికి వచ్చాం. దీనిపై మరిన్ని సంప్రదింపులు కొనసాగించేందుకు ఎదురుచూస్తున్నాం అని జైశంకర్ రాసుకొచ్చారు.అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం పూర్తయితే ట్రంప్ టారిఫ్స్.. మనకు వరంగా మారే అవకాశాలే అధికంగా ఉంటాయి. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం అంటే.. రెండు దేశాలు పరస్పర అంగీకారంతో దిగుమతులు, ఎగుమతులపై సుంకాలను తగ్గించే డీల్. దీని వల్ల వాణిజ్యానికి మరిన్ని అవకాశాలు లభిస్తాయి. వివరంగా చెప్పాలంటే.. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం అమల్లోకి వస్తే, రెండువైపులా చాలా ఉత్పత్తులపై సుంకాలు తగ్గిపోతాయి, లేదంటే రద్దు అవుతాయి. కొన్ని ప్రత్యేక ఉత్పత్తులపై మాత్రమే సుంకాలు కొనసాగొచ్చు. దీని వల్ల భారత్, అమెరికా టారిఫ వార్ సమస్య పరిష్కారమవుతుంది. ఇకపై అమెరికా నుంచి వచ్చే ఉత్పత్తులు చౌకగా లభిస్తాయి. అదే విధంగా, భారత్ నుంచి అగ్రరాజ్యానికి ఎగుమతి చేసే ఉత్పత్తులు, సేవలు కూడా మరింత పోటీ ధరలతో అందుబాటులోకి వస్తాయి. దీని వలన భారతీయ తయారీ రంగం, సేవా రంగం మరింత అభివృద్ధి చెందే అవకాశముంది. ఇప్పటికే మన దేశం.. ఆస్ట్రేలియా, మారిషస్, యూఏఈ, దక్షిణ కొరియా, సింగపూర్ వంటి దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇక బ్రిటన్, కెనడా, యూరోపియన్ యూనియన్, ఇజ్రాయెల్‌తో కూడా చర్చలు కొనసాగుతున్నాయి. ఈ దేశాల సంగతెలా ఉన్నా.. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఫైనల్ అయితే.. అది భారత్‌కు గేమ్ ఛేంజింగ్ మూమెంట్ అవుతుందన్నది విశ్లేషకుల అభిప్రాయం. అందుకు చాలా బలమైన కారణాలున్నాయి.చైనా, యూరోపియన్ యూనియన్‌పై అమెరికా ఆర్థిక యుద్ధం చేస్తే, ఆ పరిణామం భారత్‌కు వరంగా మారే అవకాశం ఉంది. ఎందుకంటే ఈ ట్రేడ్ వార్ బడా సంస్థలు భారత్‌కు వచ్చేలా చేస్తుంది. చైనా ఆల్రెడీ.. అమెరికా, యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య యుద్ధంలో ఉంది. అటు యూరోపియన్ యూనియన్ కూడా చైనాకు ప్రత్యామ్నాయం కోసం భారత్‌తోనే సంప్రదింపులు చేస్తోంది. ఈ పరిణామాలు మన దేశ వాణిజ్యానికి కలిసొచ్చే అంశాలే. చైనాను మరిన్ని కష్టాల్లోకి నెట్టేయబోతోంది కూడా ఈ పరిణామాలే. ఓవరాల్‌గా ఒక్కటి మాత్రం నిజం.. సంక్షోభాలు ఎదురైనప్పుడు తొందరపాటు చర్యలతోకాక.. సామరస్యంగా నిర్ణయాలు తీసుకుంటే ఫలితాలు పాజిటివ్‌గా వస్తాయని భారత్ మరోసారి ప్రపంచానికి చాటబోతోంది.

# పీ4 పథకంతో కుటుంబాల దత్తత

విజయవాడ, ఏప్రిల్ 10,

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా థింక్ ట్యాంక్ ను ఏర్పాటు చేసుకుంటారు. వారు అనేక రకాలుగా ఆలోచించి ఇటు ఓటు బ్యాంకు పెరిగి రాజకీయంగా పార్టీ బలోపేతం అవ్వడమే కాకుండా చంద్రబాబు పాలనకు మంచి మార్కులు జనంలో పడేలా అన్ని రకాలుగా ఆలోచించి తగిన పథకాలను రూపొందిస్తారు. థింక్ ట్యాంక్ రూపొందించిన వాటిలో వర్క్ అవుట్ అయ్యేవి మాత్రమే చంద్రబాబు అందిపుచ్చుకుంటారు. అందులో నుంచి ఈ ఏడాది వచ్చిందే పీ4 పథకం. పేదరిక నిర్మూలన కోసం ఈ పథకాన్ని తెచ్చారు. సంపన్నులు పది శాతం ఉంటే పేదరికం ఎక్కువ శాతం ఉంది కాబట్టి వారిని ఆదుకునేందుక ఈ పథకాన్ని తెచ్చారు.మొన్న ఉగాది నాడు పీ4 పథకాన్ని చంద్రబాబు నాయుడు అమరావతిలో ప్రారంభించారు. అయితే ఆశించిన రీతిలో ఇప్పటి వరకూ పెద్దగా రెస్పాన్స్ రాకపోవడంతో చంద్రబాబు పీ4 పథకానికి సంపన్నులు ఆకట్టుకునేలా చర్యలు తీసుకునేందుకు ప్రజాప్రతినిధులతో పాటు తనకు సుదీర్ఘకాలం నుంచి సహకారం అందిస్తూ వస్తున్న పారిశ్రామిక వేత్తలకు అప్పగించారు. వచ్చే ఆగస్టు 15వ తేదీ నాటికి కనీసం ఐదు లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ఆన్ లైన్ ద్వారా సంపన్నులు నేరుగా పేదలను ఆదుకునేలా అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు.నియోజకవర్గాల వారిలో ప్రధానంగా సంపన్నులను గురించి పీ4 పథకానికి సాయం అందించేందుకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు కూడా తమ వంతుగా ప్రయత్నం చేయాలని కోరారు. ఇది ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని ప్రజాప్రతినిధులను ఆదేశించారు. వచ్చే ఉగాది పండగ నాటికి ఎంత మేర బంగారు కుటుంబాలకు లబ్ది జరిగింది? సంపన్నుల పేర్లతో పాటు పారదర్శకంగా వివరాలను వెల్లడించి ఈ పథకాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా అవసరమైన చర్యలు సత్వరం ప్రారంభించాలని గట్టిగా కోరారు. ఒక పథకం విజయవంతం కావాలంటే తొలుత మనం శ్రమించాలని, తర్వాత పథకం దానంతట అదే విస్తృతంగా డెవెలెప్ అవుతుందని చంద్రబాబు గట్టిగా నమ్ముతున్నారు.ముఖ్యంగా పేదరికంలో మగ్గుతూ ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని బంగారు కుటుంబాల కింద ఎంపిక చేస్తే వారు కూడా పార్టీ జెండా దించకుండా మరింతగా రాజకీయంగా ఉపయోగపడతారని చంద్రబాబు వేస్తున్న అంచనాలు వర్క్ అవుట్ అయ్యే అవకాశం కనిపిస్తుంది. దీంతో పాటు వచ్చే ఏడాది కూడా మరో కొత్త పథకంతో జనం ముందుకు రావాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఇప్పటికే చంద్రబాబు థింక్ ట్యాంక్ నాలుగైదు పథకాలకు రూపకల్పన చేసినట్లు సమాచారం. వాటిలో వర్క్ అవుట్ అయ్యేవి మాత్రమే కాకుండా ప్రభుత్వంపై భారం పడకుండా ప్రజలు ఎక్కువ శాతం మంది లబ్ది పొందేలా మరొక కొత్త పథకాన్ని చంద్రబాబు తెచ్చేయోచనలో ఉన్నారు.

## పాపం.. గంగరాజు... ఒక్కరితో పెళ్లికైనా అనుమతి ఇవ్వండి

అనంతపురం, ఏప్రిల్ 10,

శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం గుమ్మయ్య గారి పల్లి కి చెందిన గంగరాజుకు కర్ణాటక రాష్ట్రం చిక్కబల్లాపూర్ కు చెందిన ఇద్దరు యువతులతో నిశ్చితార్థం జరిగింది. ఈనెల 10న గోరంట్లలో పెళ్లికి ముహూర్తం కూడా ఖరారు చేశారు. వారి వివాహానికి సంబంధించి పెళ్లి కార్డు సైతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇద్దరమ్మాయిలతో పెళ్లి.. లక్కీ చాన్స్ కొట్టేసాడు అంటూ కామెంట్లు కూడా వచ్చాయి.సాధారణంగా వివాహంఅనేది ఒక యజ్ఞం లా మారిపోయింది. సరైన అమ్మాయి దొరకక చాలామంది అబ్బాయిలు సతమతమవుతుంటారు. పెళ్లి చేసుకునేందుకు చాలా రకాలుగా ఇబ్బంది పడుతుంటారు. సంబంధాలు చూస్తూ చూస్తూ చివరకు విసిగిపోయిన వారు ఉంటారు. కానీ ఓ యువకుడికి మాత్రం అరుదైన అవకాశం దక్కింది. అలా సృష్టించుకున్నాడు ఆయన ఆ అవకాశం. ఏకంగా ఇద్దరు యువతులతో పెళ్లికి రెడీ అయిపోయాడు. అయితే ఆ ఇద్దరు యువతులు కూడా అక్కాచెల్లెళ్లు కావడం మరీ విశేషం. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం గుమ్మయ్య గారి పల్లి కి చెందిన గంగరాజుకు కర్ణాటక రాష్ట్రం చిక్కబల్లాపూర్ కు చెందిన ఇద్దరు యువతులతో నిశ్చితార్థం జరిగింది. ఈనెల 10న గోరంట్లలో పెళ్లికి ముహూర్తం కూడా ఖరారు చేశారు. వారి వివాహానికి సంబంధించి పెళ్లి కార్డు సైతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇద్దరమ్మాయిలతో పెళ్లి.. లక్కీ చాన్స్ కొట్టేసాడు అంటూ కామెంట్లు కూడా వచ్చాయి. అయితే ఈ క్రమంలో సోషల్ మీడియా ద్వారా ఈ విషయం పోలీసుల వరకు వెళ్ళింది. దీంతో పోలీసు విచారణలో అడ్డంగా బుక్కయ్యాడు సదరు వరుడు. ఆ ఇద్దరూ అక్కా చెల్లెళ్లు అని తేలగా.. మైనర్లు అని పోలీసులు గుర్తించారు. ఆ వివాహాలను నిలిపివేయించారు. సదరు యువకుడితో పాటు కుటుంబ సభ్యులను పిలిచి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. మైనర్లను వివాహం చేసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. దీంతో ఆ పెళ్లిని నిలిపివేశారు.అయితే ఈ ఇద్దరు యువతులు అక్కా చెల్లెళ్లు కావడం విశేషం. అందులో ఒకరికి పదహారేళ్లు , మరొకరికి 15 ఏళ్లు ఉన్నాయని తెలిసింది. వెంటనే అధికారులు ఇరువైపులా తల్లిదండ్రులను, కళ్యాణ మండపం నిర్వాహకుడిని పోలీస్ స్టేషన్ కు పిలిచి మాట్లాడారు. అయితే ఇద్దరితో కాకపోయినా.. ఒకరితోనైనా పెళ్లి చేసేందుకు అనుమతించాలని వారు కోరారు. కానీ ఇద్దరు మైనర్లు కావడంతో అధికారులు నిరాకరించారు. చిన్నపిల్లలకు వివాహాలు చేస్తే వచ్చే సమస్యలను వారికి వివరించారు. అయితే ఒక్క యువకుడికి ఇద్దరు అక్కచెల్లెళ్లను వివాహం జరిపించేందుకు సిద్ధపడడం వెనుక మతలబు ఏమిటో అర్థం కావడం లేదు. అయితే కేవలం వెడ్డింగ్ కార్డు వైరల్ కావడంతోనే ఈ పెళ్లి నిలిచిపోయింది. లేకుంటే సదరు యువకుడు పెళ్లి చేసుకోవడం? డ్యూయెట్లు పాడుకోవడం జరిగిపోయేది.

## పోలీసులపై జగన్ వ్యాఖ్యలను ఖండించిన పురందేశ్వరి

అమరావతి

ఏ రాజకీయ నాయకుల చొరవతోను,ఏదొక వ్యవస్థ చొరవతోను పోలీసులు అవ్వరు. ఎంతో కష్ట తరమైన పరీక్షల్లో ఉత్తీర్ణులు అయ్యాక వారు ఆ అర్హత సాధిస్తారని బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. శాంతి భద్రతలని కాపాడే బాధ్యతని వారి భుజాన వేసుకునేటువంటి నాలుగోవ సింహం గా పోలీస్ వ్యవస్థని ప్రతి ఒక్కరు గుర్తిస్తుంటారు. వారి ప్రాణాలని పెట్టి శాంతి భద్రతలని కాపాడటంలో ప్రధాన పాత్ర పోసిస్తారు. నాలుగోవ సింహం గా పరిగినించబడిన పోలీస్ వ్యవస్థని ఉద్దేశించి జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలని ఖండిస్తున్నామని అన్నారు.

సత్యసాయిజిల్లా ఎస్పీ ఒక మహిళ అని కూడా లేకుండా విచక్షణ కోల్పోయి జగన్ వ్యాఖ్యానించటం సమంజసం కాదు. 5వేల మంది మహిళ పోలీస్ లు ఉన్నారనే విషయం జగన్ కి తెలుసా అని ప్రశ్నించారు.

ఈ వ్యాఖ్యలు కేవలం ఆ మహిళలనే కాదు ఆ వ్యవస్థలో పని చేసే ప్రతి ఒక్కరిని కించపరిచాయి. జగన్ మోహన్ రెడ్డి ఆ వ్యవస్థకి క్షమాపణ చెప్పాలని బీజేపీ డిమాండ్ చేస్తుందని అన్నారు.

## గడువు ఇచ్చినందుకు ధన్యవాదాలు షాద్ నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్

ఎల్ఆర్ఎస్ రాయితీ గడువును పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే నిర్ణయం తీసుకుందనీ దీనివల్ల మరికొంత సమయం లబ్ధిదారులకు దొరుకుతుందని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ రియల్టర్లు ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం షాద్ నగర్ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను రియాల్టర్లు కలుసుకొని ఆయనను శాలువాతో సన్మానించారు. లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) రుసుములో ప్రభుత్వం ఇచ్చిన రాయితీ గడువు గత నెల 31తో ముగిసిందనీ దీంతో ఏప్రిల్ 30వ తేదీ వరకు గడువును ప్రభుత్వం పొడిగించిందన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో మరో నెల రోజుల పాటు 25 శాతం రిబేట్ వర్తించనుందనీ ప్రభుత్వం దురదృష్టం అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని గడువు పొడిగించడం లబ్ధి చేకూరడం మంచి విషయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ప్రత్యేకంగా కలుసుకొని వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్, రాజు గౌడ్, ఉపాధ్యక్షులు ఎండి కబీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి మంచిరేవుల అశోక్, మహమ్మద్ అజమాత్, ఖాలేద్ ఖాన్, దాస రమేష్, శ్రీనివాస్ చారి, శ్రీను, దర్శన్, యాదగిరి, పవన్ తదితరులు పాల్గొన్నారు

## రోజా సీక్రెట్ మీటింగ్ పై రచ్చ రెండు పార్టీల్లోనూ ప్రచారం



తిరుపతి, ఏప్రిల్ 10,

ఆర్కే రోజా. మాజీ మంత్రి. వైసీపీ మౌత్ పీస్. పాలిటిక్స్‌లోనూ ఖబర్దస్త్ కామెడీ చేస్తుంటారు. గతంలో వైసీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజకీయమంతా రోజా చుట్టూనే తిరిగింది. అసెంబ్లీలోనూ ఓవరాక్షన్ చేశారు. ఆనాటి స్పీకర్ కోడల.. ఆమెను ఏడాదికిపైగా సభ నుంచి సస్పెండ్ చేశారు. ఫైర్ బ్రాండ్ లీడర్‌గా ఆ రోజుల్లో ఓ వెలుగు వెలిగారు. కానీ, ఈసారి మాత్రం సీన్ మారింది. దారుణ పరాజయంతో ఇంటికే పరిమితమవుతున్నారు. రాజకీయాల్లో యాక్టివ్‌గా లేరు. మీడియా ముందుకూ రావట్లేదు. ఆమెను టన్నుల్లో భయం వెంటాడుతోందని అంటున్నారు.అరెస్టుల లిస్టులో బోరుగడ్డ, పోసాని, వల్లభనేనిల తర్వాత.. పెద్దిరెడ్డి, కొడాలి, పేర్ని, అంబటి, రోజాల పేర్లే వినిపిస్తున్నాయి. కొడాలి హాస్పిటల్‌లో ఉండటంతో ప్రస్తుతానికి కాస్త రిలాక్స్. పేర్నికి ఆల్రెడీ ఉచ్చు బిగిసింది. పెద్దిరెడ్డి, అంబటి, రోజాల కోసం వేట మొదలైంది. ఇదే ఇప్పుడు రోజమ్మను టెన్షన్‌కు గురి చేస్తోందని అంటున్నారు. తన అరెస్ట్ పక్కా అని ఫిక్స్ అవడంతో.. ఆకులు పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. టీడీపీలో ఉన్న పాత పరిచయాలను కొత్తగా వాడేసుకుంటున్నారట. చంద్రబాబు కేబినెట్‌లో కీలక పోస్టులో ఉన్న ఓ మంత్రితో ఇటీవల రోజా రహస్యంగా సమావేశమయ్యారని తెలుస్తోంది. రాయలసీమకు చెందిన ఆ మంత్రిని రోజా విజయవాడలో కలిశారట. ఇదే అంశం ఇప్పుడు ఇటు టీడీపీలో, అటు వైసీపీలో కలకలం రేపుతోంది.

రోజా మంత్రిగా ఉన్నప్పుడు ఆడుదాం ఆంధ్ర పేరుతో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. ఆడుదాం ఆంధ్రపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతామని మంత్రి రాంప్రసాద్ ప్రకటించారు. పక్కా ఆధారాలు ఉన్నాయని రేపో, మాపో ఆర్కే రోజా అరెస్ట్ అంటూ ప్రచారమూ జరుగుతోంది. ఇలాంటి టైమ్‌లో ఓ మంత్రితో రోజా సీక్రెట్ మీటింగ్ అందుకోసమేనా? విచారణ నుంచి తప్పించుకోవడానికేనా? ఆ మంత్రితో లాబీయింగ్ చేస్తున్నారా? అందుకు చంద్రబాబు, లోకేశ్‌లు ఒప్పుకుంటారా?లోకేశ్ రెడ్‌బుక్ టాప్‌లిస్ట్‌లో ఉన్న రోజాను.. ఆ మంత్రి ఎందుకు కలిశారంటూ టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేష్, పవన్‌లపై రోజా చేసిన కామెంట్స్ గుర్తులేవా? అప్పుడే మర్చిపోయారా? ఆమెతో భేటీ కావాల్సిన అవసరం ఏముంది? అంటూ మండిపడుతున్నారు. మేటర్ చంద్రబాబు దృష్టికి కూడా వెళ్లిందని.. ఆయన సైతం వాళ్ల భేటీపై సీరియస్‌గా ఉన్నారని తెలుస్తోంది. త్వరలోనే ఆ మంత్రిని పిలిపించి మందలించే ఛాన్సెస్ ఉన్నాయని అంటున్నారుటీడీపీలోనే కాదు.. అటు వైసీపీ నేతలు కూడా రోజా తీరుపై ఫైర్ అవుతున్నారు. ఓ వైపు అధికార పార్టీపై తమ అధినేత తీవ్రంగా పోరాడుతుంటే.. ఆ మంత్రితో రోజా రహస్య సమావేశాలు ఏంటని ప్రశ్నిస్తున్నారు. మిగతా మాజీ మంత్రులు తమపై నమోదవుతున్న కేసులపై పోరాడుతుంటే.. రోజా మాత్రం ఇలా సరెండర్ కావడం పార్టీకి తలవొంపులని మండిపడుతున్నారు. ఎవరు ఏమనుకుంటున్నా.. రోజా మాత్రం కేసుల నుంచి ఎలాగైనా బయటపడాలని గట్టిగా ఫిక్స్ అయినట్టు తెలుస్తోంది. అక్రమ కేసులకు భయపడబోమని ప్రెస్‌మీట్‌లలో మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనే? మరోవైపు తన రాజకీయ అనుభవమంతా ఉపయోగించి.. రహస్య మంత్రాంగంతో ఎలాగైనా చిక్కుల్లో చిక్కుకోకుండా తప్పించుకోవాలని ప్రయత్నిస్తున్నారు.

## వైఎస్ భారతిపై అసభ్యకర వ్యాఖ్యలు.. టీడీపీ కార్యకర్త సస్పెండ్

విజయవాడ

వైఎస్ భారతిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్పై తెలుగుదేశం అధిష్ఠానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ.. కేసు నమోదు చేయాలని పోలీసులను హై కమాండ్ ఆదేశించింది. టీడీపీ అధిష్టానం ఆదేశాలతో పోలీసులు కిరణ్పై కేసు నమోదు చేసారు. గుంటూరులో కిరణ్ను పోలీసులు అరెస్ట్ చేయనున్నారు. మరోవైపు క్షణికావేశంలో అలాంటి వ్యాఖ్యలు చేశానని తనను క్షమించాలని కిరణ్ కోరాడు.

## హెచ్ సీయూకు సుప్రీంకోర్టు సాధికారిక కమిటీ

హైదరాబాద్సుప్రీం కోర్టు నియమించిన సాధికారిక కమిటీ గురువారం నాడు కంచె గచ్చిబౌలిలో క్షేత్రస్థాయి పర్యటించింది. హెచ్ సీయూ ఇష్యూపై ఈనెల 16 వరకు స్టే వున్న సంగతి తెలిసిందే. ఇక్కడి పరిస్థితులు తెలుసుకునేందుకు సుప్రీంకోర్టు కమిటీ వచ్చింది.

## పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ లో మెగా జాబ్‌మేళా ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్

భూపాలపల్లి టౌన్, 10 ఏప్రిల్:

ఈనెల 26వ తేదీన భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్ లో జరిగే మెగా జాబ్ మేళా నిర్వహణకి సంబంధించిన ఏర్పాట్లను ఈరోజు గురువారం సింగరేణి, పోలీస్, ఎలక్ట్రిసిటీ, మున్సిపల్ ఇతర శాఖల అధికారులతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. జాబ్ మేళా కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి సుమారు పది వేల నుండి పదిహేను వేల మంది నిరుద్యోగ అభ్యర్థులు వచ్చే అవకాశాలు ఉన్నాయని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. టాస్క్ ప్రతినిధులను సమన్వయం చేసుకుని స్టాల్స్, రిజిస్ట్రేషన్ సెంటర్స్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. జాబ్ మేళాకు వచ్చే యువతీ, యువకులు ఇంటర్వ్యూలో పాల్గొనేలా సరిగా గైడ్ చేసేలా వాలంటీర్లను నియమించాలని సింగరేణి జీఎం ను కోరారు. దూర ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్థులకు రవాణా సదుపాయం, ఎండను దృష్టిలో పెట్టుకొని త్రాగునీరు, మజ్జిగ పాకెట్స్, భోజన వసతి అందుబాటులో ఉండేలా చూసుకో వాలన్నారు. అదేవిధంగా, అన్ని శాఖల జిల్లా అధికారులు సమన్వయం చేసుకుని జాబ్ మేళాను సక్సెస్ చేయాలని ఎమ్మెల్యే అన్నారు.

# కరీంనగర్ లో కార్పొరేషన్ వర్సెస్ ఇరిగేషన్

కరీంనగర్, ఏప్రిల్ 9,

కరీంనగర్ నగరపాలక సంస్థ కు ముఖ ద్వారం....పట్టణ ప్రారంభ ప్రాంతం....8వ డివిజన్ అల్గునూరు పరిధిలోని శివారు ప్రాంతం.... కరీంనగర్- హైదరాబాద్ రాజీవ్ రహదారికి సమీప ప్రాంతం... మానకొండూరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు కూత వేటు దూరం... ఇన్ని అడ్రస్సులు చెప్పిన ఆ కాలనీలను కనుక్కోలేని పరిస్థితి... ఎందుకంటే... ఆ కాలనీలకు 40ఏళ్లుగా గుర్తింపు లేదు... కనీసం ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని గుర్తిస్తూ ఓ బోర్డు కూడా ఏర్పాటు చేయలేని దుస్థితి... ప్రస్తుతం ఈ ప్రాంతాలన్నీ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్నాయి.అది కూడా కరీంనగర్ కు స్వాగతం చెప్పే మొట్టమొదటి కాలనీల సమస్యలపై ప్రత్యేక కథనం...ఒకప్పుడు ఎల్ ఎం డి కాలనీకి అనుబంధంగా ఇక్కడ శ్రీ వెంకటేశ్వర కాలనీ , హుస్సేన్ నగర్, క్రిస్టియన్ కాలనీ , వినాయక నగర్, చేపల కాలనీ , తమిళ కాలనీలు ఏర్పడ్డాయి.. ఇక్కడి ప్రాంతంలో ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులు, వ్యవసాయదారులు, మత్స్యకారులు ఉన్నారు. ఈ ప్రాంతానికి సమీపంలోనే ఎస్ ఆర్ ఎస్ పి (ఎల్ఎండి కాలనీ) కార్యాలయాలు, అలుగునూరు విద్యుత్ సబ్ స్టేషన్, పే అండ్ అకౌంట్ ఆఫీస్ , భూగర్భ జల శాఖ, మండల విద్యాధికారి కార్యాలయం, టీచర్ ట్రైనింగ్ సెం టర్, మానసిక వికలాంగుల పాఠశాల, బీసీ రెసిడెన్షియల్ హాస్టల్, మహిళా ప్రాంగణం లాంటి ఎన్నో ముఖ్యమైన కార్యాలయాలు, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి, శ్రీ రామ సాయి దేవాలయం లాంటివి ఉన్నా యి.ఇక్కడి ప్రాంత రహదారులన్నీ ఇరిగేషన్ భూములతో కనెక్ట్ అయ్యి ఉన్నాయి. రహదారుల అభివృద్ధి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ చూసుకుంటుందని ఎవరికి వారే అనుకొని దాదాపు 40 ఏళ్లుగా ఇక్కడి ప్రాంత రహదారుల అభివృద్ధిని మరిచిపోయారు. ఇంతటి ముఖ్యమైన ప్రాంతంలో నివసిస్తున్న కాలనీ ప్రజలు రోడ్ల విషయంలో, ఇతరసమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు.. కాలనీలో సరైన రోడ్లు , మురికి కాలువలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఒకప్పుడు అలుగునూరు గ్రామపంచాయతీలో అదే కష్టాలు.. నేడు నగరపాలక సంస్థలో ఉన్న అవే కష్టాలు... అసలు ఈ కాలనీలను పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు.. ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాలు కలిగి ఉండి, అనునిత్యం బిజీగా ఉండే ఈ ప్రాం తం నేడు అనేక సమస్యలతో కుట్టుమిట్టాడుతుంది. ప్రస్తుతం కాలనీ ప్రధాన రహదారి కేవలం 10 ఫీట్ల వెడల్పుతో ఉండి, కంకర తేలిపోయి, రహదారి చుట్టూ దట్టమైన చెట్లు, పిచ్చి మొక్కలతో రోడ్డు కమ్ముకపోయి ప్రమాదకరంగా మారిపోయింది. వాహనదారులు ప్రజలు రాకపోకలు కొనసాగించడానికి అనేక ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చింది. దీనికి తోడు రాత్రివేళ ఇక్కడి ప్రాంతంలో వీధి దీపాలు లేకపోవడంతో స్థానిక ప్రజలు నానా అవస్థలు పడు తున్నారు. ఇట్టి రహదారిని అభివృద్ధి చేయాలని ఐదేండ్లుగా ప్రజా ప్రతినిధులకు, అధికా రులకు అక్కడి కాలనీవాసులు ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకున్న పాపాన పోలేదు.కార్పొరేషన్ లో తమ కాలనీని విలీనం చేసి నేటికీ ఐదు సంవత్సరాలు గడిచిపోయాయని, కనీసం రోడ్డుకు అడ్డంగా అస్తవ్యస్తంగా ఉన్న పిచ్చి మొక్కలు, చెట్లను తొలగించడానికి చర్యలు తీసుకోకపోవడంతో, శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు చిందం నరసయ్య, బొంతల కళ్యాణ్ చంద్ర సోమవారం రోజున జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు .ప్రస్తుతం జిల్లా కలెక్టర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా ఉండడంతో భవి ష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇక్కడి రోడ్డును రెండు వరుసలతో , సెం ట్రల్ లైటింగ్ వ్యవస్థతో ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని , ప్రస్తుతం తక్షణ చర్యల కింద రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు , చెట్లను తొలగించి , మట్టి తో నైనా రహదారిని అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలని చిందం నరసయ్య, కళ్యాణ్ చంద్ర ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను కోరారు.

# కొండగట్టులో నేటి నుండి చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు

కొడిమ్యాల,

జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు లో నేటి నుండి చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగనున్నాయి. మూడు రోజులపాటు ఈ ఉత్సవాలు జరుగుతాయి. ప్రతి యేటా మహా రాష్ట్ర నుండి.,, భీవండి, తెలంగాణ అన్ని జిల్లాల నుండి భక్తులు, దీక్షా పరులు,స్వామి వారిని దర్శించుకుంటారు. 41,21,11,రోజుల దీక్షను హనుమాన్ జయంతి రోజున కోరికల ఇరుము డితో వెళ్లి స్నానమాచరించి దర్శనం చేసుకుని ఇరుముడిని కడుతారు. ఈ సారి 3లక్షల మంది హాజరు కానున్నట్లు భావిస్తున్నారు.

కొనసాగుతున్న ఏర్పాట్లు

చిన్న హనుమాన్ జయంతికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు పెద్ద ఎత్తున రానునుండడంతో భక్తుల సౌకర్యార్థం భారీ కేడ్ల నిర్మాణం, కోనేరు పరిశుభ్రత, త్రాగు నీటి వసతులపై దృష్టి సారించారు. ట్రాఫిక్ కంట్రోల్ కు ప్రత్యేక సిబ్బంది ని ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు అవసరం మేరకు లడ్డు పులిహోర తయారు చేస్తున్నారు. ఈ ఉత్సవాలకు ఆర్ టి సి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుంది. కొండగట్టు, వేములవాడ వెళ్ళడానికి వీలుగా ఏర్పాట్లు చేస్తారు. సుదూర ప్రాంతాల నుండి దీక్ష పరులు కాలి నడకన వచ్చి మొక్కులు తీర్చుకుంటారు.

# వాటర్ పార్క్ నిర్వహకులపై కేసు నమోదు

విశాఖపట్నంవిశాఖలోని విశ్వనాథ స్పోర్ట్స్ క్లబ్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే వాటర్ పార్కుకు వెళ్లిన ఏడేళ్ల బాలుడు రుషి మృతి చెందాడని ఈస్ట్ జోన్ పోలీసులు తెలిపారు. కనీస అను మతులు లేకుండానే వాటర్ పార్క్ నిర్వహిస్తున్నారని ఏసీపీ లక్ష్మణ మూర్తి వెల్లడించారు. వాటర్ పార్క్ వద్ద శిక్షణపొందిన నిపుణులు లేక పోవటం, సాయంత్రం 6 దాటిన తరువాత టికెట్ విక్రయించటం వంటి నిర్లక్ష్యాల వల్లే, రుషి మరణించాడని వివరించారు. స్పోర్ట్స్ క్లబ్ యాజమాన్యంపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ఒంటిమిట్ట రాముడి కళ్యాణానికి అంతా సిద్ధం

కడప, ఏప్రిల్ 10

కడప జిల్లా ఒంటిమిట్ట కోదండరాముడి కల్యాణోత్సవానికి తరలివచ్చే భక్తులకోసం లడ్డూలు సిద్ధం చేస్తోంది తిరుమల తిరుపతి దేవస్థానం. ఏప్రిల్ 6న ప్రారంభమైన శ్రీకోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11న సాయంత్రం 6.30 గంటల నుంచి 8.30 గంటల వరకు అత్యంత వైభవంగా శ్రీసీతారాముల కల్యాణం నిర్వహిస్తారు. రామచంద్రుడి కల్యాణాన్ని చూసి తరించేందుకు భారీగా భక్తులు తరలివస్తారు. ఈ కల్యాణోత్సవంలో పాల్గొనే భక్తులకు తిరుమల లడ్డూ ప్రసాదం అందించేందుకు ఏర్పాట్లు చేస్తోంది టీటీడీ. ఈ మేరకు తిరుమలలోని శ్రీవారి సేవాసదన్-2లో ఏప్రిల్ 09 బుధవారం రోజు శ్రీవారి సేవకుల సాయంతో లడ్డూలను ప్యాకింగ్ చేయించింది. డిప్యూటీ ఈవో శివప్రసాద్, ఏఈఓ బాలరాజు ఆధ్వర్యంలో దాదాపు 300 మంది తిరుమలేశుడి సేవకులు 70 వేల లడ్డూలు ప్యాకింగ్ చేశారు. ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన బుధవారం కోదండరాముడు నవనీత కృష్ణాలంకారంలో ముగ్ధ మనోహరంగా దర్శనమిచ్చారు. ఉదయం 7:30కు మొదలైన స్వామివారి ఊరేగింపు కన్నులపండువగా సాగింది. భక్త జన బృందాల చెక్క భజనలు, కోలాటాలతో మధ్య భక్తుల కీర్తనలు అందుకుంటూ స్వామివారు ముందుకు సాగారు. అడుగడుగునా కర్పూర నీరాజనాలు సమర్పించి భక్తులు కోదండరాముడి కృపకు పాత్రులయ్యారు. కృష్ణుడి అలంకారంలో ఉన్నందున రామచంద్రుడు వెన్న కుండతో భక్తులకు దర్శనమిచ్చారు.ఏటా నవమి రోజు మధ్యాహ్నం నిర్వహించే కల్యాణం తాను చూడలేకపోతున్నానని బాధపడిన చంద్రుడికి శ్రీరాముడు మాటిచ్చాడని.. అందుకే ఒంటిమిట్టలో పున్నమి కాంతుల్లో కల్యాణం జరుగుతుందని కథనం.చంద్రవంశానికి చెందిన విజయనగరరాజులు తమ కులదైవానికి తృప్తికలిగేలా రాత్రిపేట కల్యాణం జరిపించే ఆచారాన్ని అనుసరిస్తున్నారని మరో కథనం. కారణాలు ఏమైనా కానీ ఇతర వైష్ణవ ఆలయాలకు భిన్నంగా ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణ వేడుక పున్నమి కాంతుల్లో జరగడం ప్రత్యేకం. సీతారామలక్ష్మణులు వనవాసానికి వెళ్లే దారిలో జాంబవంతుడు



ఎదురయ్యాడు. అప్పటికి ఇంకా హనుమంతుడిని కలవలేదు రాముడు. మార్గ మధ్యలో ఓ కొండపై ఆశ్రమం నిర్మించి రామతారక మంత్రాన్ని జపిస్తూ తపస్సు ఆచిరిస్తూ కనిపించాడు జాంబవంతుడు. ఆ ఎదురుగా ఉన్న మరో గుట్టపై నుంచి కనిపించి వరాలు ప్రసాదించాడు శ్రీరాముడు. అప్పుడు రామభక్తితో సీతారామలక్ష్మణ మూర్తులను ఒకే శిలపై మలిచి ఇక్కడ ప్రతిష్టించాడు జాంబవంతుడు. ఎందుకే ఈ ప్రాంతాన్ని ఏకశిలా నగరం అని కూడా పిలుస్తారు. అందుకే ప్రతి రామాలయంలో ఉండే ఆంజనేయుడు ఇక్కడ కనిపించడు. ఈ క్షేత్రంలోనే పోతన భాగవతాన్ని అనువదించాడని చెబుతారు.ఇంకో కథనం ప్రకారం ఒంటిమిట్ట 1340లో అరణ్య ప్రాంతంగా ఉండేది. అక్కడ కేవలం మృకుండ మహర్షి ఆశ్రమం మాత్రమే ఉండేది. అక్కడికి వచ్చిన రాజా కంపరాయులుకు బోయ నాయకులైన ఒంటడు?మిట్టడు ఇద్దరూ అక్కడున్న రామతీర్థంలో నీటిని ఇచ్చి దాహం తీర్చారు. ఆ తర్వాత ఉపచారాలు చేశారు. అప్పటికే శిథిలమైన ఆ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. అలా వారి కోరిక మేరకు రాజా కంపరాయలు ఆలయ అభివృద్ధితో పాటూ చెరువు నిర్మాణం కూడా తలపెట్టారు. ఆ బాధ్యతను ఒంటడు, మిట్టడుకి అప్పగించారు. వారిద్వారా అభివృద్ధి చెందిన ప్రాంతం కావడంతో ఒంటిమిట్ట అనే పేరొచ్చిందని కూడా చెబుతారు.

# హాలియాలో బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం

నల్గొండ

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు రాబోయే రజతోత్సవ సభకు సమాయత్తమవుతున్నారు. వరంగల్లో ఈ నెల 27న జరగబోయే భారీ బహిరంగ సభ విజయవంతం కోసం నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ దిశానిర్దేశం చేశారు. హాలియా పట్టణ కేంద్రంలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాలు మరియు రెండు మున్సిపాలిటీల ముఖ్య నాయకులతో బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్, పార్టీ శ్రేణులకు రాబోయే సభ ప్రాముఖ్యతను వివరించారు.

# ప్రజా దర్బార్ లో పాల్గొన్న మంత్రి అనిత

అనకాపల్లి

నక్కపల్లి మండలం సారిపల్లిపాలెం మంత్రి స్వగృహం వద్ద హోం మంత్రి అనిత ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనకాపల్లి జిల్లా వివిధ నియోజకవర్గాల నుండి ప్రజాదర్బార్ కు అర్జీదారులు తరలివచ్చారు. కొన్ని సమస్యలు తక్షణవే పరిష్కారం, మరికొన్ని సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# రాష్ట్రంలో పకడ్బందీగా భూసర్వే

అమరావతి జాతీయ సర్వే దినోత్సవం సందర్భంగా భూయజమానులకు, సర్వే శాఖ ఉద్యోగులకు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు.మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రీ సర్వే ప్రతిష్టాత్మకంగా సాగుతోంది. ఈ సర్వేలో పాల్గొంటున్న ఉద్యోగులు, అధికారులకు నా అభినందనలు.

# అమరావతి 2 హైదరాబాద్.. 4 అవర్స్

విజయవాడ, ఏప్రిల్ 10, (

ఏపీ విషయంలో కేంద్రం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. గతానికి భిన్నంగా తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తోంది. రాష్ట్ర విభజన సమయంలో పెండింగ్లో ఉన్న అంశాలకు పరిష్కార మార్గం చూపుతోంది. అందులో భాగంగా ఢిల్లీ కేంద్రంగా కీలక నిర్ణయాలకు రూపకల్పన జరుగుతోంది. తాజాగా ఏపీ రాజధాని అమరావతి నుంచి తెలంగాణ రాజధాని హైదరాబాద్ వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవేకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే రెండు రాష్ట్రాల మధ్య ప్రయాణ దూరం తగ్గనుంది. దాదాపు నాలుగు గంటల వ్యవధిలోనే గమ్యానికి చేరుకునే అవకాశం ఉంది. రాష్ట్ర విభజన జరిగి దాదాపు 11 సంవత్సరాలు అవుతోంది. గతంలో ఉన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో చాలా రకాల విభజన సమస్యలకు పరిష్కారం దొరకలేదు. వాటన్నింటికీ ఇప్పుడు మోక్షం కల్పిస్తోంది ఎన్డీఏ ప్రభుత్వం..రాష్ట్ర విభజనసమయంలో చాలా రకాల అంశాలు తెరపైకి వచ్చాయి. ప్రధానంగా రవాణాకు సంబంధించి ప్రాజెక్టులు మంజూరుకు నిర్ణయించారు. కానీ వాటి విషయంలో ఎటువంటి కదలిక లేకపోయింది. అయితే ఇప్పుడు అమరావతి- హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే కి పచ్చ జెండా ఊపింది కేంద్రం. ఈ మేరకు డిపిఆర్ రూపకల్పనకు చర్యలు ప్రారంభించాలని హోం శాఖను ఆదేశించింది. అదేవిధంగా త్వరలో అమరావతి రింగ్ రోడ్డు ప్రక్రియ కూడా ప్రారంభం కానుంది. మరోవైపు తెలంగాణలో ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి అనుమతుల ప్రక్రియ మొదలైంది. బిపిఆర్ కార్యరూపం దాల్చితే.. రెండు రాష్ట్రాల రాజధానుల మధ్య ప్రయాణం కేవలం నాలుగు గంటలు మాత్రమే.అమరావతి రాజధాని విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటూ వస్తోంది. ఇప్పటికే బడ్జెట్లో 15 వేల కోట్ల రూపాయలను కేటాయించింది. మరోవైపు రోడ్డు కం రైల్వే ప్రాజెక్టులకు సైతం గ్రీన్ సిగ్నల్ ఇస్తూ వస్తోంది. ముఖ్యంగా రాజధానిని అనుసంధానం చేస్తూ రైల్వే ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది కేంద్రం. మరోవైపు ఏపీలో మరో రిఫైనరీ ఏర్పాటును పరిశీలించాలని పెట్రోలియం శాఖను కేంద్రం ఆదేశించింది. విశాఖ, విజయవాడ, హైదరాబాద్, కర్నూలు క్యారిడార్ల ఏర్పాటును రైల్వే శాఖ పరిశీలించనుంది. పలు సమస్యల పరిష్కారానికి పలు శాఖలకు హోం శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే పెట్రోలియం రంగంలో అవకాశాలు వినియోగించుకోవడంలో ఏపీ ముందంజలో ఉందని కేంద్రం చెబుతోంది.. గతంలో రెండు సార్లు ఎన్డీఏ అధికారంలోకి వచ్చింది. 2014లో తొలిసారిగా ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ అధికారంలోకి రాగా.. టిడిపి కీలక భాగస్వామిగా ఉంది. ఏపీలో అధికారంలో ఉంది కూడా. అయితే రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో అప్పట్లో కేంద్రం పెద్దగా పట్టించుకోలేదు. 2019లో మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చారు. అయితే అప్పట్లో జగన్ ఏపీలో అధికారంలోకి రాగలిగారు. అప్పుడు కూడా రాష్ట్రానికి కేంద్రం పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పుడు టిడిపి సహకారంతో మూడోసారి అధికారంలోకి వచ్చింది ఎన్డీఏ. ఏపీకి ఎనలేని ప్రాధాన్యం ఇస్తుండడం ఇప్పుడు విశేషం.

కీలక రైల్వే ప్రాజెక్టుకు ఆమోదం

ఏపీ, తమిళనాడు మధ్య ముఖ్యమైన రైల్వేలైన్కు సంబంధించి కీలక ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.1,332 కోట్లతో తిరుపతి?పాకాల?కాట్పాడి రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టుకు ఓకే చెప్పింది. రాయలసీమలో ముఖ్యంగా తిరుపతి నుంచి పాకాల చాలా ముఖ్యమైన రైల్వే లైన్గా మారిపోయింది. ఇప్పటికీ అక్కడ సింగిల్ లైన్ ట్రాక్ మాత్రమే ఉండడంతో రవాణాపరంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఆ మార్గంలో ప్రయాణించే ప్రజలు. అలాగే ఎక్కువ రైళ్లను నడపడానికి కూడా సింగిల్ ట్రాక్ అనేది ఇబ్బందికరంగా మారింది. అలాగే పాకాల నుంచి కాట్పాడి వెళ్లే లైన్ పరిస్థితి అంతే. ప్రజారవాణా మాత్రమే కాకుండా సరుకు రవాణాకు కూడా ఇది చాలా ముఖ్యమైన లైన్. ఇప్పుడు తిరుపతి నుంచి పాకాల మీదుగా కాట్పాడి వరకు రైల్వే లైన్ డబ్బింగ్ చేయబోతున్నారు. దీనితో ఆ మార్గంలో రైల్వే రవాణాకు సంబంధించిన కష్టాలు తీరబోతున్నాయితిరుపతి నుంచి కాట్పాడి వరకూ డబ్లింగ్ పనులకు ఆమోదం తెలపడంతో ప్రధానమంత్రి మోదీ, రైల్వే మంత్రి వైష్ణవ్కు కృతజ్ఞతలు తెలిపారు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు. టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహిస్తూ, రైలు-రోడ్డు కనెక్టివిటీ మెరుగుపరిచేందుకు కేంద్రప్రభుత్వం కీలక అడుగు వేసిందనీ తిరుపతి?పాకాల?కాట్పాడి రైల్వే లైన్ను డబుల్ ట్రాక్గా అభివృద్ధి చేసేందుకు రూ.1,332 కోట్లతో ప్రాజెక్టుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపడం చాలా సంతోషాన్ని కలిగించిందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారుఈ లైన్ డబ్లింగ్ వల్ల ఉత్తరాంధ్ర ప్రాంతాల నుంచి తిరుపతికి వచ్చే భక్తులకు ప్రయాణం మరింత వేగవంతం, సౌకర్యవంతం కానుందని చెప్పిన మంత్రి అభిప్రాయపడ్డారు. విద్యా, వైద్య అవసరాల కోసం వెల్లూరుకు వెళ్లే ప్రయాణికులకు కూడా గొప్ప వరం కానుందని అన్నారు. ఏడాదికి 4 మిలియన్ టన్నుల వరకూ సరుకు రవాణా చేయడానికి ఈ రైల్వే ప్రాజెక్ట్ తోడ్పడనుంది. రాష్ట్రంలోని ఎలక్ట్రానిక్ సిమెంట్, స్టీల్ రంగాలకు మరింత చేయూతనివ్వబోతుందని పారిశ్రామిక వర్గాలు చెబుతున్నాయి. ఈ డబ్లింగ్ ప్రాజెక్టు పనులు ప్రారంభమైతే పలు ప్రాంతీయ అభివృద్ధి పనులు వేగం పుంచుకుంటాయని, స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు డబుల్ ఇంజన్ పాలన విజయాన్ని ప్రతిబింబిస్తోందని కూటమి నేతలు చెబుతున్నారు.

# పోలీసుల అదుపులో మాజీ ఎమ్మెల్యే షకీల్

హైదరాబాద్

మాజీ ఎమ్మెల్యే షకీల్ ను ఎట్టకేలకు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తల్లి అంత్యక్రియలకు హాజరయ్యేందుకు షకీల్ వచ్చాడు. ఎయిర్పోర్ట్లో షకీల్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివిధ కేసుల్లో షకీల్పై అరెస్ట్ వారెంట్ లు జారీ అయ్యాయి. కొన్ని నెలలుగా దుబాయ్లో ఉంటున్న షకీల్ ను తల్లి అంత్యక్రియలకు హాజరయ్యేందుకు పోలీసులు అనుమతిచ్చారు.

# కొత్త డీజీపీ ఎవరు...

విజయవాడ, ఏప్రిల్ 10,

ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఒకవైపు పాలనను సజావుగా ముందుకు తీసుకెళ్తూనే కీలక నియామకాలు చేపడుతోంది. అందులో భాగంగా త్వరలో రాష్ట్రానికి కొత్త డీజీపీని నియమించనుంది. అందుకు సంబంధించి కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత డిజిపి గా ఉన్న హరీష్ కుమార్ గుప్తా ఈ యాడాది ఆగస్టు 2న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో కొత్త డిజిపి ఎవరన్న చర్చ తెరమీదకి వస్తోంది. డీజీపీగా చాలామంది సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్లు వినిపిస్తున్నాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వ సిఫారసు మేరకు మాత్రమే డిజిపి ఎంపిక ఉంటుంది. ఓ 12 మంది సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్లు డీజీపీ పోస్ట్ కోసం పోటీ పడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.సీనియర్ ఐపీఎస్ అధికారులను డీజీపీలుగా ఎంపిక చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ జాబితాలో మాదిరెడ్డి ప్రతాప్ ఉన్నారు. ఆయన 1991 బ్యాచ్కు చెందిన ఐపీఎస్ అధికారి. ఆ తరువాత స్థానంలో పీఎస్ఆర్ ఆంజనేయులు ఉన్నారు. ఆయన 1992 బ్యాచ్ కు చెందిన అధికారి. అటు తరువాత రాజేంద్రనాథ్ రెడ్డి తో పాటు నలిని ప్రభాత్ కూడా ఉన్నారు. 1993 బ్యాచ్ కు చెందిన అధికారులు సైతం డీజీపీ పోస్టుల కోసం ఎదురుచూస్తున్నారు. మహేష్ దీక్షిత్, అమిత్ గార్గ్, పీవీ సునీల్ కుమార్, విశ్వజిత్, రవిశంకర్ అయ్యానార్, బాలసుబ్రమణ్యం, కృపా నందు త్రిపాటి ఉన్నారు. ఇందులో ఒకరికి డిజిపి పోస్ట్ ఖాయం.హరీష్ కుమార్ గుప్తా డిజిపి గా కొనసాగింపు ఉండదని అధికారిక వర్గాలు చెబుతున్నాయి. అందుకే ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం ఈ 12 మందితో కూడిన సీనియర్ అధికారుల జాబితాను కేంద్ర ప్రభుత్వానికి పంపనుంది. అయితే కేవలం ముగ్గురు పేర్లనే ప్రతిపాదించనుంది. అందులో ఒక్కరిని కేంద్రం ఎంపిక చేయనుంది. వారే ఈ రాష్ట్రానికి కొత్త డిజిపి. అయితే గతంలో జగన్మోహన్ రెడ్డి సర్కార్ ఈ సాంప్రదాయానికి తిలోదకాలు ఇచ్చింది అన్న విమర్శ ఉంది. ఎక్కడో జాబితాలో 12వ పేరుగా ఉన్న రాజేంద్రనాథ్ రెడ్డిని తెచ్చి సుదీర్ఘకాలం డిజిపిగా బాధ్యతలు అప్పగించింది.అయితే చంద్రబాబు సర్కార్ మాత్రం మాదిరెడ్డి ప్రతాప్ పేరును పరిగణలోకి తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆయన 1991 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి. 2026 జూలై 1న పదవీ విరమణ చేస్తారు. సమర్థవంతమైన అధికారిగా కూడా గుర్తింపు తెచ్చుకున్నారు. మాదిరెడ్డి ప్రతాప్ విషయంలో సీఎం చంద్రబాబు సైతం సానుకూలంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మరి ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

===================

# రాప్తాడు మాజీ ఎమ్మెల్యేపై కేసు నమోదు

అనంతపురం

కానిస్టేబుల్ నరేంద్ర కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిపై రామగిరి పోలీస్ స్టేషన్లో కేసు నమోదుఅయింది. వైసీపీ కార్యకర్తల తోపులాటలో గాయపడిన కానిస్టేబుల్ నరేంద్ర కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రకాష్ రెడ్డిపై పోలీసులు కేసు నమెదు చేసారు. ప్రకాష్ రెడ్డి కార్యకర్తలను రెచ్చగొట్టడంతోనే జగన్ హెలికాప్టర్లో వచ్చిన సమయంలో బారికేడ్లు తోసుకొని కార్యకర్తలు లోపలికి వచ్చినట్లు సమాచారం.

# శ్రీవారి సేవలో 'అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి' చిత్రబృందం

తిరుమల'అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి' చిత్రబృందం శ్రీవారిని దర్శించుకుంది. కళ్యాణ్ రామ్, విజయశాంతితో పాటు మూవీలోని పలువురు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వేద పండితులు చిత్ర యూనిట్కు ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని కళ్యాణ్ రామ్ తెలిపారు. ప్రేక్షకులు 'అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి' చిత్రాన్ని ఆదరించాలని కోరారు.

# తెలంగాణలో 604 కొత్త బ్రాండ్లు...

హైదరాబాద్, ఏప్రిల్ 9,

దేశంలో ఎక్కువ మద్యం అమ్మకాలు, సేవించే రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. ప్రభుత్వ ఆదాయానికి కీలక వనరుగా మారింది. దీంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తరహాలోనే కాంగ్రెస్ సర్కార్ కూడా ప్రజలతో ఎక్కువ మద్యం తాగించాలని చూస్తోంది. ఈమేరకు కొత్త బ్రాండ్లను అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. అన్నీ అనుకున్నట్లు జరిగితే త్వరలోనే కొత్త బ్రాండ్లు అందుబాటులోకి రానున్నాయి.తెలంగాణ మద్యం మార్కెట్‌లో కొత్త బ్రాండ్ల ఆగమనానికి మార్గం సుగమమవుతోంది. అబ్కారీ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు రాగా, వీటిలో ఇండియన్, విదేశీ బ్రాండ్లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ బేవరేజ్ కార్పోరేషన్ లిమిటెడ్ కొత్త బ్రాండ్ల అమ్మకాలకు దరఖాస్తులను ఆహ్వానించింది. అదే సమయంలో, వైన్ షాపులు మరియు బార్ల మధ్య వివాదం కూడా రాజుకుంది, రెండు వర్గాలూ ఆదాయం, నిబంధనలపై ఆరోపణలు-ప్రత్యారోపణలతో వాతావరణాన్ని వేడెక్కించాయి. ఈ కథనం ఈ అంశాలను వివరంగా చర్చిస్తుంది.తెలంగాణ అబ్కారీ శాఖ ప్రకారం, మొత్తం 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు సమర్పించబడ్డాయి. వీటిలో 331 ఇండియన్ మేడ్ లిక్కర్ బ్రాండ్లు, 273 విదేశీ లిక్కర్ బ్రాండ్లు ఉన్నాయి. ఈ దరఖాస్తుల్లో 47 కొత్త కంపెనీల నుంచి 386 బ్రాండ్లు, 45 పాత కంపెనీల నుంచి 218 బ్రాండ్లు ఉన్నాయి. ఈ బ్రాండ్ల అమ్మకాల కోసం 92 మద్యం సరఫరా కంపెనీలు దరఖాస్తు చేసుకున్నాయి. ఫిబ్రవరి 23న జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా ఈ దరఖాస్తులను ఆహ్వానించింది, దీనివల్ల మద్యం మార్కెట్‌లో వైవిధ్యం, పోటీ పెరిగే అవకాశం ఉంది. ఈ కొత్త బ్రాండ్లు వినియోగదారులకు మరిన్ని ఎంపికలను అందించడంతో పాటు, రాష్ట్ర ఆదాయాన్ని కూడా పెంచవచ్చని అధికారులు భావిస్తున్నారు.తెలంగాణలో మద్యం వినియోగం గత కొన్నేళ్లలో గణనీయంగా పెరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో మద్యం అమ్మకాల ద్వారా సుమారు రూ.30,000 కోట్ల ఆదాయం సమకూరినట్లు అబ్కారీ శాఖ అంచనా. కొత్త బ్రాండ్ల ఆగమనంతో ఈ ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉంది. అయితే, కొత్త బ్రాండ్ల పరిచయం వల్ల స్థానిక బ్రాండ్లపై ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. విదేశీ బ్రాండ్ల రాకతో ప్రీమియం మద్యం వినియోగం కూడా పెరిగే అవకాశం ఉంది, ఇది రాష్ట్రంలోని హై-ఎండ్ బార్లు, రెస్టారెంట్లకు లాభదాయకంగా మారవచ్చు.బ్రాండ్ల దరఖాస్తులతో పాటు, వైన్ షాపులు మరియు బార్ల మధ్య వివాదం కూడా తెరపైకి వచ్చింది. తెలంగాణ వైన్స్ డీలర్స్ అసోసియేషన్, బార్స్ అసోసియేషన్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించింది. రాష్ట్రంలో మద్యం ఆదాయంలో 85% వైన్ షాపుల ద్వారా, కేవలం 15% బార్ల ద్వారా సమకూరుతుందని వైన్స్ డీలర్స్ ఆరోపించారు. అయినప్పటికీ, బార్లకు రాత్రి 12 గంటల వరకు వ్యాపార అనుమతి ఉండగా, వైన్ షాపులు రాత్రి 10 గంటలకే మూసివేయాలని నిబంధన ఉందని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నిబంధనలు వైన్ షాపులపై ఆంక్షలుగా పనిచేస్తున్నాయని, బార్లకు మాత్రం అనవసరమైన వెసులుబాటు కల్పిస్తున్నాయని వారు ఆరోపించారు.బార్స్ అసోసియేషన్, మరోవైపు, వైన్ షాపులు తమ వ్యాపారంపై ప్రభావం చూపుతున్నాయని, రాత్రి వేళల్లో మద్యం అమ్మకాలను నియంత్రించాలని వాదిస్తోంది. ఈ వివాదం రాష్ట్రంలో అబ్కారీ నిబంధనలపై కొత్త చర్చకు దారితీసింది, ప్రభుత్వం ఈ రెండు వర్గాల మధ్య సమతుల్యతను ఎలా సాధిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.కొత్త బ్రాండ్ల దరఖాస్తులతో అబ్కారీ శాఖ ముందు కొన్ని సవాళ్లు ఉన్నాయి. మొదట, ఈ బ్రాండ్ల నాణ్యత, ధరల నియంత్రణను పర్యవేక్షించడం. రెండవది, నకిలీ మద్యం, అక్రమ అమ్మకాలను నియంత్రించడం. గతంలో తెలంగాణలో నకిలీ మద్యం సరఫరా కేసులు నమోదైన నేపథ్యంలో, కొత్త బ్రాండ్ల పరిచయంతో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. అందుకే, అబ్కారీ శాఖ కఠినమైన తనిఖీలు, నిబంధనల అమలుపై దృష్టి సారించాల్సి ఉంది. అదే సమయంలో, వైన్ షాపులు, బార్ల మధ్య వివాదాన్ని పరిష్కరించి, నిబంధనలను సమానంగా అమలు చేయడం కూడా అధికారులకు సవాలుగా మారిందితెలంగాణ ఆర్థిక వ్యవస్థలో మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం కీలక పాత్ర పోషిస్తోంది. అబ్కారీ శాఖ ద్వారా సేకరించిన రాబడి రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలకు ఉపయోగపడుతోంది. అయితే, మద్యం వినియోగం పెరగడం వల్ల సామాజిక సమస్యలు?మద్యపాన అలవాటు, ఆరోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలు?కూడా పెరుగుతున్నాయని విమర్శలు ఉన్నాయి. కొత్త బ్రాండ్ల పరిచయంతో ఈ సమస్యలు మరింత తీవ్రమవుతాయా అనేది చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం ఆదాయాన్ని పెంచడంతో పాటు, మద్యం వినియోగం వల్ల కలిగే సామాజిక సమస్యలను తగ్గించేందుకు సమగ్ర విధానం రూపొందించాల్సి ఉంది.

## కూటమి ప్రభుత్వం ఇలాంటి అరాచకాల్ని ఉపేక్షించకూడదు

## తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

గాజువాకపోలీసులను గుడ్డలు ఊడదీసి కొడతామని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని అరెస్టు చేసి చట్ట ప్రకారం శిక్షించాలని తెలుగు శక్తి డిమాండ్ చేస్తోంది. సత్య సాయి జిల్లా రాప్తాడులో మంగళవారం.. వైయస్ జగన్ పర్యటించిన నేపథ్యంలో పోలీసులను బట్టలూడదీసి కొడతానంటూ వ్యాఖ్యలు చేయడం శోచనీయం. ఒక మాజీ ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలాంటి మాటలు మాట్లాడటం వల్ల ప్రజలలో పోలీసులు పట్ల చులకన భావం ఏర్పడుతుంది. ఈ క్రమంలో అతడిని అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని తెలుగు శక్తి అధ్యక్షుడుగాజువాక పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన కంప్లైంట్ స్వీకరించి రసీదు ఇచ్చారు ఒక ప్రకటనలో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ తెలిపారు.

# ఇంటర్ లో ఎంబైపీసీ...

విజయవాడ, ఏప్రిల్ 10

టెన్త్ పూర్తిచేసుకొని ఇంటర్మీడియట్ లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఇంటర్ లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ వంటి కోర్సులు ఇప్పటి వరకు ఏపీలో అందుబాటులో ఉన్నాయి. కానీ, ఈ విద్యా సంవత్సరం (2025-26) నుంచి ఆంధ్రప్రదేశ్ లో ఎంబైపీసీ గ్రూపు ఆప్షన్ ను ప్రభుత్వం తీసుకొచ్చింది.పదో తరగతి పూర్తిచేసుకున్న విద్యార్థుల్లో సైన్స్, మెడిసిన్ పై ఆసక్తి ఉన్నవాళ్లు బైపీసీ గ్రూపును, గణితం, ఇంజనీరింగ్ విద్యపై ఆసక్తి ఉన్న విద్యార్థులు ఎంపీసీ గ్రూపును ఎంచుకుంటుంటారు. మ్యాథ్స్, బయాలజీ కలిపి చదవాలనుకుంటే అందుకు సంబంధించిన గ్రూపు ఎక్కువగా కాలేజీల్లో అందుబాటులో ఉండేది కాదు. దీంతో విద్యార్థులు ఎక్కువగా బైపీసీ, ఎంపీసీ గ్రూపుల్లోనే చేరుతూ ఇంటర్ తరువాత ఆ గ్రూపులకు సంబంధించిన విభాగాల్లోకి వెళ్తుంటారు. కానీ, సైన్స్ తోపాటు మ్యాథ్స్ పై ఆసక్తి ఉన్నవారికి ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఏపీలో కొత్తగా ఎంబైపీసీ గ్రూపును అందుబాటులోకి తెచ్చింది.ప్రస్తుతం ఎంపీసీ చదివితే.. ఇంటర్ తర్వాత దానికి తగ్గట్టుగా ఇంజినీరింగ్ వంటి కెరీర్ అవకాశాలే ఎంచుకునే వీలుంది. బైపీసీ చదివితే వైద్యం, ఫార్మసీ వంటి రంగాలవైపు వెళ్లవచ్చు. ఎంబైపీసీ చదివితే విద్యార్థులు గణితం, జీవశాస్త్రం రెండింటిలోనూ పట్టు పెంచుకుంటే ఇంటర్ తరువాత వారికి నచ్చిన విధంగా కెరీర్ ను మల్చుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అధికారులు చెబుతున్నారు.ఎంబైపీసీ (మ్యాథ్స్, బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ) గ్రూపును ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీలకు వర్తింపజేస్తున్నట్లు ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. విద్యార్థులకు ఇంటర్ తరువాత వారికి నచ్చి విధంగా కెరీర్ అవకాశాలను మెరుగుపర్చేందుకు ఎంబైపీసీ గ్రూపు ఆప్షన్ ను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఏపీ ఇంటర్ బోర్డు సెక్రటరీ కృతికా శుక్లా తెలిపారు. ఇంటర్ లో ఎంబైపీసీ గ్రూపు తీసుకోవటం ద్వారా జేఈఈ లేదా నీట్ లలో ఏదో ఒకటి.. లేదంటే రెండూ రాయొచ్చునని.. తద్వారా విద్యార్థులు ఇంటర్ తరువాత వారికి ఆసక్తికి తగ్గట్టుగా కెరీర్ మలచుకోవచ్చునని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది.అయితే, ఎంబైపీసీ గ్రూపును అందుబాటులోకి తెస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ.. ఎన్ని కాలేజీల్లో ఈ గ్రూపును అమలు చేస్తారనేది స్పష్టత లేదని, అందుకు తగిన విధంగా ప్యాకల్టీలను సమకూర్చడం కూడా ముఖ్యమని.. లేదంటే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కొందరు విద్యావేత్తలను అభిప్రాయ పడుతున్నారు

# సత్యవేడు పంచాయితీ తీరేదెన్నడూ...

తిరుపతి, ఏప్రిల్ 10,

చిత్తూరు జిల్లా సత్యవేడు నియోజకవర్గ టీడీపీ పంచాయితీ ఇప్పట్లో తేలేలా కనిపించడంలేదు. గతంలో వీడియోలతో అడ్డంగా బుక్ అయిన టిడిపి సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిమూలంపై పార్టీ అధిష్టానం బహిష్కరణ వేటు వేయడంతో?అక్కడ పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా మారిందట. అయితే ఎమ్మెల్యే ఆదిమూలం మాత్రం ఇవాళో..రేపో తనపై విధించిన బహిష్కరణ వేటును ఎత్తివేస్తారనే ధీమాతో ఉన్నారట.అందుకే పార్టీ కార్యక్రమాల్లో తనకు తానుగా పాల్గొంటున్నారన్న చర్చ జరుగుతోంది. కానీ పార్టీ క్యాడర్లో మాత్రం తీవ్ర అయోమయం కొనసాగుతోందట. ఎమ్మెల్యే ఆదిమూలం నాయకత్వంలో పనిచేయాలో, వద్దో ఎటూ తేల్చుకోలేక పార్టీ కేడర్ సతమతమవుతోందన్న టాక్ విన్పిస్తోంది. సత్యవేడు నియోజకవర్గంలో టీడీపీ పంచాయితీ ఏంటో మీరే చూడండి.సీఎం చంద్రబాబు సొంత జిల్లాలోని సత్యవేడు నియోజకవర్గంలో టీడీపీ పరిస్థితి గందరగోళంగా మారింది. పదేళ్ల తర్వాత మొన్నటి ఎన్నికల్లో సత్యవేడు నియోజకవర్గాన్ని టీడీపీ కైవసం చేసుకుంది. అయితే ఆ ఆనందం ఎక్కువసేపు నిలవలేదు. సిట్టింగ్ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఓ మహిళతో వీడియోలో కనిపించి అడ్డంగా బుక్కయ్యారు. దీంతో నియోజకవర్గంలో వెంటనే దిద్దుబాటు చర్యలు ప్రారంభించిన టిడిపి అధిష్టానం..ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఆదిమూలాన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోందన్న టాక్ జిల్లా రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది.సత్యవేడు నియోజకవర్గం నుంచి 2019 ఎన్నికల్లో వైసీపీ తరపున ఆదిమూలం ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే 2024 ఎన్నికలకు ముందు ఆయనకు వైసిపి అధిష్టానం సత్యవేడు అసెంబ్లీ టికెట్ కాకుండా తిరుపతి ఎంపీ స్థానం కేటాయించడంతో ఆయన అలక బూనారు. తిరుపతి ఎంపీగా పోటీ చేయడం ఇష్టంలేక ఏకంగా పార్టీనే వదిలి టిడిపిలో చేరారు. టిడిపి నుంచి సత్యవేడు ఎమ్మెల్యేగా రెండోసారి గెలిచారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఈ వ్యవహారం తర్వాత సత్యవేడు నియోజకవర్గంలో టీడీపీ పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. త్వరలోనే కొత్త ఇంచార్జిని నియమిస్తామని పార్టీ అధిష్టానం ప్రకటించినా?ఇప్పటివరకు అది కార్యరూపం రూపం దాల్చలేదు. దీంతో ఎవరి నాయకత్వంలో పనిచేయాలో తెలియక సత్యవేడు తెలుగు తమ్ముళ్లు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు.ఇదిలా ఉండే, పార్టీ వేటు తర్వాత కొద్దిరోజుల పాటు కేవలం ఇంటికే పరిమితం అయిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఇప్పుడు ఒక్కసారిగా యాక్టివ్ అయ్యారట. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు అడపాదడపా పార్టీ కార్యక్రమాల్లోనూ పాల్గొంటున్నారట. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ జిల్లాకు వచ్చిన ప్రతిసారి ఎయిర్ పోర్టులో వారిని కలుస్తున్నారని తెలుగు తమ్ముళ్లలో టాక్ విన్పిస్తోంది. త్వరలోనే తనపై విధించిన బహిష్కరణ వేటు ఎత్తివేస్తారనే ధీమాతో ఉన్నారట.ఈ విషయంలో పార్టీ అధిష్టానంలో మాత్రం ఇంకా ఊగిసలాటే కనిపిస్తుందన్న వాదన విన్పిస్తోంది. ఎమ్మెల్యే ఆదిమూలంపై ఇంకా సస్పెన్షన్ వేటును కొనసాగిస్తూనే ఉంది. ఈ వ్యవహారం ఇలా ఉంటే సత్యవేడు టిడిపి నేతలు మాత్రం ఇదెక్కడి తలనొప్పి అంటూ తలలు పట్టుకుంటున్నారంట. పనుల కోసం ఎమ్మెల్యే వద్దకు వెళ్లాలా, వద్దా అని తేల్చుకోలేకపోతున్నారని సమాచారం. పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ను సైతం నియమించకపోవడంతో ఇక్కడ అంతా గందరగోళ వాతావరణమే కన్పిస్తోంది. ఎవరినో ఒకరిని ఇన్చార్జ్ గా అయినా వేయండి లేదా ఆదిమూలంపై సస్పెన్షన్ను ఎత్తివేయండి అంటూ సత్యవేడు తెలుగు తమ్ముళ్లు నిలదీస్తున్నారని సమాచారం.ఎమ్మెల్యే ఆదిమూలం పార్టీ నుంచి సస్పెండ్ కావడంతో బయట వ్యక్తుల అజమాయిషీ నియోజకవర్గంలో పెరిగిందని అక్కడి తెలుగు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. గంగా ప్రసాద్ అనే సీనియర్ టిడిపి నేత పార్టీ తరపున నియోజకవర్గానికి పెద్దదిక్కుగా ఉంటున్నారట. ఆయన కనుసన్నల్లోనే సత్యవేడు నియోకజవర్గానికి సంబంధించిన పార్టీ వ్యవహారాలన్నీ కొనసాగుతున్నాయట.ఆయన ద్వారా నియోజకవర్గ పార్టీ ఇంన్చార్జి పదవి దక్కించుకునేందుకు చాలామంది స్థానిక నేతలు ఆయన వద్దకు క్యూ కడుతున్నారని తెలుస్తోంది. అయితే నియోజకవర్గంలోనూ గంగా ప్రసాద్ కు వ్యతిరేకవర్గం కూడా తయారైందట. మొన్నటి ఎన్నికల ముందు వరకు సత్యవేడు టిడిపి ఇంన్చార్జిగా కొనసాగిన మాజీ ఎమ్మెల్యే హేమలత సైతం ఇప్పుడు మళ్లీ ఇంన్చార్జి పదవిని ఆశిస్తున్నారన్న టాక్ నియోజకవర్గంలో కోడై కూస్తోందట. మొత్తం మీద సత్యవేడు నియోజకవర్గం విషయంలో ఆచితూచి వ్యవహరించాలని పార్టీ అధిష్టానం భావిస్తుండగా..లోకల్ కేడర్ మాత్రం ఈ తలనొప్పికి ఫుల్ స్టాప్ పడేదెప్పుడని ఎదురుచూస్తున్నారంట.

# ఆరుగంటల్లో హట్సుషిమా రైల్వే స్టేషన్ నిర్మాణం

టోక్యో, ఏప్రిల్ 10,

టెక్నాలజీ విషయంలో జపాన్‌ను మించిన దేశం లేదంటే అతిశయోక్తి కాదు. వాళ్లు చేసే ప్రతి పని ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తుంది. తాజాగా జపాన్ మరో సంచలనానికి తెరతీసింది. కేవలం ఆరు గంటల్లో హట్సుషిమా రైల్వే స్టేషన్‌ను 3ఆ ప్రింటింగ్‌తో నిర్మించి అందరినీ షాక్‌కు గురి చేసింది. ఇది కలలో కూడా ఊహించలేని విషయం.. కానీ జపాన్ దీన్ని నిజం చేసి చూపించిందిజపాన్‌లోని వకాయామా ప్రాంతంలోని అరిడా నగరంలో ఉన్న హట్సుషిమా స్టేషన్ ఈ అద్భుతానికి వేదికగా మారింది. 1948లో నిర్మించిన ఒక చిన్నపాటి చెక్క స్టేషన్ ఇది. ప్రతిరోజూ దాదాపు 530 మంది ప్రయాణికులు ఇక్కడి నుండి రాకపోకలు సాగిస్తుంటారు. కాలం గడుస్తున్న కొద్దీ స్టేషన్ పాతబడిపోవడంతో, దాని స్థానంలో కొత్త స్టేషన్‌ను నిర్మించాలని వెస్ట్ జపాన్ రైల్వే నిర్ణయించింది.ఈ భారీ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసే బాధ్యతను ూవతీవనిటతిలీ అనే వినూత్న నిర్మాణ సంస్థకు అప్పగించారు. సమయం చాలా తక్కువగా ఉండటంతో, ూవతీవనిటతిలీ ఇంజనీర్లు ఒక తెలివైన ప్రణాళికను రూపొందించారు. నైరుతి క్యుషు ద్వీపంలోని ఒక ప్రత్యేక ఫ్యాక్టరీలో 3ఆ ప్రింటింగ్ టెక్నాలజీని ఉపయోగించి స్టేషన్ వివిధ భాగాలను ముందుగానే తయారు చేశారు. ఈ భాగాలకు కాంక్రీట్ పూతలను కూడా అందించారు. ఇలా అన్ని భాగాలను సిద్ధం చేయడానికి దాదాపు వారం రోజుల సమయం పట్టింది.ఆ తర్వాత, మార్చి 24న ఈ భారీ భాగాలన్నింటినీ లారీలపై దాదాపు 500 మైళ్ల దూరం రవాణా చేసి హట్సుషిమా స్టేషన్‌కు చేర్చారు. రాత్రిపూట రైళ్ల రాకపోకలు ఉండవనే విషయాన్ని తెలివిగా ఉపయోగించుకున్నారు. చివరి రైలు స్టేషన్ నుండి బయలుదేరిన వెంటనే, అంటే రాత్రి 11:57 గంటలకు నిర్మాణ పనులు మొదలుపెట్టారు. అబ్బురం కలిగించే విషయం ఏమిటంటే, కేవలం ఆరు గంటల కంటే తక్కువ సమయంలో అంటే తెల్లవారుజామున 5:45 గంటలకు మొదటి రైలు వచ్చే సమయానికి ఒక కొత్త, మెరిసే రైల్వే స్టేషన్ సిద్ధమైపోయింది.

అయితే, టికెట్ మెషిన్‌లు, ట్రాన్స్‌పోర్టేషన్ కార్డ్ రీడర్‌లను అమర్చడం వంటి కొన్ని చిన్న పనులు ఇంకా మిగిలి ఉన్నాయి. వెస్ట్ జపాన్ రైల్వే అధికారులు తెలిపిన ప్రకారం, జూలై నాటికి ఈ స్టేషన్ కోసం ఒక కొత్త భవనాన్ని కూడా నిర్మించనున్నారు. ఇంత తక్కువ సమయంలో, ఇంతటి అద్భుతమైన నిర్మాణం కేవలం జపాన్ వంటి టెక్నాలజీ దిగ్గజానికి మాత్రమే సాధ్యమవుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

# అందుబాటులోకి ఆధార్ కొత్త యాప్

న్యూఢిల్లీ ఏప్రిల్ 10,

ఇకపై ఆధార్ కార్డును వెంట తీసుకెళ్లాల్సిన పనిలేదు. ఈ మేరకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) త్వరలో కొత్త ఆధార్ యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్టు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. ఈ యాప్ ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్ వంటి ఫీచర్ల ఆధారంగా పనిచేయనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు.న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో కొత్త ఆధార్ మొబైల్ యాప్‌ను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రారంభించారు. ఇప్పటికే అందుబాటులో ఉన్న ఎంఆధార్ యాప్‌తో పోలిస్తే రీడిజైన్ చేసిన ఇంటర్‌ఫేస్‌ను ఇది కలిగి ఉంటుందని కేంద్ర మంత్రి తెలిపారు. ప్రస్తుతం కొత్త యాప్ బీటా టెస్టింగ్ దశలో ఉందని, త్వరలో దేశవ్యాప్తంగా డిజిటల్ ఆధార్ కార్డ్ అందుబాటులోకి రానున్నట్లు మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. కొత్త యాప్‌లో, మొత్తం ప్రక్రియ ముఖ ప్రామాణీకరణ సహాయంతో జరుగుతుందని మంత్రి అన్నారు. మంత్రి అశ్విని వైష్ణవ్ చీ ప్లాట్‌ఫామ్‌లో ఒక వీడియోను పోస్ట్ చేశారు, అందులో ఆయన స్వయంగా కొత్త ఆధార్ యాప్ గురించి వివరించి ఒక చిన్న వీడియోను పోస్ట్ చేశారు. ఆయన కొత్త ఆధార్ యాప్, మొబైల్ యాప్ ద్వారా ఫేస్ ఐడి ప్రామాణీకరణ గురించి చెప్పారు. దీనితో పాటు అతను తొమ్మిది భౌతిక కార్డులు మరియు తొమ్మిది ఫోటోకాపీలు వంటి పదాలను ఉపయోగించారు.వెరిఫికేషన్ సమయంలో ఆధార్ యాప్‌తో స్కాన్ చేయడం ద్వారా సులభంగా పూర్తి చేయవచ్చు. ప్రస్తుతం యూపీఐ లాంటి చెల్లింపుల క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తున్న తరహాలోనే ఇది కూడా పని చేయనున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. దీనివల్ల అత్యంత సురక్షితంగా, సులభంగా ఆధార్ వెరిఫికేషన్ ప్రక్రియ జరుగుతుందని మంత్రి వెల్లడించారు. కొత్త యాప్ అందుబాటులోకి వచ్చిన తర్వాత నుంచి ప్రజలు తమ మొబైల్ ఫోన్ నుంచి ఆధార్‌ను షేర్ చేసుకోవచ్చని తెలిపారు. ఇది అన్ని చోట్ల, అన్ని పనులకు ఉపయోగించవచ్చని, చేతిలో ఆధార్ కార్డును పట్టుకెళ్లాల్సిన పని ఉండదని మంత్రి స్పష్టం చేశారు.

ఆధార్ కొత్త యాప్‌లో ప్రత్యేకతలుః

కొత్త ఆధార్ యాప్ ద్వారా ఫేస్ ఐడి, క్యూఆర్ స్కానింగ్ ద్వారా డిజిటల్ వెరిఫికేషన్ జరుగుతుంది.కొత్త ఆధార్ యాప్ తో వినియోగదారుల అనుమతి లేకుండా డేటా షేర్ చేయడం జరగదు, గోప్యత పెరుగుతుంది.ధృవీకరణ కోసం ఫోటోకాపీని అందించాల్సిన అవసరం ఉండదు.హోటళ్ళు, విమానాశ్రయాలలో ఫోటోకాపీలను అందించాల్సిన అవసరం ఉండదు. కొత్త ఆధార్ యాప్ తో మోసానికి అవకాశం ఉండదు.

## కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం లో సేవలను పరిశీలించిన మేడ్చల్ - మల్కాజిగిరి కలెక్టర్.

గురువారం నుండి స్లాట్ బుకింగ్ విధానం మొదలైన నేపథ్యంలో కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సేవలను పర్యవేక్షించిన మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రూ.

తెలంగాణ రాష్ట్రం లో ఈ రోజు నుండి సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ ద్వారా రిజి స్ట్రేషన్లు చేసుకునే కార్యక్రమం అమల్లోకి వచ్చింది.

రాష్ట్రం లోని 22 సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని పైలట్ ప్రాతిపదికన అమలు చేసారు.

రిజిస్ట్రేషన్ లావాదేవీల రద్దీని తగ్గించేలా ఒక్క రోజులో పనివేళలను 48 నలభై ఎనిమిది స్లాట్లుగా విభజించారు..

కుత్బుల్లాపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రద్దీ దృష్ట్యా అదనంగా ఇద్దరు అనగా 3 ముగ్గురు రిజిస్టర్ లు విధులను నిర్వహిస్తూ తలా 48 స్లాట్లు మొత్తం 144 రిజిస్ట్రేషన్ చేస్తారు.

క్రయవిక్రయదారులు తమ అనుకూల మైన తేదీ, సమయంలో స్లాట్ బుక్ చేసుకునే అవకాశం కల్పించారు.

సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ విధా నాన్ని అమల్లోకి తేవడం ద్వారా ప్రజలు గంటలకొద్దీ నిరీక్షించకుండా 10-15 నిమి షాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుంది..

ఈ కార్యక్రమం లో కలెక్టర్ తో పాటు జిల్లా రిజిస్టర్, మండల రెవెన్యూ అధికారులు,, తదితరులు పాల్గొన్నారు

## కార్యదీక్షతో సీతారాముల కల్యాణోత్సవాన్ని విజయవంతం చేయండి

## కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

బద్వేలు

ప్రతి ఒక్కరూ కార్యదీక్షతో విధులు నిర్వర్తించి, శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేయాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.జేసీ అదితిసింగ్ సింగ్ తో కలిసి శ్రీ కోదండరామస్వామివారి కల్యాణోత్సవ విధుల నిర్వహణపై సంబందిత లైజన్ అధికారులకు ఒక్కరోజు శిక్షణలో భాగంగా వారికి కేటాయించిన అంశాల్లో పనుల పురోగతిపై సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 11న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరుగనుందన్నారు. సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి సీతారాముల వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తారన్నారు. అత్యంత ప్రధాన్యతతో నిర్వహిస్తున్న మహోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. కళ్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు ప్రముఖులు, అత్యంత ప్రముఖులు రావచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందన్నారు.

కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద ఉన్న 121 గ్యాలరీలలో 60 వేల మంది సౌకర్యవంతంగా కూర్చుని వీక్షించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్యాలరీలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారామెడికల్, టిటిడి ఉద్యోగులు, పోలీసు, శ్రీవారి సేవకులు ఉండేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కల్యాణ వేదిక ప్రవేశ ప్రారంభంలో తలంబ్రాలు పంపిణీ కోసం తొలిసారిగా ప్రత్యేకంగా 28 క్యూయేస్కు లు (కౌంటర్లు) ఏర్పాటు చేశామన్నారు.కళ్యాణోత్సవానికి విచ్చేసే ప్రతి భక్తుడికి ముత్యాల తలంబ్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, కంకణం, అన్నప్రసాదాలు అందించేలా పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టామన్నారు. నడిచి వచ్చే భక్తుల సౌకర్యార్థం 11 ప్రాంతాలలో ప్రత్యేకంగా షెడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో పానకం, మజ్జిగ, చలివేంద్రం, వాటర్ కూలర్లు, పోలీస్, మెడికల్ సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. శ్రీ కోదండరామస్వామివారి ఆలయం నుండి కల్యాణ వేదిక వరకు భక్తులు చల్లని వాతావరణంలో నడిచేందుకు వీలుగా నీటి పిచకారి యంత్రాలు ఏర్పాటు చేశామన్నారు. భక్తులందరూ శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని వీక్షించేలా 21 ఎల్ ఈడీ స్క్రీన్ లు ఏర్పాటు చేశామన్నారు.

## సామాజిక అసమానత,అస్పృశ్యత లపై సమరం చేసిన సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహానుభావుడు. స్త్రీలు చదువుకోవాల్సిందే అని పట్టుబట్టి.. ప్రత్యేక స్కూల్ ఏర్పాటు చేసిన గొప్ప సంఘ సంస్కర్త. బడుగు, బలహీన, పీడిత వర్గాలకు అండగా నిలిచిన పోరాట యోధుడు? మహాత్మా జ్యోతిరావు పూలే. భౌతికంగా ప్రపంచాన్ని వదిలి 129 ఏళ్లయినా.. బడుగుల మేలు కోసం పూలే పడిన ఆరాటం? ఇప్పటికీ స్ఫూర్తిని పంచుతోంది. ఇవాళ ఆ మహనీయుడి వర్ధంతి సందర్భంగా.. పూలే సేవలను దేశం స్మరించుకుంటోంది.

మహాత్మా జ్యోతిరావు పూలే. సమాజంలో అన్ని వర్గాలకూ సమాన హక్కులు ఉండాలనీ.. స్త్రీలు సంఘంలో భాగం కావాల్సిందే అని పోరాటం చేసి.. దేశాన్నే మేల్కొలిపిన మహనీయుడు. అగ్రవర్ణాల నుంచి కుల వివక్షను ఎదుర్కొన్నా.. ఆఖరికి చదువుకునేందుకు పరిస్థితులు సహకరించకున్నా.. అన్నీ తట్టుకుని.. అందరి కోసం జీవితం అంకితం చేశారు పూలే. వెనకబడిన కుటుంబంలో పుట్టి.. చిన్నప్పటి నుంచే కష్టాలు ఎదుర్కొన్న పూలే.. సత్య శోధక్ సమాజ్ పేరుతో ఓ సంస్థ ఏర్పాటు చేశారు. బలహీన వర్గాల తరఫున పోరాడారు. వారికి అన్ని హక్కులూ అందాలని గొంతెత్తారు.

పూలే బాల్యం కష్టాలతో మొదలైంది. మహారాష్ట్రలోని సతారా



జిల్లాలో.. 1827 ఏప్రిల్ 11న పూలే పుట్టారు. 9 నెలల వయసులోనే పూలే తల్లి చిమన చనిపోయారు. తండ్రి గోవిందరావు ఇంకో పెళ్లి వద్దనుకోవడంతో నర్సు సంరక్షణలో పెరిగారు. ఇబ్బందుల మధ్యే.. ప్రాథమిక విద్య పూర్తి చేశారు. చివరికి చదువు మానేసి తండ్రికి వ్యవసాయ పనుల్లో సహాయపడ్డారు. 12 ఏళ్ల వయసులోనే.. సావిత్రీబాయితో పూలే వివాహం జరిగింది. అప్పటి వరకు.. బలహీన వర్గాలకు జరుగుతున్న అన్యాయాన్ని చూస్తూ పెరిగిన పూలే.. పెళ్లి తర్వాత అందరి సంక్షేమం కోసం ఇంటి నుంచే కార్యాచరణ మొదలు పెట్టారు.

సమాజంలో మహిళలపై వివక్షకు వ్యతిరేకంగా పూలే పని చేశారు. భార్య సావిత్రీబాయికి చదువు చెబుతూ.. మహిళా విద్య కోసం పోరాటం మొదలు పెట్టారు. ఆమె కూడా సహకరించడంతో.. పూలే మరింతగా జనాల్లోకి వెళ్లారు. 1848లో అమ్మాయిల కోసం ప్రత్యేకంగా ఓ స్కూల్ ను ఏర్పాటు చేశారు. ఇలాంటిది.. దేశంలో ఇదే మొదటిదని కొందరంటారు. ఇక.. అగ్రవర్ణానికి చెందిన స్నేహితుడి ఇంట్లో పెళ్లికి వెళ్లి.. అవమానానికి గురైన పూలే.. ఆ సందర్భం నుంచి బలహీన వర్గాల తరఫున పోరాటానికి సిద్ధమయ్యారు. కుల, మతాకు అతీతంగా.. ప్రజలందరికీ సమాన హక్కులు ఉండాలంటూ గొంతెత్తారు.

పూలే పోరాటానికి సమాజంలోని అన్ని వర్గాలనుంచి మెల్లగా మద్దతు పెరిగింది. ఇదే ఉత్సాహంతో.. 1851లో అమ్మాయిల కోసం పెద్ద స్కూల్ ఏర్పాటు చేశారు. గణితం, చరిత్ర, జాగ్రఫీ బోధిస్తూ? ప్రపంచంపై అవగాహన కల్పించారు. ఇలాంటివే మరిన్ని స్కూళ్లు ఏర్పాటు చేసి బాలికల విద్య కోసం వీలైనంతగా కృషి చేశారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన పూలే? వితంతువుల పెళ్లిళ్లకు అండగా నిలిచారు. గర్భవతులుగా ఉన్న వితంతువుల కోసం ప్రత్యేక సేవా కేంద్రాలు ఏర్పాటు చేశారు. భార్య సావిత్రీబాయితో కలిసి.. అంటరానితనం రూపుమాపేందుకు జనంలో చైతన్యం పెంచారు.

జీవితాన్ని పూర్తిగా బడుగుల పోరాటానికే అంకితం చేసిన పూలే దంపతులకు.. పిల్లలు లేరు. వితంతువుల కోసం ఏర్పాటు చేసిన సేవా కేంద్రం నుంచే ఓ శిశువును దత్తత తీసుకున్నారు. ఆ బాబు డాక్టర్ చదువు పూర్తి చేసి పూలే దంపతులు చూపిన మార్గంలోనే సమాజ సేవ చేశారు. ఒంట్లో శక్తి ఉన్నంత వరకు పేదల సంక్షేమానికి పాటుపడిన మహాత్మా పూలే.. 1888 జూలైలో అనారోగ్యంతో మంచాన పడ్డారు. రెండేళ్ల తర్వాత.. ఆరోగ్యం విషమించడంతో.. 1890 నవంబర్ 28న కన్నుమూశారు.

## ఒంటిమిట్ట శ్రీ సీతారాముల కళ్యాణానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు

బద్వేలు

కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరాముని బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 11న శుక్రవారం నిర్వహించనున్న సీతారాముల వారి కళ్యాణం సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ పేర్కొన్నారు. రెండు వేలకు మంది పైగా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బందోబస్తు విధుల్లో నలుగురు అదనపు ఎస్.పిలు, 25 మంది డి.ఎస్.పి లు, 73 మంది సి.ఐ లు, 177 మంది ఎస్.ఐ లు, 1700 మంది పోలీసు సిబ్బంది ఉంటారని ఎస్.పి తెలిపారు. బుధవారం కడప నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జిల్లా ఎస్.పి బందోబస్తు విధుల నిమిత్తం ఇతర ప్రాంతాల నుండి వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి, ఏ.ఆర్ సిబ్బందికి బందోబస్తు ప్రణాళిక పై దిశా నిర్దేశం చేశారు. శ్రీ సీతారాముల కల్యాణానికి పెద్ద ఎత్తున భక్తులు రానున్న నేపథ్యంలో పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ నియంత్రించాలన్నారు. శ్రీ కోదండ రామాలయం, కళ్యాణ వేదిక, పార్కింగ్, టి.టి.డి గెస్ట్ హౌస్ తదితర ప్రాంతాల్లో విధుల్లో ఉన్న సిబ్బంది చేపట్టాల్సిన భద్రతా చర్యలపై పలు సూచనలు చేశారు.

## సెట్టింగ్స్ మారిస్తే సైబర్ క్రైమ్ కు దూరం

హైదరాబాద్, ఏప్రిల్ 10

కొంతకాలంగా ఆన్‌లైన్ మోసాల కేసులు వేగంగా పెరుగుతున్నాయి. సైబర్ నేరస్థులు ఎక్కువగా వాట్సాప్ వంటి ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇక్కడ నకిలీ సందేశాలు, ఫిషింగ్ లింక్‌లు, కాల్‌ల ద్వారా అమాయక ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ మీరు అస్సలు ఆందోళన చెందకూడదు. వాట్సాప్‌లో కొన్ని ప్రైవసీ సెట్టింగ్‌లను ఆన్ చేయడం ద్వారా మీరు ఈ ఆన్‌లైన్ మోసాలను నివారించవచ్చు. మీరు ఇప్పుడే ఆన్ చేయవలసిన ప్రత్యేక సెట్టింగ్‌ల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.మీ ప్రొఫైల్ చిత్రాన్ని చూసి కూడా చాలా మంది స్కామర్లు మిమ్మల్ని లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉంది. అంతేకాదు మీ ఫోటోను కూడా దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. అందుకే మీ ప్రొఫైల్ చిత్రాన్ని ఎప్పుడు తెలియని వ్యక్తులకు కనిపించకుండా మీ ప్రొఫైల్ లో ఉన్నవారు మాత్రమే చూసేలా సెట్ చేయాలి. దీన్ని మార్చడానికి, ముందుగా మీరు సెట్టింగ్‌లు ∩ ప్రైవసీ ∩ ప్రొఫైల్ ఫోటోకి వెళ్లాలి. అక్కడ ఓన్లీ మై కాంటాక్ట్స్ మీద క్లిక్ చేయండి.మీరు లాస్ట్ సీన్ వివరాలు, ఎబౌట్ లను వాట్సాప్‌లో అందరికీ ఓపెన్ చేసి ఉంచితే స్కామర్లు మీ కార్యాచరణను ట్రాక్ చేయవచ్చు. అవును, ఈ రోజు ఆ వ్యక్తి ఎప్పుడు ఆన్‌లైన్‌లోకి వచ్చాడనే దాని గురించి సమాచారం పొందడానికి ఇలాంటి యాప్‌లు చాలా అందుబాటులో ఉన్నాయి. దీనితో, స్కామర్లు మీరు ఏ సమయంలో ఎక్కువగా యాక్టివ్‌గా ఉంటారు? మిమ్మల్ని ఎప్పుడు లక్ష్యంగా చేసుకోవడం ఉత్తమం వంటి ప్లాన్ లు వేసుకుంటారు. కాబట్టి, 'లాస్ట్ సీన్' 'ఎబౌట్' లను ఆఫ్ చేయండి.ఈ జాబితాలో ఇది అతి ముఖ్యమైన సెట్టింగ్, దీనిని మీరు అస్సలు లైట్ తీసుకోవద్దు. నిజానికి, మీరు ఈ సెట్టింగ్‌ని ఆన్ చేసిన తర్వాత, మీ అనుమతి లేకుండా ఎవరూ మీ వాట్సాప్‌ను ఉపయోగించలేరు. ఈ సెట్టింగ్‌ని ఆన్ చేయడం ద్వారా, ఎవరైనా మీ ఓటీపీని తీసుకోవాలి అనుకున్నా సరే వారు మీ వాట్సప్ ఖాతాను ఉపయోగించలేరు. మీ ఖాతాలోకి లాగిన్ అవ్వడానికి ఓటీపీ తర్వాత 6 అంకెల పిన్‌ను నమోదు చేయమని స్కామర్ మిమ్మల్ని అడుగుతాడు. అయితే ఈ సెట్టింగ్‌ను ఆన్ చేయడానికి, ముందుగా వాట్సాప్ సెట్టింగ్‌లకు వెళ్లండి. దీని తరువాత, సెట్టింగ్‌లలో ప్రైవసీ ∩ డబుల్ వెరిఫికేషన్ పై క్లిక్ చేయండి. ఇక్కడ మీరు 6 అంకెల పిన్ సెట్ చేసుకోవచ్చు. అంతేకాదు ఇప్పుడు మీరు మీ ఇమెయిల్ ఐడిని ఇక్కడ యాడ్ చేయాలి. తద్వారా మీరు పిన్‌ను మరచిపోతే దాన్ని మళ్ళీ రీసెట్ చేయవచ్చు.కొంతకాలంగా, స్కామర్లు మొదట మీ ప్రయోజనాల గురించి పెద్ద పెద్ద విషయాలు చెప్పే గ్రూపులో చేర్చుతారు. కానీ మీరు వారి ఉచ్చులో పడితే, అది మీ బ్యాంక్ ఖాతాను కూడా ఖాళీ చేస్తుంది. అందువల్ల, మిమ్మల్ని ఎవరు గ్రూప్ లో యాడ్ అవమని అడిగినా సరే అవద్దు. దీన్ని మార్చడానికి, మీరు వాట్స్ ప్ సెట్టింగ్‌లు ∩ ప్రైవసీ ∩ గ్రూప్‌లకు వెళ్లాలి. ఇప్పుడు ఇక్కడ కాంటాక్ట్స్ లో ఉన్న వారికి మాత్రమే అనే ఆప్షన్ ను క్లిక్ చేయండి.

=============

## అక్రమ వలసదారుల ఆస్తులు జప్తు

వాషంగ్టన్, ఏప్రిల్ 10,

గ్రేట్ అమెరికా మేక్ ఎగైన్ నినాదంలో అగ్రరాజ్యం ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచారు డొనాల్డ్ ట్రంప్. ఆయన జనవరి 20, 2025న బాధ్యతలు చేపట్టారు. దూకుడైన పాలన, సంచలన నిర్ణయాలతో అటు అమెరికన్లను, ఇటు ప్రపంచ దేశాలను భయపెడుతున్నారు. ఇప్పటికే వలసవాదులపై కఠిన ఆంక్షలు విధిస్తున్నారు. అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. తాజాగా మరో నిర్ణయం తీసుకున్నారు.డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్రమ వలసదారులపై కఠిన చర్యలకు ఉపక్రమించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో స్వీయ బహిష్కరణ (సెల్ఫ్ డిపోర్టేషన్) ద్వారా దేశం వీడాలని, లేకుంటే రోజుకు దాదాపు రూ.86,000 జరిమానాతో పాటు ఆస్తుల జప్తు, జైలు శిక్ష వంటి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తోంది. ఈ కథనం ట్రంప్ యంత్రాంగం యొక్క కొత్త విధానాలు, జరిమానా విధానం, సామాజిక-ఆర్థిక పరిణామాలను వివరిస్తుంది.హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం అక్రమ వలసదారులను స్వీయ బహిష్కరణకు ప్రోత్సహించేందుకుహోమ్ యాప్‌ను ప్రవేశపెట్టింది. ఈ యాప్ ద్వారా నమోదు చేసుకొని దేశం వీడితే సురక్షితమని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని అధికార ప్రతినిధి ట్రిసియా మెక్‌లిన్ వెల్లడించారు. మార్చి 31న సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని స్పష్టం చేసిన , తనిఖీల్లో పట్టుబడితే సంపాదించిన ఆస్తులు కూడా కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఈ విధానం అక్రమ వలసదారుల్లో భయం కలిగించి, వారిని స్వచ్ఛందంగా దేశం వీడేలా చేయడమే లక్ష్యంగా కనిపిస్తోంది.ట్రంప్ పరిపాలన అక్రమ వలసదారులపై రోజుకు 998 డాలర్ల (సుమారు రూ.86 వేల) జరిమానా విధించే ఆదేశాలను జారీ చేసింది. సెల్ఫ్ డిపోర్టేషన్ యాప్‌లో నమోదు చేసుకొని దేశం వీడని వారిపై 1,000 నుంచి 5 వేల డాలర్ల వరకు జరిమానా విధించనున్నారు. ఈ జరిమానాలు చెల్లించకపోతే ఆస్తుల జప్తు, జైలు శిక్ష వంటి చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాక, బహిష్కరణ ఆదేశాలను ఉల్లంఘించిన వారు భవిష్యత్తులో అమెరికాకు తిరిగి రావడానికి అవకాశం కోల్పోతారని స్పష్టం చేసింది. ఈ చర్యలు అక్రమ వలసలను నియంత్రించడంలో భాగమని ట్రంప్ యంత్రాంగం పేర్కొంటోంది.ఈ జరిమానా విధానం 1996లో తీసుకొచ్చిన ఇమిగ్రేషన్ చట్టంలో భాగం. ట్రంప్ తన మొదటి పరిపాలనలో (2017-2021) ఈ చట్టాన్ని అమలు చేసి, తొమ్మిది మంది అక్రమ వలసదారులపై జరిమానాలు విధించారు. అయితే, కొన్ని కేసుల్లో ఈ జరిమానాలు ఉపసంహరించబడ్డాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బైడెన్ పరిపాలన ఈ జరిమానా విధానాన్ని నిలిపివేసింది. ఇప్పుడు ట్రంప్ మళ్లీ ఈ చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నారు. ఇమిగ్రేషన్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ జరిమానాలు కోర్టులో సవాలు చేయడం సాధ్యమైనప్పటికీ, విజయం సాధించే అవకాశాలు తక్కువ. ఈ చర్యల ఉద్దేశం భయం కలిగించి వలసదారులను దేశం వీడేలా చేయడమేనని వారు అంచనా వేస్తున్నారు.ఈ కొత్త విధానాలు అమెరికాలోని అక్రమ వలసదారుల జీవనంపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. అమెరికాలో సుమారు 1.1 కోట్ల మంది అక్రమ వలసదారులు ఉన్నట్లు అంచనా. వీరిలో చాలా మంది స్థానిక ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారు, ముఖ్యంగా వ్యవసాయం, నిర్మాణం, సేవా రంగాల్లో. భారీ జరిమానాలు, బహిష్కరణ భయం వల్ల వీరు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉంది, దీనివల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థలపై కూడా ప్రతికూల ప్రభావం పడవచ్చు. అంతేకాక, ఈ చర్యలు మానవ హక్కులపై చర్చను రేకెత్తించాయి, వలసదారుల సమాజంలో భయాందోళనలను పెంచుతున్నాయి.ట్రంప్ యొక్క ఈ విధానాలు అంతర్జాతీయ సమాజంలోనూ చర్చనీయాంశంగా మారాయి. లాటిన్ అమెరికా, ఆసియా దేశాల నుంచి వచ్చిన వలసదారులు ఎక్కువగా ఉండటంతో, ఈ దేశాల ప్రభుత్వాలు తమ పౌరుల రక్షణ కోసం చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఉదాహరణకు, మెక్సికో వంటి దేశాలు బహిష్కరణకు గురైన వలసదారుల కోసం తాత్కాలిక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నాయి. భవిష్యత్తులో ఈ విధానాలు మరింత కఠినతరం కావచ్చని, దీనివల్ల అమెరికా-ఇతర దేశాల మధ్య దౌత్య సంబంధాలపై ప్రభావం పడవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.ట్రంప్ యంత్రాంగం అక్రమ వలసలపై చూపిస్తున్న ఈ దూకుడు విధానం దేశ భద్రత, చట్టపాలనను కాపాడేందుకని అధికారులు పేర్కొంటున్నప్పటికీ, దీని వెనుక రాజకీయ, సామాజిక ఉద్దేశాలు ఉన్నాయని విమర్శకులు అంటున్నారు. భారీ జరిమానాలు, ఆస్తుల జప్తు వంటి చర్యలు వలసదారులను భయపెట్టి స్వచ్ఛంద బహిష్కరణకు ఒత్తిడి చేసే వ్యూహంగా కనిపిస్తున్నాయి. అయితే, ఈ విధానాలు దీర్ఘకాలంలో ఆర్థిక, మానవీయ సవాళ్లను తెచ్చిపెట్టవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అక్రమ వలసదారుల సమస్యను పరిష్కరించాలంటే కేవలం జరిమానాలు, బహిష్కరణల కంటే సమగ్రమైన, మానవీయ విధానం అవసరమని సమాజంలో ఒక వాదన బలంగా వినిపిస్తోంది.

## మిర్యాలగూడ గాంధీ నగర్ లో పోలీసుల కార్డెన్ అండ్ సెర్చ్

నల్గో?ండ

మిర్యాలగూడ పట్టణం గాంధీనగర్ లో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. డీఎస్పీ రాజశేఖర్ రాజ్ ఆధ్వర్యంలో ఇద్దరు సీఐలు ,8 మంది ఎస్ఐలు,75 మంది పోలీస్ సిబ్బందితో సోదాలు జరిపారు. సరైన పత్రాలు లేని 56 బైకులు, నాలుగు ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవంటూ డిఎస్పి హెచ్చరించారు. కార్డెన్ సెర్చ్ లు ఇంకా మిర్యాలగూడ డివిజన్ లో నిర్వహిస్తామన్నారు.

## ఎస్బీఐ ఏటీఎంలో చోరీ 12 లక్షల నగదు ఎత్తుకెళ్లిన దొంగలు

యాదాద్రి..

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లింగోజిగూడెం శివారులో గల దివిస్ కంపెనీ పక్కనే ఉన్న ఎస్బిఐ ఎటిఎం లో దొంగలు బీభత్సం సృష్టించారు... ఏటీఎంలో ఉన్న సుమారు 12 లక్షల 50 వేల రూపాయలు ఎత్తుకెళ్లారు దుండగులు.

ఏటీఎం మిషన్ ను పగలగొట్టి డబ్బులు ఎత్తుకెళ్లినట్టుగా గుర్తించిన పోలీసులు.. దొంగతనం చేసిన తర్వాత ఏటీఎం షట్టర్ ను ఎవరికి అనుమానం రాకుండా కిందకు వేసి అక్కడినుండి దొంగలు పరారయ్యారు.

ఘటన స్థలానికి వెంటనే యాదాద్రి జిల్లా డీసీపీ అక్షాన్ష్ యాదవ్,రాచకొండ క్రైం డీసీపీ బి అరవింద్, చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డిలు వారి సిబ్బందితో కలిసి క్లూస్ టీం ద్వారా వేలిముద్రలు సేకరిస్తున్నారు.. సిసి కెమెరా ఫుటేజ్ లు కూడా సేకరించే పనిలో ఉన్నారు.

నిత్యం రద్దీగా ఉండే హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారి 65 పక్కనే ఉన్న ఈ ఏటీఎం లో దొంగలు బీభత్సం సృష్టించి డబ్బులు ఎత్తుకెళ్లడం పోలీసులకు సవాల్ గా మారిందని చెప్పవచ్చు....

## రెల్లి కులాలకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలి

విజయనగరం

విజయనగరం జిల్లా గజపతినగరం లో ఏపీలోని రెల్లి ఉపకులాలకు ఎస్.సిలో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు సోము మురళీమోహన్ డిమాండ్ చేశారు. రెల్లి కులస్తుల కు న్యాయం చేయాలని కోరుతూ నిరసన దీక్ష చేపట్టడంతోపాటు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో మానవ హారంగా ఏర్పడ్డారు. ఈ నిరసనలో రెల్లి ఉపకులాల గజపతినగరం నియోజకవర్గ అధ్యక్షులు గండ్రేటి రామారావు పాల్గొన్నారు. నియో జకవర్గ లోని అన్ని మండలాల నుంచి రెల్లి కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కారంపూడి గ్రామ వ్యాపారి ఖాతాపై సైబర్ నేరగాళ్ల పంజా 55 వేలు స్వాహా

పల్నాడు: కారంపూడికి చెందిన పొగాకు వ్యాపారి ఖాతా నుంచి సైబర్ నేరగాళ్లు బుధవారం రాత్రి రూ. 55 వేలు స్వాహా చేశారు. బాధిత వ్యాపారికి సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి, ఎస్బిఐ బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామని, మీ క్రెడిట్ కార్డు వాడకంలో లేనందున బ్లాక్ చేస్తున్నట్లు చెప్పారు. వారి మాటలు నమ్మి ఓటీపీ, కార్డు నెంబర్లను సైబర్ నేరగాళ్లకు అందించాడు. తన బ్యాంకు ఖాతా నుంచి 55 వేలు డ్రా అయినట్లు మొబైల్ కు మెసేజ్ రావడంతో మోసాన్ని గుర్తించాడు...

## పాత పద్ధతిలోనే ఇంటర్ అడ్మిషన్స్

హైదరాబాద్, ఏప్రిల్ 10,

తెలంగాణలో ఈసారి కూడా పాతవిధానంలోనే ఇంటర్ ప్రవేశాలు కల్పించనున్నారు. రాష్ట్రంలోని ఇంటర్ కాలేజీల్లో ప్రవేశాలకు వచ్చే విద్యాసంవత్సరం (2025-26) నుంచి ఆన్‌లైన్ విధానం అమలు చేయాలని విద్యాశాఖ భావించిన సంగతి తెలిసిందే. అయితే ఆన్‌లైన్ విధానం అమలు చేయాలంటే ప్రైవేట్ జూనియర్ కళాశాలలకు గ్రేడింగ్ ఇవ్వాల్సి ఉంటుంది. అదేవిధంగా ఒక్కో కళాశాలకు ఫీజు నిర్ణయించాల్సి ఉంటుంది. ఆ దిశగా ఇప్పటివరకు ఎలాంటి కసరత్తు జరగలేదు. దీంతో అది కష్టమని ఇంటర్‌బోర్డు నిర్ణయానికి వచ్చింది.ఒకవేళ ప్రభుత్వం ఫీజులు నిర్ణయించినా తాము జేఈఈ, ఎప్‌సెట్, నీట్ తదితర పోటీపరీక్షలకు కూడా శిక్షణ ఇస్తామని, హాస్టళ్లు ఉన్నాయని, ఫీజులను ఎలా నిర్ణయించారంటూ కళాశాలలు న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం ఉంది. దీన్ని పరిగణనలోకి తీసుకున్న ఇంటర్‌బోర్డు.. వచ్చే విద్యా సంవత్సరానికి పాత విధానమే కొనసాగించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ధ్రువీకరించారు.తెలంగాణలో డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలను దోస్త్ (ఆూూ) విధానం ద్వారా నిర్వహిస్తున్న సంగతి విదితమే. అయితే ఇంటర్ ప్రవేశాలకు కూడా ఇదే తరహాలో 'జోస్ట్ (ఏూూ)' ద్వారా ఆన్‌లైన్ అడ్మిషన్ ప్రక్రియ 2025 విద్యాసంవత్సరం నుంచి ప్రారంభించాలని ఇంటర్మీడియట్ బోర్డ్ కసరత్తు చేస్తోంది. పదోతరగతిలో ఈ సారి గ్రేడింగ్ విధానం ఉండదు. గతంలో మాదిరిగానే మార్కులతో ఫలితాలను ప్రకటించనున్నారు. ఆన్‌లైన్ అడ్మిషన్ల కోసమే మార్కుల విధానాన్ని ప్రవేశపెట్టినట్లు తెలుస్తోంది. జోస్ట్ విధానంలో 10వ తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులు జూనియర్ కళాశాలలను ఆన్‌లైన్‌లో ఆప్షన్లు పెట్టుకోవచ్చు. అలాగే మెరిట్ ఆధారంగానే సీట్లను కాలేజీలను కేటాయిస్తారు. తెలంగాణలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్ ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలకు అనుబంధ గుర్తింపు ఇచ్చేందుకు ఇంటర్ బోర్డు ఏప్రిల్ 3న నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్రంలోని కాలేజీలు షెడ్యూల్ గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఏప్రిల్ 4న ఒక ప్రకటనలో తెలిపారు. కాలేజీలు ఇంటర్‌బోర్డు అనుబంధ గుర్తింపు పొందాకే నడపాల్సి ఉంటుంది. కొత్త కాలేజీల ఏర్పాటుకు అనుమతితోపాటు, ఇప్పటికే నడుస్తున్న కాలేజీలకు గుర్తింపును ఇవ్వడంతోపాటు, వీటిల్లో అదనపు సెక్షన్లకు ఏటా అనుబంధ గుర్తింపును పునరుద్ధరిస్తుంటారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం విద్యార్థులకు తరగతులు ప్రారంభమయ్యే నాటికి అనుబంధ గుర్తింపు జారీ ప్రక్రియ ముగియాల్సి ఉంటుంది. సంబంధిత కళాశాలల యాజమాన్యాలు ఏప్రిల్ 5 నుంచి మే 4 వరకు ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఆలస్య రుసుంతో జూన్ 8 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టంచేశారు. అయితే గృహ, వాణిజ్య సముదాయాల పరిధిలో నడుస్తున్న 217 ప్రైవేట్ జూనియర్ కళాశాలలపై నిర్ణయాన్ని ప్రకటించలేదు. కళాశాల భవన రిజిస్ట్రేషన్ డీడ్ లేదా లీజు డీడ్, అప్రూవ్డ్ బిల్డింగ్ ప్లాన్, ఫైర్ సేఫ్టీ ఎన్‌వోసీ, కార్పస్ ఫండ్, స్ట్రక్చరల్ సౌండ్‌నెస్ సర్టిఫికెట్, శానిటరీ సర్టిఫికెట్, బోధనా సిబ్బంది డాక్యుమెంట్లు, ఆటస్థలం డాక్యుమెంట్లను దరఖాస్తుతోపాటు సమర్పించాల్సి ఉంటుంది.

దరఖాస్తు సమయంలో అవసరమయ్యే సర్టిఫికేట్లు..

? వ్యాలీడ్ బిల్డింగ్ ఓనర్‌షిప్/రిజిస్టర్డ్ లీజ్ డీడ్ ఆఫ్ కాలేజ్ బిల్డింగ్

- బిల్డింగ్ ప్లానింగ్ అప్రూవల్ సర్టిఫికేట్
- ఫైర్ సేఫ్టీ సర్టిఫికేట్/ ఫైర్ ఔూఅ
- వ్యాలీడ్ ఎఫ్‌డీఆర్ (కార్పస్ ఫండ్)
- స్ట్రక్చరల్ సౌండ్‌నెస్ సర్టిఫికేట్
- శానిటరీ సర్టిఫికేట్
- టీచింగ్ స్టాఫ్ డాక్యుమెంట్లు
- ప్లే గ్రౌండ్ సంబంధిత డాక్యుమెంట్లు

ముఖ్యమైన తేదీలు..

- ఆలస్య రుసుము లేకుండా దరఖాస్తుకు అవకాశం: 04.05.2025.
- రూ.1,000 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరితేది: 11.05.2025.
- రూ.5,000 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరితేది: 18.05.2025.
- రూ.10,000 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరితేది: 25.05.2025.

# రేవంత్ అత్యుత్సాహమే సెంట్రల్ వర్శిటీ చే జారిందా..

హైదరాబాద్, ఏప్రిల్ 10,

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని భూవివాదం ఎట్టకేలకు కోర్టు జోక్యంతో తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఈ మొత్తం వ్యవహారంలో ప్రభుత్వం ఎక్కడ తడబడింది. రేవంత్ అంచనాలు ఎందుకు తలకిందులయ్యాయి. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని కంచె గచ్చిబౌలిలో సర్వేనెంబర్ 25లోని 400 ఎకరాల భూమి రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన భూమి అంటూ, అక్కడ ఐటీ కంపెనీలు ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం సిద్దమైంది. వెంటనే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులు నిరసనలు, ఆందోళనలతో ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాటం మొదలుపెట్టారు. క్యాంపస్ లోపలే ఉంటూ ప్రతీ రోజూ ఆందోళనలు కొనసాగించారు. అలా మొదట్లో రోజులతరబడి విద్యార్థులు చేసిన ఆందోళనలు ప్రభుత్వం అంతగా పట్టించుకోలేదు. ఒక్కమాటలో చెప్పాలంటే లైట్ తీసుకుంది.రోజుల తరబడి శాంతియుత నిరసనలు తెలుపుతున్న విద్యార్థులను తీరును తప్పుబడుతూ అసెంబ్లీలోనే విమర్శలు చేశారు కాంగ్రెస్ నేతలు. యూనివర్సిటీ లోపల ఉన్నది గుంటనక్కలు అంటూ ఏకంగా సిఎం రేవంత్ రెడ్డి సైతం వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు విద్యార్థుల నిరసనలు, యూనివర్సిటీ లోపల పరిస్థితులు బయటకు రాకుండా మీడియాకు అనుమతి నిరాకరించారు. మీడియా కెమెరాకు నో ఎంట్రీ అంటూ అడ్డుకున్నారు. విద్యార్థులు గేటు లోపల, బయట మీడియా ఇలా హెచ్సీయూ భూముల్లో పనులు ఆపాలంటూ రోజుల తరబడి పోరాటం కొనసాగింది. సరిగ్గా వారం రోజుల క్రితం నుంచి పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ప్రభుత్వం తమను పట్టించుకోవడంలేదని భావించిన విద్యార్థులు సోషల్ మీడియాను ఆయుధంగా మార్చుకొని ప్రచారం ప్రారంభించారు. అది మొదలు యూనివర్సిటీ లోపల పరిస్థితులు ఒక్కొక్కటిగా వీడియో రూపంలో బయటకు లీక్ అవ్వడం మొదలైంది. లోపల చెట్లను ప్రొక్లేన్లతో రాత్రి వేళల్లో తొలిగిస్తుంటే, ఆ సమయంలో నెమళ్లు, నక్కలు, జింకలు ఇలా వణ్యప్రాణులు పెద్దగా అరవడం, ఆ అరుపులను వీడియో తీసిన విద్యార్థులు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఆక్సిజన్ అందించే వందల చెట్లు నరికేస్తున్నారు. జేసీబీలతో వణ్యప్రాణుల మనుగడనే ప్రశ్నార్ధకంగా మార్చారు. సహజసిద్ధమైన పీకాక్ లేక్ తవ్వి విధ్వంస చేశారు. వేల సంవత్సరాల నాటి మష్రూమ్ రాక్‌ను మాయం చేయబోతున్నారంటూ సోషల్ మీడియాలో ఓ పెద్ద యుద్ధమే చేశారు. విద్యార్థుల పోస్టులు, వీడియోలు అందరినీ కదలించాయి. సెలబ్రిటీలు సైతం ప్లీజ్ రేవంత్ రెడ్డి నిర్ణయం మార్చుకోండి అంటూ ఒక్కొక్కరుగా స్పందిస్తూ మీడియాకు వీడియోలు విడుల చేశారు. హెచ్సీయూలో జరుగుతున్న ప్రకృతి విధ్వంసం జనం ముందు పెట్టాలనే టార్గెట్‌తో ముందుకెళ్లిన విద్యార్థులకు ఊహించని స్పందన లభించింది. ఆ వీడియో విద్యార్థుల ఆందోళనలకు కొత్త ఊపు తెచ్చింది. జింక, నెమళ్ల అరుపులు సోషల్ మీడియాను షేక్ చేశాయి. ఓ వైపు భారీ బుల్డోజర్లతో లోపల చెట్లు నరుకుతుంటే, వాటిని వీడియోలు తీసి ప్రతీ రోజూ షోషల్ మీడియా ద్వారా జనంలోకి తీసుకెళ్లారు. పచ్చని ప్రకృతిని నాశనం చేస్తున్నారంటూ డిజిటల్ మీడియా ఉద్యమానికి తెరలేపారు హెచ్ సీయూ విద్యార్థులు.ఎప్పుడైతే సోషల్ మీడియాలో వరుస పోస్టులతో తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా విద్యార్థులు ప్రచారం చేస్తున్నారో, ఆ ప్రభావం పీక్స్‌కు చేరుకుంది. య్యూట్యూబ్ ఛానెల్స్ నుంచి మెయిన్ స్ట్రీమ్ మీడియా వరకూ హెచ్సీయూ భూముల వివాదం, విద్యార్థులు నిరసనలపై ఫోకస్ చేయక తప్పలేదు. అలా అగ్గిరాజుకున్న టైంలో అసలు కథ మొదలైంది. ఇటు హైకోర్టు, అటు సుప్రీం కోర్టుల్లో పిటీషన్ వేయడంతో విచారణ జరిగింది. కోర్టులు సైతం లోపల వణ్యప్రాణుల మనుగడకు ఇబ్బందిని కలిగించే హక్కుమీకు లేదంటూ సీరియస్ అవ్వడం, మొత్తంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కంచ గౌచ్చిబౌలిలోని 400 ఎకరాల వివాదంలో వెనక్కు తగ్గక తప్పలేదు. వణ్యప్రాణుల రక్షణ, ప్రకృతి విధ్వంసం ఇలా ఈ ఒక్క పాయింట్‌తో ఏకంగా ప్రభుత్వ నిర్ణయాన్ని సైతం సందిగ్ధంలో నెట్టేలా చేసింది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం చర్చలతో పరిష్కారం కోసం ప్రయత్నించే పరిస్థితికి తీసుకొచ్చింది.

# వాహనాలకు హై సెక్యూరిటీ ప్లేట్ లేకపోతే..అంతే

హైదరాబాద్, ఏప్రిల్ 9,

తెలంగాణలో వాహనదారులకు బిగ్ అలర్ట్. రాష్ట్రంలో ఏప్రిల్ 1 2019కి ముందు రిజిస్టర్ అయిన అన్ని వాహనాలకు కచ్చితంగా హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్స్ అమర్చుకోవాలి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఇందుకు సెప్టెంబర్ 30 2025 డెడ్ లైన్ గా విధించింది. వాహన యజమానులు లిలిలి.బతిజీఎ.తిని లో అప్లయ్ చేసుకోవాలని సూచించింది.పాత వాహనాలకు హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ (హెచ్.ఎస్.ఆర్.పి) తప్పనిసరి చేస్తూ రవాణా శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ ధరలను కూడా ఖరారు చేసింది రవాణా శాఖ.

వాహన రకాన్ని బట్టి కనిష్టంగా రూ.320 నుంచి గరిష్టంగా రూ.800గా ఛార్జీలను నిర్ణయించింది రవాణా శాఖ.

ఒక్కో రకం వాహనానికి ఒక్కో రుసుం..

టూ వీలర్స్ రూ.320 ? రూ.380

టూ వీలర్స్ (ఇంపోర్టెడ్) రూ.400 ? రూ.500

ఫోర్ వీలర్స్ రూ. 590 ? రూ.700,

ఫోర్ వీలర్స్ (ఇంపోర్టెడ్) రూ.700 ? రూ.860

త్రీ వీలర్స్ ? రూ.350 ? రూ.450,

కమర్షియల్ వాహనాలకు ? రూ. 600 ? రూ.800.

హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్ పొందేందుకు ప్రాసెస్ ఇదే.. స్టెప్ బై స్టెప్

– ూఎంఓ వెబ్‌సైట్ (లిలిలి.బతిజీఎ.తిని) ని సందర్శించండి

– "ఊూఖీఖ బుక్ చేయండి" పై క్లిక్ చేయండి

– వాహన యజమాని వివరాలు నమోదు చేయాలి

– వాహన తయారీదారుని ఎంచుకోవాలి

– ఆర్డర్ ప్రాసెసింగ్ కోసం సంబంధిత అధీకృత హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ విక్రేత దరఖాస్తుకు మళ్ళించబడతారు.

–ఆధీకృతహై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ విక్రేత దరఖాస్తులో వాహన యజమాని వాహన వివరాలను అందించాల్సి ఉంటుంది

– వాహన రిజిస్ట్రేషన్ నంబర్, ఛాసిస్ నంబర్ ఎంటర్ చేయాలి

– ఈ వివరాలు రవాణా శాఖ ద్వారా ధృవీకరించబడతాయి

– రవాణా శాఖ విజయవంతంగా ధ్రువీకరించిన తర్వాత వాహన వివరాలు నిర్ధారించబడతాయి. హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్? అధీకృత విక్రేత ద్వారా ప్రాసెస్

చేయబడుతుంది

– సంబంధిత డీలర్ హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ని ఇన్‌స్టాల్ చేసిన తర్వాత, హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ ప్రత్యేక లేజర్ నంబర్ రవాణా శాఖకు అప్ డేట్ చేయబడుతుంది.

వాహన యజమానులకు మార్గదర్శకాలు:

హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ కోసం దరఖాస్తు చేసుకునే ముందు వాహన యజమాని తన వాహనాన్ని రవాణా శాఖ ఏవైనా కోర్టు ఆదేశాలు, డీ-రిజిస్ట్రేషన్ లేదా రవాణా శాఖ

సముచితమని భావించే ఏవైనా ఇతర కారణాల వల్ల లేదా ఏదైనా వర్తించే నిబంధన ద్వారా పరిమితం చేయకుండా చూసుకోవాలి.

– వాహన యజమానిహై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ ఫిట్‌మెంట్ కోసం బుక్ చేసుకోవాలి. అధీకృత ఆన్‌లైన్ పోర్టల్ అంటే "లిలిలి.ూతిజీఎ.తిని" ద్వారా ఆ ప్రయోజనం కోసం చెల్లింపు

చేయాలి.

× వాహనాన్ని హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ హోలోగ్రామ్ ఆధారిత స్టిక్కర్‌తో అమర్చడం వాహన యజమాని బాధ్యత.:

వాహన డీలర్లు ప్రాంగణాన్ని సందర్శించే కస్టమర్‌కు అత్యంత శ్రద్ధ చూపాలి. ఎటువంటి ఆలస్యం లేకుండా హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ ఇన్‌స్టాల్ చేయాలి.

× ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, వాహన డీలర్లలు వాహనంపై అమర్చిన హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ పోర్టల్‌కు అప్‌లోడ్ చేయాలని

నిర్ధారించుకోవాలి. పోర్టల్‌కు ద్వారా ఆర్డర్ చేసిన స్థితిని వాహన యజమానికి తెలియజేయగల సామర్థ్యం ఉంటుంది.

హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ అమర్చే ప్రక్రియను సజావుగా నిర్వహించాలి. ఫిట్‌మెంట్ ప్రక్రియలో, కస్టమర్ లేవనెత్తిన ఏవైనా ఫిర్యాదులను మూడు పని దినాలలోపు

పరిష్కరించాలి. అలా చేయకపోతే సంబంధిత డీలర్లు లుహై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ తయారీదారులపై అథారిటీ అవసరమైన చర్య తీసుకోవచ్చు.

ధీకృత విక్రేత/డీలర్ వాహన యజమాని అంగీకారానికి లోబడి అదనపు ఛార్జీలు చెల్లించి యజమాని నివసించే లేదా అతని

వ్యాపార స్థలం ఉన్న చోటహై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ని అమర్చడానికి వాహన యజమానులకు సేవలను అందించవచ్చు.

డీలర్లు తమ షోరూమ్‌లలో హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ కేటాయింపు కోసం వాహన యజమానులు చెల్లించాల్సిన ఛార్జీలను సూచించే డిస్‌ప్లే బోర్డును

స్పష్టంగా ఉంచాలి.

× వాహన తయారీదారులఅనుమతి లేకుండా రాష్ట్రంలో హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లను విక్రయిస్తున్న సరఫరా చేస్తున్న డీలర్లు/ ఇతర వ్యక్తులపై చట్టపరమైన

చర్యలు తీసుకోవచ్చు.

డెడ్ లైన్ ఎప్పటివరకు..

× 01.04.2019 కి ముందు రిజిస్టర్ చేయబడిన అన్ని రకాల వాహనాలకు, వాహన యజమానులు 30-09-2025 నాటికి వారి వాహనాలకు హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ ని అతికించుకోవాలి.

# యాదాద్రి జిల్లా లో ఇస్రో పరికరాల తయారీ.

## తిరువంతనాపురంకు రాకెట్ ముడి సరుకుల రవాణా

యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి జీఎస్ఎల్వీ రాకెట్లో విని యోగించేందుకు అవసరమైన 'ఎకోథెర్మ్ ఫినోలిక్ ఫోమ్ ప్యాడ్లు బీబీనగర్ మండలం నుంచి తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ (వీఎస్ఎస్సీ)కు తరలించారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) త్వరలో ప్రయోగించనున్న జీఎస్ఎల్వీ రాకెట్ లో వీటిని వినియోగించనున్నారు. బీబీనగర్ మండలంలోని జెమ్మిలాపేట్ లోని వీఎన్డిసెల్ ప్లాస్ట్ కంపెనీలో నిర్వహించిన కార్యక్రమంలో వర్చువల్ విధానంలో వీఎ స్ఎస్సి డైరెక్టర్ డాక్టర్ ఎస్.ఉన్నికృష్ణన్ నాయర్ ఫ్లాగ్ ఆఫ్ చేశారు. తిరువనంతపురంలోని వీఎస్ఎస్సీ నుంచి శాస్త్రవేత్తలు డాక్టర్ ఏఎం. నల్ల పెరుమాల్, డాక్టర్ సురేష్ కుమార్ తోపాటు మొత్తం 13 మంది వర్చువల్ ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇస్రోతో ఒప్పందం మేరకు ఒక రాకెట్ కు వినియోగించనున్న 365 'ఏకో థెర్మ్ ఫినోలిక్ ఫోమ్ ప్యాడ్లను కంటైనర్ల ద్వారా తరలించారు. ఈ సందర్భంగా వీఎన్డీ సెల్ స్టార్ట్ కంపెనీ డైరెక్టర్లు డి.చంద్రశేఖర్ రెడ్డి, ఎస్.సుఖ్వన్ రెడ్డి, కే.ఎస్.చౌదరి పూజలు నిర్వహించారు.

==============================

# పార్టీలో పొజిషన్ కోసం కవిత తాపత్రయం

హైదరాబాద్, ఏప్రిల్ 10,

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కి పెద్ద కష్టమే వచ్చి పడింది. ఆయన ముద్దుల కూతురు కవిత తనకు పార్టీలో ఏదో ఒక పెద్ద పొజిషన్ ఇవ్వాల్సిందేనని పట్టు పట్టుకుని కూర్చుందట. లిక్కర్ కేసులో జైలు కెళ్ళి వచ్చాక?. కవితకు తనను తాను ఎస్టాబ్లిష్ చేసుకోవడానికి ఒక పెద్ద కార్యక్రమం ఏది దొరకడం లేదు. అంతేకాకుండా పార్టీలో కూడా కవిత కంటూ ఒక పొజిషన్ లేకపోవడంతో ఏ హోదాతో మాట్లాడాలో అర్థం కాక తనకు ఏదో ఒక పెద్ద పోస్ట్ ఇవ్వాలంటూ కెసిఆర్ ని డిమాండ్ చేస్తుందట కవిత.

తెలంగాణ జాగృతి తరపున కవిత ఇప్పటికే ముమ్మరంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అటు జ్యోతిరావు పూలే ఫ్రంట్ పేరుతో వివిధ కార్యక్రమాలు చేస్తూ బీసీలకు కూడా దగ్గరయ్యే ప్రయత్నంలో ఉన్నారామె. జైలు నుంచి వచ్చాక? కొన్నాళ్ళు కామ్‌గానే ఉన్నా? ఇటీవలి కాలంలో పార్టీ పిలుపునిచ్చే కార్యక్రమాలతో పాటు సొంతగా కూడా కొన్ని ప్రోగ్రామ్స్ నిర్వహిస్తోంది కవిత.అయితే? ఇలా బీసీ రిజర్వేషన్స్ మీద రౌండ్ టేబుల్ డిస్కషన్స్, జాగృతి పేరుతో ఇతర కార్యక్రమాలు ఎన్ని నిర్వహించినా?.పెద్దగా ఉపయోగం ఉండదని, బీఆర్ఎస్ కీలక పదవిలో ఉండి ప్రోగ్రామ్స్ నిర్వహిస్తే? ఆ కిక్కే వేరని అంటున్నారట కవిత సన్నిహితులు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్నా?. ఆ పదవితో రాష్ట్రం మొత్తం తిరగడం కాస్త ఇబ్బందిగా ఉంటోందట. అందుకే? పార్టీలో స్టేట్ లెవల్ పోస్ట్, అది కూడా కీలకమైనది తీసుకోవాలన్నది కవిత ప్లాన్.అందుకు తగ్గట్టే ఆమె కూడా సదరు కీలక పదవి గురించి? తండ్రి కేసీఆర్ దగ్గర ప్రస్తావించినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి పార్టీ వర్గాల్లో. ఆ మధ్య పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో కేసీఆర్ కూడా కవిత ప్రస్తావన తీసుకువచ్చారు. తెలంగాణ జాగృతి తరఫున ఆమె కార్యక్రమాలు చేసుకుంటూ వెళ్తున్నారు? పార్టీ కూడా సహకరించాలని చెప్పారు.ఆ తర్వాతే జాగృతి ప్రోగ్రామ్స్ ఇంకా ఊపందుకున్నాయి. ఇక ఇదే ఊపులో?.జాగృతి కన్నా? డైరెక్ట్‌గా పార్టీ రాష్ట్రస్థాయి పదవి తీసుకుని ప్రజల్లోకి వెళితే ఇంకా లాభం ఉంటుందన్న ఆలోచనలో ఉంది కెసిఆర్ కుమార్తె. కవిత ఏం చేసినా? అంతిమ లక్ష్యం బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావడమేకాబట్టి? పెద్ద పదవితో పోరాడితే?. ఇంకా ఎఫెక్టివ్‌గా ఉంటుందని భావిస్తోంది. ప్రస్తుతం పార్టీ అధ్యక్షుడు కేసీఆర్, కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్. కవితకు కూడా ఆ స్థాయిలోనే ఓ పదవిని క్రియేట్ చేసి ఇస్తే బాగుంటుందన్న చర్చ జరుగుతోందట కొన్ని సర్కిల్స్‌లో. ఖాళీగా ఉన్న సెక్రటరీ జనరల్ కానీ, లేదంటే? వైస్ ప్రెసిడెంట్ పదవిని కొత్తగా క్రియేట్ చేసిగానీ.. ఆ పదవిలో ఉండాలన్నది కవిత మనసులో మాట.దీనికి సంబంధించి ఇప్పటికే కేసీఆర్‌కు క్లారిటీ ఇచ్చినట్టు సమాచారం. ప్రస్తుతానికి బీఆర్ఎస్ కంటే ఎక్కువగా జాగృతి కార్యక్రమాలు నడుస్తున్నాయి. ఇదే ఊపుతో పార్టీ పదవి తీసుకుని జనాల్లోకి వెళితే ఇంకా కలిసి వస్తుందని కేసీఆర్‌ని కన్విన్స్ చేయడానికి కవిత ప్రయత్నిస్తోంది. అయితే ఇక్కడే ఇంకో సమస్య వచ్చింది. ఇప్పటికే బీఆర్ఎస్ మీద కుటుంబ పార్టీ ముద్ర ఉంది. తండ్రీ కొడుకులు ప్రెసిడెంట్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారని విమర్శిస్తున్నాయి విపక్షాలు.నిజానికి కవితపై తెలంగాణ సమాజంలో మొదటి నుంచి చాలా వ్యతిరేకత ఉంది. ప్రత్యక్ష ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపీగా ఓడిపోయిన తర్వాత కవిత ఒత్తిడితో మళ్లీ ఆమెకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చాడు కేసీఆర్. అప్పుడే ఆమెపై చాలా వ్యతిరేకత వచ్చింది. కానీ కూతురు మీద ప్రేమతో కెసిఆర్ అవేమీ లెక్క చేయలేదు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కవిత బాగోతం కెసిఆర్, బి ఆర్ ఎస్ ప్రతిష్టను పూర్తిగా దిగజార్చింది. కవిత అరెస్టు వల్లే బి ఆర్ఎస్ మొన్నటి లోక్సభ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలుచుకోలేక దారుణంగా ఓడిపోయింది. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని నుంచి జైలు నుంచి బయటకు వచ్చాక కవితని ఎక్కువగా జనంలోకి రావద్దని కెసిఆర్ ఆదేశించా డు. కానీ అవేమీ వినకుండా రెండు నెలలకి ప్రజాక్షేత్రంలోకి వచ్చేసారు కవిత. ఇప్పుడు ఏకంగా బీసీ నినాదం ఎత్తుకొని రోజుకో కార్యక్రమం చేస్తున్నారు. అసలు కవిత ఏం చేస్తున్నారో పార్టీ హై కమాండ్ కి కూడా తెలియడం లేదు. ఇలా పార్టీకి సమాచారం లేకుండా కార్యక్రమాలు చేయడం కరెక్ట్ కాదని ఆమెకు నచ్చ చెప్పాలని కెసిఆర్ చేసిన ప్రయత్నం ఫలించలేదు.ఏదో ఒక పెద్ద పోస్ట్ ఇస్తే?. అప్పుడు అందరికీ చెప్పి చేస్తానంటూ కవిత ఇచ్చిన సమాధానం ఇప్పుడు కేసీఆర్ కుటుంబంలో అందరినీ ఆలోచనలో పడేసింది. ఇప్పుడు కవితకు పెద్ద పోస్ట్ ఇస్తే?. ఇప్పటికే టిఆర్ఎస్ లో మూడు పవర్ సెంటర్లు ఉన్నాయి. ఇప్పుడు నాలుగో పవర్ సెంటర్ కూడా తయారైపోతుంది. జనంలో రాంగ్ మెసేజ్ వెళుతుంది అని కెసిఆర్ ఆలోచిస్తున్నారట. కవిత మాత్రం ఐ డోంట్ కేర్. నాకు ఏదో ఒక పోస్ట్ ఇస్తారా ఇవ్వరా అని డిమాండ్ చేస్తుంది అట. పార్టీ పుట్టిన నాటి నుంచి?. పార్టీ జీవితం గా బతికే హరీష్ రావుకి ఇప్పటివరకు వరకు పార్టీలో ఒక పెద్ద పోస్ట్ అంటూ ఏమీ ఇవ్వలేదు. ఇప్పుడు కవితలు తీసుకొచ్చి?. సెక్రటరీ జనరల్ వైస్ ప్రెసిడెంట్ ఇలాంటి ఉద్యోగాలు క్రియేట్ చేసి ఇస్తే? ఇప్పటికే అసంతృప్తితో ఆవేదంతో రగిలిపోతున్న హరీష్ రావు ని ఇంకా రెచ్చగొట్టినట్టు అవుతుంది అని కెసిఆర్ ఆలోచిస్తున్నారట. కవిత మాత్రం డాడీ నాకు ఏదో ఒక జాబ్ చూడు కష్టంగా ఉంది అని రోజు విన్నపాలు చేస్తున్నట్లు సమాచారం.

# గేమ్ ఛేంజర్ గా హైస్పెడ్ ట్రైన్స్

హైదరాబాద్, ఏప్రిల్ 10,

ముంబై-హైదరాబాద్ మధ్య హై-స్పీడ్ రైలు నడపాలనే ప్రతిపాదన మరో బ్రైట్ ఫ్యూచర్‌కు నాంది పలకనుంది. ముంబై-హైదరాబాద్ హై-స్పీడ్ రైలు ప్రాజెక్టుతో దేశ రవాణా వ్యవస్థలోనే విప్లవాత్మక మార్పు అవుతుంది. ఇటు ఐటీ రాజధాని మరోవైపు ఆర్థిక రాజధాని కలిస్తే ఆర్థికాభవృద్ధి మరో ఎత్తుకు ఎదుగుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే ఇందులో ఇప్పుడు మరో ప్రధాన నగరం కలపాలని భావిస్తున్నారు. దీన్ని ఇప్పటి వరకు ముంబై, హైదరాబాద్ మధ్య నడపాలని భావించారు. కానీ దీన్ని బెంగళూరుకు కూడా అనుసంధానించాలని చూస్తున్నారు. దీనికి మైసూరు-చెన్నై మధ్య ప్లాన్ చేసిన హైస్పీడ్ రైలు కారిడార్‌ను కూడా కలపనున్నారు. ఇదే జరిగితే హైదరాబాద్, ముంబై, చెన్నై, బెంగళూరు మధ్య ప్రయాణ సమయం చాలా తగ్గిపోనుంది. ప్రస్తుతం ముంబై-అహ్మదాబాద్ మధ్య హైస్పీడ్ రైలు కారిడార్ నిర్మాణం జరుగుతోంది. అది ఒకసారి పూర్తి అయితే మిగతా ప్రాంతాలపై ఫోకస్ పెట్టనున్నారు. ఇంతలో మిగతా ప్రాంతాల మధ్య హైస్పీడ్ రైలు సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేస్తున్నారు. అలా నిర్మించ తలపెట్టిన మార్గాల్లో హైదరాబాద్-ముంబై, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై ఉన్నాయి. కేవలం ఇవే కాకుండా వీటి మధ్య కూడా అనుసంధానిస్తే ఎలా ఉంటుందనే ఆలోచన కూడా కేంద్రం చేస్తోంది. హైదరాబాద్ ప్రస్తుతం ప్రయాణ సమయం 15 గంటలకుపైగానే ఉంది. ముంబై-హైదరాబాద్ మధ్య హై-స్పీడ్ రైలు నడిపినట్టు అయితే ఆ టైం చాలా వరకు తగ్గించ వచ్చు. ఎంతా అంటే... మూడున్నర గంటల్లోనే రాకపోకలు సాగించవచ్చు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్లాలంటే వందే భారత్ లాంటి ట్రైన్‌లో 8 గంటలు పడుతుంది. హైస్పీడ్ ట్రైన్ అందుబాటులోకి వస్తే 2 గంటల్లోనే చేరుకోవచ్చు. హైదరాబాద్ టు చెన్నై మధ్య దూరం 757 కిలోమీటర్లు. ఈ నగరాల రాకపోకలకు 15 గంటల సమయం పడుతుంది. హైస్పీడ్ రైలులో అయితే రెండున్నర గంటల్లోనే వెళ్లి రావచ్చు. ప్రస్తుతం పరిశీలన దశలో ఉన్న ఈ ప్రాజెక్టులు పూర్తి కావాలంటే మాత్రం పది నుంచి పదిహేనేళ్లు పట్టవచ్చని రైల్వే అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ అనుసంధానం జరిగితే దేశ మౌలిక వసతుల కల్పనలో గేమ్ ఛేంజర్ అవుతుందని అంటున్నారు. నేషనల్ హై-స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ నేతృత్వంలో ప్రణాళిక దశలో ఉందీ హైదరాబాద్, ముంబై మధ్య హైస్పీడ్ రైలు ప్రాజెక్టు. ప్రస్తుతానికి ఉన్న అంచనాల ప్రకారం 767 కిలోమీటర్ల ముంబై-హైదరాబాద్ హై-స్పీడ్ రైలు కారిడార్ ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై చర్చ నడుస్తోంది. ముంబైని హైదరాబాద్‌తో 11 వ్యూహాత్మ స్టేషన్ల ద్వారా కలపనుంది. తొలి స్టేషన్ నవీ ముంబైలో ప్రారంభమై కొత్త నవీ ముంబై ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, మెట్రో, ట్రాన్స్ హార్బర్ మీదుగా లోనావాలా, పూణే, దౌండ్, అక్లుజ్, పంధర్‌పూర్, సోలాపూర్, కలబురగి, జహీరాబాద్ మీదుగా హైదరాబాద్‌కు చేరుకునేలా ప్లాన్ చేస్తున్నారు. జపాన్ టెక్నాలజీతో నిర్మిస్తున్న ముంబై-అహ్మదాబాద్ హైస్పీడ్ రైలు ప్రాజెక్టు నిర్మిస్తున్నారు. అది పూర్తి అయితే ఆ రెండు నగరాల మధ్య గంటకు 320 కి.మీ వేగంతో ప్రయాణం చేయవచ్చు. ఇప్పుడు అనుకున్నట్టు నాలుగు నగరాల మధ్య హైస్పీడ్ ట్రైన్ కారిడార్‌తో అనుసంధానం జరిగితే వాణిజ్యం, పెట్టుబడి, వ్యాపార సహకారాన్ని మరింత బలోపేతం అవుతుంది. ప్రయాణ సమయం తగ్గడంతో వస్తువులు, సేవలు, మనుషులరాకపోకలు సజావుగా సాగుతాయి. ఈ నాలుగు రాష్ట్రాల మధ్య ఆర్థిక సమైక్యత పెరుగుతుంది. కోట్ల మంది ప్రయాణికులకు రవాణా సదుపాయాన్ని వేగవంతం, సౌకర్యవంతం చేస్తుంది. ఇది టూరిజాన్ని కూడా అభివృద్ధి చేస్తుంది. ప్రపంచ స్థాయిలో ఇండియన్ రైల్వే నెట్‌వర్క్ శక్తి మరోసారి నిరూపితం అవతుంది. దేశ సామర్థ్యం రుజువుచేస్తుంది. రైలు మార్గం నిర్మాణంతో ఇంజనీర్లు నుంచి రోజువారి కూలీల వరకు లక్షల ఉద్యోగాలు లభిస్తాయి. ఉపాధి పెరుగుతుంది. కనెక్టివిటీని పెంచడం ద్వారా ఆర్థికవృద్ధి దూసుకెళ్లనుంది. స్టేషన్ ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో ప్రగతికి బాటలు పడతాయి. కొత్త వ్యాపారాలు, పరిశ్రమలు, రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు అభివృద్ధి చెందుతాయి. సాధారణ రైళ్లు, మిగతా రవాణా వ్యవస్థలపై భారం తగ్గనుంది. లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని పెంచవచ్చు.ఈ హైస్పీడ్ రైలు ప్రాజెక్టు వల్ల పర్యావరణంపై ప్రభావం పడుతుందనే ఆందోళన ఉండనే ఉంది. ఈ కారిడార్‌కు చాలా భూములు కావాల్సి ఉంటుంది. అందుకు ప్రజలను ఒప్పించాలి. చెట్లు కొండలు, గుట్టలు తొలగించాల్సి ఉంటుంది. ఇది నిర్మాణం పూర్తి అయిన తర్వాత చాలా వరకు కర్బన ఉద్గారాలు తగ్గే అవకాశం ఉంది. ఈ ట్రైన్ అందుబాటులోకి వస్తే కార్లు, విమానాలు రైళ్ల వాడకం తగ్గిపోతుంది. దీంతో కాలుష్య ప్రభావం ఉండదనే వాదన బలంగా వినిపిస్తుంది. ఇలా గంటల్లో జర్నీ చేసినట్టు అయితే ఆయా నగరాలపై జనాభా ఒత్తిడి తగ్గుతుంది. ప్రయాణం ఎక్కువగా ఉండటంతో పని చేసిన చోటే కార్మికులు, ఉద్యోగాలు, ఇతర ప్రజలు ఉండటానికి మొగ్గు చూపుతున్నారు. వారికి ఇష్టం లేకున్నా సరే అక్కడే ఉండాల్సి వస్తోంది. ఇప్పుడు గంటల్లోనే ప్రధాన నగరాల మధ్య ప్రయాణం చేసే వీలు కలిగితే వాళ్లకు నచ్చిన చోట ఉంటారు. దీంతో మెగాసిటీల్లో జనసాంద్రత తగ్గుతుంది. చిన్న పట్టణాల్లో ఉండేందుకు ఆసక్తి చూపిస్తారు. హై-స్పీడ్ రైలు ప్రాజెక్టులు చాలా ఖర్చుతో కూడుతున్న వి. ఇప్పుడు నిర్మితమవుతున్న ముంబై-అహ్మదాబాద్ కారిడార్ 1.1 లక్షల కోట్ల అంచనాలతో సిద్ధం చేస్తున్నారు. ఇందులో ఎక్కువ నిధులను జపాన్ సమకూరుస్తుంది. ఇప్పుడ ప్రతిపాదిత కారిడార్‌లకు కూడా అంతకు మించి ఖర్చు చేయాల్సి ఉంటుంది. అందుకే ఇక్కడ ప్రభుత్వ నిధులు, ప్రైవేట్ పెట్టుబడి, బహుశా అంతర్జాతీయ రుణాలతో బ్యాలెన్స్ చేయాలి. ప్రజలపై భారం పడకుండా జాగ్రత్త పడాలి.

============

# వంట గ్యాస్ ,చమురు ధరలను పెంచి దేశ ప్రజలను వంచించిన ప్రధాని : సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కామారెడ్డి జిల్లా నాయకులు ఏ. ప్రకాష్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఏప్రియల్ 10: వంట గ్యాస్ ,చమురు ధరలను పెంచి దేశ ప్రజలను ప్రధాని మోడీ వంచించారని, పేదలపై పన్నులు పెంచుతు సంపన్నులకు రాయితీలు ఇస్తు నరేంద్ర మోడీ నయా వంచన పాలనచేస్తున్నాడని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కామారెడ్డి జిల్లా నాయకులు ఏ ప్రకాష్ తీవ్రంగా విమర్శంచారు.గురువారం కేంద్రం ప్రభుత్వం పెంచిన చమురు ధరలు,వంట గ్యాస్ ధరలకు నిరసనగా రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఎదురుగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కామారెడ్డి జిల్లా నాయకులు ప్రకాష్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్లుగా సంపన్నులైనా కార్పొరేట్ల కుమ్ముగాస్తూ దేశ ప్రజలు ముఖ్యంగా పేదలపై ధరలు, పన్నులు పెంచి వాళ్ల వెన్ను విరుస్తున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా చమురు-కుడాయి రేట్లు తగ్గిన ఇక్కడ పెట్టుబడిదారులకు వత్తాసు పలుకుతూ పెట్రోల్ వంట గ్యాస్ ధరలు పెంచడం సిగ్గుచేటు అన్నారు. మతం మత్తులో దేశ ప్రజలను ముంచి తుగ్లక్ ను మించిన మతి లేని పరిపాలన చేస్తున్నాడు అన్నారు. ప్రజల మస్తికాన్ని పక్కదోవపట్టిస్తు దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారన్నారు. ధరలు, నిరుద్యోగం, ఆకలి, పేదరికం, ద్రవ్యోల్బణం లాంటి సమస్యలను పట్టించుకోకుండా,



పరిష్కరించకుండ "మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు" ప్రజలపై మరింత భారం వేయడం శోచనీయం అన్నారు. కేంద్రం పేదల పొట్టకొట్టడం తప్ప పేదలను ఆదుకున్నది లేదు అన్నారు. కోటీశ్వరులకు మేలు చేసేందుకే చమురు - వంట గ్యాస్ లను పెంచి తమ నైజం చాటుకున్నారు అన్నారు. ఇప్పటికైనా ప్రధాని మోడీ పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో పీ.వో. డబ్ల్యూ జిల్లా నాయకులు అనిత,హేమలత,స్వర్ణ, కార్మిక సంఘం నాయకులు నారాయణ, రమేష్ పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు జి. సురేష్ జిల్లా నాయకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ మండల కేంద్రం లో గావ్ చలో- బస్తీ చలో కార్యక్రమం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామిశెట్టి నాగేశ్వరావు మధిర నియోజకవర్గ ఇన్చార్జి ఏలూరు నాగేశ్వరావు



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), ఏప్రిల్ 10:భారతీయ జనతా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు బోనకల్ మండల అధ్యక్షురాలు తాళ్లూరు మౌనిక సురేష్ అధ్యక్షతన మాజీ భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు సూచనలమేరకు క్రియాశీలక సభ్యులతో సంఘటన పర్వ్, సదస్యతా అభియాన్ %ఊ% సంస్థాగత అభియాన్ మండల కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం బోనకల్ మండల ఇన్చార్జి ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు మధిర నియోజకవర్గ ఇన్చార్జి ఏలూరు నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి రామిశెట్టి నాగేశ్వరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి గ్రామాలలో బూతుల్లో పథకాల గురించి వివరించి ఆ పథకాలు వారికి అందే విధంగా సన్న బియ్యం రేషన్ కేంద్ర ప్రభుత్వం వాటాన్ని ప్రజలకు వివరిస్తూ ప్రతి బూతు స్థాయి నాయకులు ప్రతి గ్రామ స్థాయి నాయకులు బాధ్యత తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు తాళ్లూరు మౌనిక, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లూరి సురేష్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి జంపాల రవి, యువమోర్చా మండల అధ్యక్షుడు కాలసాని పరుశురాం, సీనియర్ నాయకులు వజ్రాల మల్లాచారి, మామిళ్ళ కోటేశ్వరరావు, రామారావు, పెంట్యాల ప్రవీణ్, తాళ్లూరి కిషోర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక ఆడపిల్ల: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### ప్రేమానురాగాలకు ప్రతీకైన అమ్మాయి పుట్టడం అదృష్టం

### సారధినగర్ లో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి, స్వీట్ బాక్స్ అందించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), ఏప్రిల్ 10:ప్రేమానురాగాలకు ప్రతీకైన ఆడపిల్ల పుట్టడం తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మా పాప మా ఇంటి మణి దీపం కార్యక్రమంలో భాగంగా ఖమ్మం పట్టణం సారధి నగర్ లోని మౌనిక - సురేష్ దంపతులకు 2025, మార్చి 1న ఆడపిల్ల జన్మించిందని, ఈ సందర్భంగా బుధవారం ఈ కుటుంబానికి జిల్లా కలెక్టర్ స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, బట్టలు, సర్టిఫికెట్ అందించి తల్లిదండ్రులను, అత్తమామలు ఆరూరి మంగమ్మ, ఆరూరి నరసింహాలను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక ఆడపిల్ల అని, ఆడపిల్ల పుడితే భారంగా భావించకుండా అదృష్టంగా భావించి అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదించుకున్న తర్వాత మాత్రమే పెళ్ళి గురించి ఆలోచించాలని, ఆడపిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలని తెలిపారు. ఇంటిలో అమ్మాయిలు ఉంటే ఇల్లు కళ కళ లాడుతుందని, ప్రతి ఆడపిల్లను ఉన్నత చదువులు చదివించాలని, కుటుంబానికి గొప్ప పేరు



తీసుకుని వస్తుందని అన్నారు. మౌనిక - సురేష్ దంపతుల కోరిక మేరకు పెద్ద పాప రితికకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అక్షరాభ్యాసం గావించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సన్న బియ్యం అందిన వివరాలు తెలుసుకుని, కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రామ్ గోపాల్ రెడ్డి, ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ రవి కుమార్, సిడీపీఓ వీరభద్రమ్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖకు విశేష సేవలందించిన పోలీసు జాగిలం యామి మృతి

### అధికారిక లాంఛనాలతో అంతిమ వీడ్కోలు..!

### నివాళులర్పించిన ఏఆర్ ఏసీపీ సుశీల్ సంగ్



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), ఏప్రిల్ 10:పోలీస్ శాఖలో 9 ఏళ్లుగా పోలీస్ శాఖకు విశేష సేవలందించిన పోలీసు జాగిలం యామి (ఫిమేల్ డాగ్) అనారోగ్యంతో మృతి చెందడంతో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనల మేరకు పోలీస్ అధికారులు అధికారిక లాంఛనాలతో అంతిమ వీడ్కోలు పలికారు.ఖమ్మం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో లబ్రాడార్ రిట్రీవర్ సంతతికి చెందిన తొమ్మిది ఏళ్ల యామి (జాగిలం) బుధవారం ఉదయం చనిపోగా పోలీస్ అధికారు లు,జాగిలం హ్యాండ్లర్ సురేష్ తో కలిసి ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఏసిపి నర్సయ్య జాగిలంపై పుష్పగుచ్చాలు వేసి నివాళులర్పించారు.వీఐపీలు, వీవీఐపీలు సందర్శించినప్పుడు స్నిపర్, బాంబులు, మందుపాత్రలు గుర్తించడంలో జాగిలం యామి చాకచక్యంగా వ్యవహరించదని గుర్తుచేశారు. 2016లో యామి తన హ్యాండ్లర్ సురేష్ తో పాటు ఎనిమిది నెలల పాటు ప్రత్యేకంగా ఐఐటీఏ మెయినాబాద్‌లో ట్రెయినింగ్ సెంటర్ లో శిక్షణ తీసుకొని జిల్లాకు వచ్చిందని, అప్పటి నుంచి సేవలందించిందని కొనియాడారు.కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కామరాజు, శ్రీశైలం, సురేష్,అప్పలనాయుడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంగ్లం పట్ల భయాన్ని వీడి ఆత్మస్థైర్యాన్ని పెంచాలి:జిల్లా కలెక్టర్ దివాకర

ములుగు జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10 (భారత శక్తి) : ఆంగ్లం పట్ల భయాన్ని వదిలి ఆత్మస్థైర్యాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని 54 ప్రాథమిక పాఠశాలలో మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు దిశ ఫౌండేషన్, ఈ ఎల్ ఎఫ్ ఇంగ్లీష్ సహకారంతో చేపట్టిన 80 రోజుల లెర్న్ టు రీడ్ (ఇంగ్లీష్ బోధన కార్యక్రమం) ముగిసింది. జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ వేడుకకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లల్లో ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టి ఇంగ్లీష్ మాట్లాడుటలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు సూచించారు. వివిధ మండలాల నుండి వచ్చిన 1 నుండి 5 వ తరగతి చదివే విద్యార్థులు ఇంగ్లీష్ లో వారి సెల్ఫ్ ఇంట్రడక్షన్, రోల్ ప్లే, సంభాషణ మొదలగు అంశాలను ప్రదర్శించగా కలెక్టర్ సంభ్రమాశ్చర్యానికి గురై పిల్లలను, ఉపాధ్యాయులను మరియు దిశా ఫౌండేషన్ వారి కృషిని కొనియాడారు.తదనంతరం ఉత్తమ ప్రతిబ కనపరిచిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కలెక్టర్ మెమెంటో, సర్టిఫికెట్ లను అందచేశారు.మొదటి దశలో తీసుకున్న 54 పాఠశాలల్లో ఈ సి ఐ ఎల్ హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం అయినందున మరో 54 పాఠశాలల్లో చేపట్టాలని మరియు లెవెల్ 1 లో ఉన్న పిల్లలను లెవెల్ 8 వరకు తీసుకెళ్లే వరకు ఈ కార్యక్రమం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు.దిశ ఫౌండేషన్, ఈ ఎల్ ఎఫ్ ఇంగ్లీష్ వారు మొదటగా గత నవంబర్ లో 54 ప్రాథమిక



పాఠశాలల్లో ఉన్న ఇంగ్లీషు బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి వీడియో లెసన్స్ తో కూడిన డిజిటల్ మెటీరియల్ మరియు వర్క్ బుక్ లను సమకూర్చడం జరిగింది.ఈ మెటీరియల్ ను ఉపయోగించి ఉపాధ్యాయులు గత డిసెంబర్ నుండి పిల్లలకు బోధన చేయడం మరియు యాక్టివిటీ లు చేయించడం ద్వారా పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొని ఇంగ్లీష్ పట్ల భయం పోయి అనర్గళంగా ఇంగ్లీష్ మాట్లాడుతున్నారు.గత నెలలో మంత్రి సీతక్క చల్వాయి పాఠశాలను సందర్శించిన సమయంలో విద్యార్థులు ఇంగ్లీష్ లో మాట్లాడడం చూసి మంత్ర ముగ్ధులయ్యారు.ఈ లెర్న్ టు రీడ్ ఇంగ్లీష్ బోధన కార్యక్రమం 80 రోజులు విజయవంతంగా పూర్తి చేసుకొని కలెక్టర్ ఆడిటోరియం నందు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి జి పాణిని, సెక్టోరల్ అధికారి అర్షం రాజు, సాంబయ్య, దిశా ప్రతినిధులు ఐశ్వర్య, ప్రతిభ, వివిధ మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్‌పై ప్రజాభిప్రాయ స్వీకరణ ఇప్పుడా?లి

### - ప్రభుత్వంపై మండిపడుతున్న గుమ్మడిదల రైతు జేఏసీ నేతలు

### - 65వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

### - నిరసనలో పరిశ్రమల ఉద్యోగుల సంఘీభావం



గుమ్మడిదల, భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 10: ప్రజాభిప్రాయాన్ని పూర్తిగా విస్మరించి ముందుగానే డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వంపై గుమ్మడిదల మండల రైతు జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నేతలు తీవ్రంగా మండిపడ్డారు. నల్లవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్యారా నగర్‌లో ప్రతిపాదించిన 152 ఎకరాల డంపింగ్ యార్డ్‌కు స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రజల నిరసనగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం 65వ రోజుకు చేరాయి.ఈ నిరసన కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి శ్యామ్ పిస్టింగ్ పరిశ్రమ ఉద్యోగులు పాల్గొని సంఘీభావం తెలిపారు. "ఇది కేవలం గ్రామస్తుల సమస్య కాదని, సమీప ప్రాంతాల ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారే నిర్ణయం. ఈ అంశంలో ప్రభుత్వం బాధ్యతతో వ్యవహరించాలి అని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ ప్రజలతో ఎటువంటి సంప్రదింపులు లేకుండా, ఎలాంటి ప్రజాభిప్రాయం స్వీకరించకుండా డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని ప్రారంభించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ఇప్పుడు నిరసనలు ఊపందుకున్న తర్వాత ప్రజాభిప్రాయ స్వీకరణ చేపడతారా అని ప్రశ్నించారు? ఇది కాదే సరైన కాదని రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. అలాగే, ఇకనైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకుని ఈ ప్రాజెక్టును ఆపాలని అన్నారు. ప్రజల స్పష్టమైన వ్యతిరేకతను 7 రోజుల్లో వేల సంఖ్యలో డాక్యుమెంటెడ్‌గా సమర్పిస్తాము. ఉద్యమాన్ని మరింత తీవ్రంగా కొనసాగించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం," అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు జేఏసీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, నాయకులు గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, నాయకులు చిమ్ముల నరసింహారెడ్డి ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, అభి శెట్టి రాజశేఖర్, దోమడుగు బాల్రెడ్డి, మద్దుల బాల్ రెడ్డి,ఐలేష్, హుసేన్,మంద భాస్కర్ రెడ్డి, బిక్షపతి రెడ్డి, వాసుదేవరెడ్డి, జయపాల్ రెడ్డి,బాల్ రెడ్డి,సూర్యనారాయణ, కరుణాకర్, సంజీవరెడ్డి,ఉదయ్ కుమార్, యాదిరెడ్డి, తుడుంరవి,పరిశ్రమ ఉద్యోగులు మండల రైతు జేఏసీ నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులు ఆందోళన చెందొద్దు : ఎంపీడీవో రామకృష్ణ




ములుగు జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10 (భారత శక్తి): రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు ఆందోళన చెందొద్దని ములుగు ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు దరఖాస్తు తో పాటు సంబంధిత ధ్రువపత్రాలను జతపరిచి ములుగుమండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం లోని ప్రజా పాలన రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన సహాయ కేంద్రం ఇంచార్జ్ హరీష్ కు అందజేశారు. ఈ క్రమంలో లబ్ధిదారులతో ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడారు. దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులకు పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వం అవకాశం కల్పించిందని, అర్హులైన లబ్ధిదారులకు తప్పకుండా అవకాశం ఉంటుందని అన్నారు. మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దు. ఆన్లైన్లో నే కాకుండా ఆఫ్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు సంబంధిత దరఖాస్తు ఫారం ఎంపీడీవో కార్యాలయంలో అందుబాటులో ఉందన్నారు. దరఖాస్తు ఫారం తో పాటు ఆధార్ కార్డు, పాన్ కార్డు, రేషన్ కార్డు, పాస్ ఫోటో సైజ్ ఫోటో, కులము, రేషన్ కార్డు లేని వారు ఆదాయ ధ్రువీకరణ పత్రం బ్యాంకు ఖాతా పాసుబుక్ సంబంధిత ధ్రువపత్రాలను జత చేసి కార్యాలయం లోని సహాయక కేంద్రం ఇంచార్జ్ హరీష్ కు అందజేయాలని ఆయన పేర్కొన్నారు. ఆన్లైన్లో చేసిన ఆఫ్లైన్లో చేసిన ప్రతి లబ్ధిదారుని దరఖాస్తు ప్రభుత్వానికి అందుతుందని లబ్ధిదారులు ఎలాంటి ఐరానా పడొద్దని ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు.

# ఇందిరమ్మ ఇల్లు ఇప్పించి ఆదుకోవాలి

ములుగు జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10 (భారత శక్తి): తను నివాసం ఉంటున్న రేకుల షెడ్డు మొన్నటి ఈదురు గాలులకు నేలమట్టం అయిందని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి తనను ప్రభుత్వమే ఆదుకోవాలని కల్లెపల్లి శంకర్ ప్రభుత్వ అధికారులను కోరారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లోని కేశవాపూర్ గ్రామానికి చెందిన కల్లెపెల్లి శంకర్ తండ్రి కొమురయ్య ఎస్సీ కులానికి చెందిన తాను ఇల్లు కట్టుకునే స్తోమత లేక రేకుల షెడ్డు వేసుకొని గత కొంతకాలంగా నివాసం ఉంటున్నారు. ఈ మధ్యలో వచ్చిన



వేసవి ఈదురు గాలులకు అతని రేకుల ఇల్లు పైకప్పు లేచిపోవడంతో నివాసం ఉండడానికి, ఇల్లు కట్టుకోవడానికి స్తోమత లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. స్థానిక గ్రామ కార్యదర్శి పర్యవేక్షణ చేసి పై అధికారులకు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇంద్రమ్మ ఇల్లు వచ్చేలా సహాయం చేయాలని శంకర్ కోరారు.

# కృత్తిమ మేధా తో ఉజ్వల భవిష్యత్తు: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 10: కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి చేతుల మీదుగా హత్నూర అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల విద్యార్థులకు కంప్యూటర్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు కృత్తిమ మేధతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు .జిల్లాలో కృత్రిమ మేధ %ూ×% ఆధారిత విద్యాబోధనను అన్ని పాఠశాలలలో ప్రారంభించాలనే ఉద్దేశంతో జిల్లాలోని విద్యార్థుల సంఖ్య ఎక్కువగా గల 15 పాఠశాలలను ఎంపిక చేసి వాటిలో %ూ×% విస్తరింపజేసే క్రమంలో ప్రత్యేకంగా వారికి కంప్యూటర్లను అందజేయడం జరిగిందన్నారు.ఇదివరకే జిల్లాలో కృత్రిమ మేధ ఆధారిత %ూ×% కార్యక్రమాన్ని 33 పాఠశాలల్లో మార్చి 15న ప్రారంభించడం జరిగిందనీ అదేవిధంగా జూనియర్ కళాశాల విభాగంలో అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ హత్నూరకు 10 కంప్యూటర్లు అందజేసి అక్కడ జేఈఈ మెయిన్స్ ఎంసెట్ కోచింగ్ పూర్తి స్థాయిలో నిర్వహించేలా ప్రోత్సహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ , అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మాధురి ,జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల, ఏప్రిల్ 10,(భారత శక్తి): రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 321 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు. గ్రేడ్ ఎ రకం ధాన్యానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న బియ్యం పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల చొప్పున బోనస్ అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ధాన్యం కొనుగోలు సమయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈసారి 3 లక్షల 41 వేల 795 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని, స్థానిక అవసరాలు, విత్తనాలు, రైస్ మిల్లర్ల కొనుగోలు పోను పౌర సరఫరాల సంస్థ ద్వారా 3 లక్షల 31 వేల 395 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ఐ.కె.పి. సంఘాల ద్వారా 194, మెప్మా ద్వారా 6 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 121 కొనుగోలు కేంద్రాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలులో 82 లక్షల 98 వేల 375 గోనె సంచులు అవసరం కాగా ప్రస్తుతం అవసరం మేరకు అందుబాటులో ఉన్నాయని, మిగిలినవి త్వరలో సమకూర్చడం జరుగుతుందని తెలిపారు.

కొనుగోలు కేంద్రాలో ప్యాడీ క్లీనర్లు, తూకం యంత్రాలు, హస్క్ రిమూవర్లు ఇతర పరికరాలు అందుబాటులో ఉ ంటాయని, రైతులు నిబంధల మేరకు తప్ప, తాలు, మట్టిగడ్డలు లేని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని తెలిపారు. కొనుగోలు చేసి రైతుల వివరాలు ట్యాబ్లలో నమోదు చేసి 48 గంటలలోగా సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండలాలలో మండల ప్రత్యేక అధికారులు, తహశిల్దార్లు, జిల్లా స్థాయిలో అధికారులకు విధులు కేటాయించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం తెల్లరేషన్ కార్డు కలిగిన అర్హులైన లబ్దిదారులకు పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో చౌకధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 2 లక్షల 19 వేల 106 రేషన్ కార్డులు ఉన్నాయని, 4 వేల 143 మెట్రిక్ టన్నుల ధాన్యం పంపిణీ కొరకు కేటాయించగా ఇప్పటి వరకు 82.05 శాతంతో 3 వేల 400 మెట్రిక్ టన్నుల ధాన్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్నబియ్యం ప్రక్క దారి పట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సన్నబియ్యంను విక్రయించడం, కొనుగోలు చేయడం చేయరాదని, రేషన్కార్డులు వారికి వచ్చిన సన్నబియ్యంను విక్రయించినట్లయితే సంబంధిత రేషన్కార్డు రద్దు చేయడమే కాకుండా తెలంగాణ ప్రజాపంపిణీ వ్యవస్థ (నియంత్రణ) ఉత్తర్వుల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ డీలర్లు తమ పరిధిలోని అర్హులైన రేషన్కార్డులకు సన్నబియ్యం పంపిణీ చేయకుండా అక్రమాలకు పాల్పడితే వారి లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలపై సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాలు విక్రయించిన, వినియోగించిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నకిలీ విత్తనాల రవాణాను నియంత్రించేందుకు సరిహద్దులలోని చెకోపోస్టుల వద్ద విస్తృత తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు టాస్కోర్స్ కమిటీ ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఏప్రియల్ 10: బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గావ్ చలో - బస్తీ చలో అభియాన్ జిల్లా ప్రభారి గడ్డం శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ నెల 11, 12, 13 తేదీలలో గావ్ చలో - బస్తీ చలో అభియాన్ లో భాగంగా అన్ని గ్రామాలలో, పట్టణంలోని అన్ని వార్డుల్లో సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ సిద్ధాంతాలను, సాధించిన విజయాలను, భవిష్యత్తు లక్ష్యాలను పార్టీ కార్యకర్తలకు వివరించి, తెలంగాణలో రాబోయే రోజుల్లో అధికారం దిశగా పోవడానికి కార్యకర్తల పని గురించి వివరించాలని అన్నారు. అదే విధంగా ఏప్రిల్ 14 న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతి గ్రామంలో సామాజిక సమరసత దివాస్ నిర్వహించి వారి విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి, నాయకులు వేణు, వెంకట్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చుక్కాపూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఏప్రియల్ 10: మాచారెడ్డి మండలం చుక్కాపూర్ లక్ష్మీ నరసింహ దేవాలయ కమిటీ నూతన అధ్యక్షులు పాలకవర్గ సభ్యులతో షబ్బీర్ అలీ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా శనిగరం కమలాకర్ రెడ్డి,కమిటీ సభ్యులుగా బండారి యాదగిరి రెడ్డి,గట్టగోని రామగౌడ్,కొత్త కాపు రాజారెడ్డి,పాత లక్ష్మీరాజ్యం,ఎర్రబోయిన దేవయ్య,కందాడి బాల్ రెడ్డి, కర్రోల్లశంకర్ గౌడ్,ఐలేని వెంకట రాజేశ్వర్ రావు,నల్ల అంజయ్య. చింత రాకేష్ కుమార్ చింతల నర్సింలు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాలు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ,లక్ష్మీ నరసింహస్వామి ఆలయం చాలా మహిమలు గలదని అన్నారు. వేసవికాలంలో భక్తులకు దాహార్తి తీర్చడానికి బోర్, మోటర్, ఆఫీస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఒక ముస్లిం అయిన నాతో ఆలయ అభివృద్ధి చేసే అవకాశం స్వామివారు నాకు కల్పించారు అని అన్నారు.

ఎండలు మండి పోతున్న సమయంలో భక్తులందరికీ వరుణుడు వర్షంతో స్వాగతం పలికాడు. ఆలయానికి రోడ్డు, కరెంటు ఏర్పాటు చేసే భాగ్యం నాకు స్వామివారు కల్పించారని ఆయన అన్నారు.కమలాకర్ రెడ్డి చైర్మన్ గా గుడి అభివృద్ధి చాలా చేశారు. అందుకే ఆయనను తిరిగి చైర్మన్ గా నియమించడం జరిగింది.

చుక్కాపూర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ప్రతి ఆదివారం జనాలతో కిక్కిరిసిపోతుంది.కోరికలు కోరుకున్న వారికి కొంగు బంగారం అవుతుంది. ఆలయ అభివృద్ధికి నా వంతు శాయశక్తుల కృషి చేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు,గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, నౌ సి నాయక్, అనంతరెడ్డి, రమేష్ గౌడ్, సుతారి రమేష్, నా రెడ్డి మోహన్ రెడ్డి, పండ్ల రాజు ఐరేని సందీప్, గుడుగుల శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, చందు, పుట్నాల శ్రీనివాస్, పంపరి లక్ష్మణ్, నిమ్మ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకంకి ఆన్ లైన్ లో చేసిన దరఖాస్తును స్థానిక ఎంపిడిఓ కార్యాలయం లో సమర్పించాలి: జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఏప్రిల్10:నిరుద్యోగ యువతకి స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం ద్వారా ఆర్థిక సహాయం చేస్తుందని ఇట్టి అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.గురువారం సూర్యాపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రూ. 50 వేల నుంచి రూ. 4 లక్షల వరకు మంజూరు చేసేందుకు ఏప్రియల్ 14 వరకు ఆన్ లైన్ ద్వారా ధరఖాస్తులను స్వీకరించటం జరుగుతుందని తెలిపారు.లబ్ధిదారులు ఆన్ లైన్ లో చేసిన దరఖాస్తుకి ఆధార్, బ్యాంకు అకౌంట్,క్యాస్ట్ సర్టిపికెట్,రవాణా రంగంలో దరఖాస్తు చేసుకున్న వారు లైసెన్స్ లను జత చేసి రూరల్ ప్రాంతానికో చెందిన వారు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అలాగే అర్బన్ ప్రాంతానికో చెందిన వారు మున్సిపాలిటీ కార్యాలయంలోతప్పని సరిగా సమర్పించాలని,దరఖాస్తులని అధికారులు పరిశీలించిన తదుపరి జూన్ 2 వ తేదీన లబ్ధిదారుల జాబితా ప్రకటించటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఇప్పటి వరకు ఎన్ని ధరఖాస్తులు ఎ యూనిట్లకి వచ్చాయని అడగగా సూర్యాపేట రూరల్ మండలంలో డైరీ,రవాణా రంగం, కిరాణం షాప్ లకి ఎక్కువగా వస్తున్నాయని ఇప్పటి వరకు 1600 మంది ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోగా 450 లబ్ధిదారులు మాత్రమే ధరఖాస్తులు ఎంపిడిఓ కార్యాలయంలో సమర్పించారని ఎంపిడిఓ కలెక్టర్ కి వివరించారు.



::నమూనా ఇంటి పరిశీలన:ం

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద నిర్మించే నమూనా ఇంటిని సూర్యాపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసి 5 లక్షల వ్యయం తో ఇందిరమ్మ ఇండ్లను ఎలా నిర్మించాలో ఇంటికి ఉపయోగించిన సామాగ్రి, చేసిన ఖర్చుల వివరాలతో కూడిన పట్టికను ఇంటి ముందు ప్రదర్శించి లబ్ధిదారులకి అవగాహన కల్పించటం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ బాలకృష్ణ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కార్యక్రమం



మందమర్రి, ఏప్రిల్ 10, (భారత శక్తి): స్థానిక జీఎం కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో పర్యావరణ పరిరక్షణపై జిఎం దేవేందర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పి.శరత్ కుమార్ ( అడ్వైజర్/ సైంటిస్ట్ -) హాజరయ్యారు. ఈ సందర్భంగా జనరల్ మేజర్ దేవేందర్ వారికి పూల మొక్కను అందజేసి శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు పర్యావరణం ప్రాముఖ్యత పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలను అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం విజయ ప్రసాద్, జిఎం కార్యాలయ డిపార్ట్మెంట్లు హెచ్ఓడీలు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలు వ్యాపారాలు నిర్వహిస్తూ ఆర్థికంగా ఎదగాలి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఏప్రియల్ 10: మహిళా సంఘాలు వ్యాపారాలు నిర్వహిస్తూ ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం లింగం పేట్ మండలం ముస్తాపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా సంఘాలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సగం మహిళా సంఘాలకు కేటాయించాలని తెలిపిన మేరకు జిల్లాలో 183 కేంద్రాలు మహిళా సంఘాల ద్వారా కొనుగోళ్లు చేయడం జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం ముస్తాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి 149 దరఖాస్తులు రావడం జరిగాయని తెలిపారు. ఇళ్ల స్థలం ఉండి అర్హత కలిగిన కుటుంబాలకు ఇళ్ల నిర్మాణానికి మార్క్ అవుట్ ఇవ్వాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకునే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలని తెలిపారు. అర్హత కలిగిన నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డ్ అందేవిధంగా వెరిఫికేషన్ చేయాలనీ తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద ఫిష్ పాండ్స్ నిర్మాణాల్లో కూలీలకు పనులు కల్పించాలని , జాబ్ కార్డ్ కలిగిన ప్రతీ కూలికి పనులు కల్పించాలని తెలిపారు. ఎన్.కే. అశోక్ కు చెందిన ఒకటిన్నర గుంట భూమిలో ఫిష్ పాండ్ నిర్మించేవిధంగా చేపడుతున్న పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ పనికి 1200 పనిదినాలకు సుమారు మూడు లక్షల కూలీ చెల్లించడం జరుగుతుందని అధికారులు



తెలిపారు. ఇలాంటి వాటిని నిర్మించుకునే విధంగా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం నాగన్న బావి ని కలెక్టర్ సందర్శించారు. గత సంవత్సరం సెప్టెంబర్ నుండి ఇప్పటివరకు పర్యాటకుల సందర్శన రుసుము క్రింద రూ.42000 లు, వీడియో రుసుము క్రింద రూ.10,900 లు వసూలు చేయడం జరిగిందని, సందర్శకులు ఎక్కువ మొత్తంలో రావడం జరుగుతున్న దృష్ట్యా శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీఓ ప్రభాకర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ నరేష్, పంచాయతీ కార్యదర్శి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్: 6 జట్లు.. అమెరికా ఫిక్స్..

: విశ్వ క్రీడా సంబరం ఒలింపిక్స్‌లో శతాబ్దకాలం తర్వాత క్రికెట్‌కు మళ్లీ చోటు దక్కిన సంగతి తెలిసిందే. దాదాపు 128 ఏళ్ల తర్వాత 2028లో జరగబోయే లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌లో క్రికెట్ భాగం కానుంది. ఈ పోటీల నిర్వహణ కోసం ఇప్పటికే కసరత్తు మొదలైంది. కాగా.. ఇందులో ఆరు జట్లు పాల్గొంటాయని నిర్వాహకులు తాజాగా నిర్ణయించారు. ఆతిథ్య దేశమైన అమెరికాకు డైరెక్ట్ ఎంట్రీ దక్కే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



పురుషులు, మహిళల విభాగాల్లో ఆరేసి జట్లతో టీ20 ఫార్మాట్‌లో క్రికెట్ పోటీలు నిర్వహించనున్నారట. క్వాలిఫికేషన్ ప్రక్రియను ఇంకా నిర్ణయించలేదు. అయితే, ఒలింపిక్స్‌కు ఆతిథ్యమివ్వనున్న అమెరికాకు తప్పకుండా పోటీల్లో స్థానం ఖరారవుతుందని అంచనాలు వెలువడుతున్నాయి. మిగతా ఐదు జట్ల కోసం ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నట్లు సమాచారం. టెస్టులు, వన్డేల్లా కాకుండా.. టీ20 ఫార్మాట్‌లో దాదాపు 100 దేశాలు క్రికెట్ ఆడుతున్నాయి. వీటిలో నుంచి తుది జట్లను ఎంపిక చేయడం సవాల్‌తో కూడుకున్నదే అని నిర్వాహకులు అభిప్రాయపడుతున్నారు.

లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్ ( కోసం ఈవెంట్ ప్రోగ్రామ్‌ను.. అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ ఎగ్జిక్యూటివ్ బోర్డు బుధవారం ఆమోదించింది. ఈ సమావేశంలోనే క్రికెట్‌లో ఆరు జట్లపై నిర్ణయం తీసుకున్నట్లు మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ఈసారి మొత్తం 351 మెడల్ ఈవెంట్లు నిర్వహించాలని నిర్ణయించారు. 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌తో పాటు బేస్‌బాల్- సాఫ్ట్‌బాల్, ఫ్లాగ్ ఫుట్‌బాల్, లక్రాస్ (సిక్సస్), స్క్వాష్‌కు కూడా అవకాశం కల్పించిన సంగతి తెలిసిందే.

1900.. అదే మొదలు.. చివర..

1900 ఒలింపిక్స్‌లో క్రికెట్ నిర్వహించారు. అదే తొలిసారి, చివరిసారి కూడా. అప్పుడు డెవాన్ అండ్ సోమర్‌సెట్ వండరర్స్ క్లబ్ (బ్రిటన్), ఫ్రెంచ్ అథ్లెటిక్ క్లబ్ యూనియన్ (ఫ్రాన్స్) మధ్య రెండు రోజుల మ్యాచ్ జరిగింది. అయితే ఈ మ్యాచ్‌లో ఒక్క జాతీయ ఆటగాడూ లేడు. ఈ మ్యాచ్‌లో జట్టుకు 12 మంది చొప్పున ఆటగాళ్లు ఆడటంతో దీనికి ఫస్ట్‌క్లాస్ హోదా కూడా దక్కలేదు. తొలి ఇన్నింగ్స్‌లో బ్రిటన్ 117 పరుగులు చేయగా.. ఫ్రాన్స్ 78 పరుగులకే ఆలౌటైంది. రెండో ఇన్నింగ్స్‌ను 145/5 వద్ద బ్రిటన్ డిక్లేర్ చేసింది. ఛేదనలో ఫ్రాన్స్ 26 పరుగులకే కుప్పకూలడంతో బ్రిటన్ 158 పరుగుల తేడాతో నెగ్గింది. అప్పుడు బ్రిటన్‌కు రజతం, ఫ్రాన్స్‌కు కాంస్యం అందించారు. ఆ తర్వాత వీటిని పసిడి, రజత పతకాలుగా మార్చారు. ఆ తర్వాత పలు కారణాలతో క్రికెట్‌ను ఒలింపిక్స్ పోటీల నుంచి పక్కనబెట్టారు.

# రికార్డులు తిరగరాసిన సాయి సుదర్శన్

యువ సంచలనం సాయి సుదర్శన్ ఐపీఎల్ లో తన సత్తా చాటుతున్నాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా బుధవారం రాజస్థాన్ రాయల్స్ ( తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ తరఫున ఓపెనర్‌గా అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 53 బంతుల్లో 82 పరుగులు సాధించాడు. అతడు తన ఇన్నింగ్స్‌లో ఎనిమిది ఫోర్లు, మూడు సిక్స్‌లు బాదాడు. గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 217 పరుగుల భారీ స్కోర్ చేయడంలో కీలకపాత్ర పోషించాడు. ఈసందర్భంగా మ్యాచ్ అనంతరం పిచ్ గురించి మాట్లాడాడు. 'పిచ్‌పై మొదట్లో బంతి కాస్త స్వింగ్ అయింది. కానీ తర్వాత బ్యాటింగ్‌కు అనుకూలంగా మారింది. మ్యాచ్ ఆరంభంలో జోఫ్రా ఆర్చర్ బంతులను ఆడటం కష్టంగా అనిపించింది. కానీ తర్వాత మేం పిచ్‌ను అర్థం చేసుకొని, దానికి అనుగుణంగా బ్యాటింగ్ చేశాం. మేం నిజానికి మరో 15 పరుగులు అదనంగా చేస్తాం అనుకున్నాం. అయినా మేం చేసింది



మంచి స్కోరే' అని సాయిసుదర్శన్ అన్నాడు.

రెండో అత్యధిక పరుగుల వీరుడు

ఈ 81 పరుగుల ప్రదర్శనతో ఐపీఎల్‌లో 30 ఇన్నింగ్స్ తర్వాత అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా సాయి సుదర్శన్ నిలిచాడు. ఇతడు 1307 పరుగులు చేయగా.. షాన్ మార్ష్ 1338 పరుగులతో మొదటిస్థానంలో ఉన్నాడు. క్రిస్ గేల్ (1141 పరుగులు) మూడో స్థానంలో, కేన్ విలియమ్సన్ (1096 పరుగులు) నాలుగో స్థానంలో, మ్యాథ్యూ హెడెన్ (1082 పరుగులు) అయిదో స్థానంలో ఉన్నాడు. ఐపీఎల్‌లో వరుసగా అయిదుసార్లు 50ం స్కోర్లు చేసిన రికార్డు కూడా సాయి సుదర్శన్ పేరిటే ఉంది.

# ఎదురులేని టైటాన్స్

## రాజస్థాన్ పరాజయం

అహ్మదాబాద్

గుజరాత్ టైటాన్స్‌కు ఎదురేలేకుండా పోయింది. ఓటమితో ఐపీఎల్-18ను మొదలెట్టిన ఆ జట్టు అదిరే ఆటతో వరుసగా నాలుగో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. అన్ని రంగాల్లో తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ రాజస్థాన్ రాయల్స్‌ను చిత్తు చేసింది. సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తూ సాయి సుదర్శన్ చెలరేగడంతో భారీ లక్ష్యాన్ని నిర్దేశించిన టైటాన్స్.. బౌలర్లు సమష్టిగా రాణించడంతో రాయల్స్‌ను చుట్టేసింది. ఈ గెలుపుతో పాయింట్ల పట్టికలో గుజరాత్ అగ్రస్థానానికి దూసుకెళ్లింది. అయిదు మ్యాచ్‌ల్లో రాజస్థాన్‌కు ఇది మూడో ఓటమి.

గుజరాత్ టైటాన్స్ అదరగొట్టింది. బుధవారం 58 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌పై ఘనవిజయం సాధించింది. సాయి సుదర్శన్ (82బీ 53 బంతుల్లో 8ఐ4, 3ఐ6) మెరవడంతో మొదట గుజరాత్ 6 వికెట్ల నష్టానికి 217 పరుగులు చేసింది. జోఫ్రా ఆర్చర్ (1/30) బంతితో రాణించాడు. తీక్షణ, తుషార్ చెరో రెండు వికెట్లు పడగొట్టినా... భారీగా పరుగులిచ్చారు. ఛేదనలో రాజస్థాన్ తేలిపోయింది. ప్రసిద్ధ్ కృష్ణ (3/24), రషీద్ ఖాన్ (2/37), సాయికిశోర్ (2/20) విజృంభించడంతో 19.2 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌటైంది. హెట్మయర్ (52బీ 32 బంతుల్లో 4ఐ4, 3ఐ6), సంజు శాంసన్ (41బీ 28 బంతుల్లో 4ఐ4, 2ఐ6) ప్రయత్నం సరిపోలేదు.

రాయల్స్ తడబాటు: భారీ లక్ష్య ఛేదనలో బలమైన ఆరంభం అవసరం కాగా.. రాయల్స్ తడబడింది. మూడు ఓవర్లయినా కాకముందే యశస్వి జైస్వాల్ (6), నితీష్ రాణా (1) పెవిలియన్ బాట పట్టారు. శాంసన్, రియాన్ పరాగ్ (26బీ 14 బంతుల్లో 1ఐ4, 3ఐ6) ధనాధన్ బ్యాటింగ్ చేయడంతో 6 ఓవర్లలో 57/2తో రాజస్థాన్ కోలుకుంది. కానీ పరాగ్‌ను ఖెజ్రోలియా ఔట్ చేయడం, ఆ వెంటనే ధ్రువ్ జురెల్ (5) కూడా వెనుదిరగడంతో ఆ జట్టు ఇబ్బందుల్లో పడింది. ఆ దశలో ధాటిగా బ్యాటింగ్ చేసిన శాంసన్.. హెట్‌మయర్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నడిపించాడు. 12 ఓవర్లలో 115/4తో రాయల్స్ పోటీలోకి వచ్చింది. సాధించాల్సిన స్కోరు ఎక్కువే ఉన్నా.. నిలదొక్కుకున్న బ్యాటర్లు శాంసన్, హెట్‌మయర్ క్రీజులో ఉండడంతో రాజస్థాన్ రేసులో నిలిచింది. కానీ శాంసన్‌ను ప్రసిద్ధ్ ఔట్ చేయడంతో గుజరాత్ పట్టుబిగించింది. శుభమ్ దూబె (1)ను రషీద్ ఖాన్ వెంటనే వెనక్కి పంపాడు. రాజస్థాన్ సాధించాల్సిన రన్‌రేట్ బాగా పెరిగిపోయింది. ఆఖరి అయిదు ఓవర్లలో 79 పరుగులు చేయాల్సిన పరిస్థితి. చాలా కష్టమే అయినా హెట్‌మయర్ క్రీజులో ఉండడంతో ఆ జట్టులో ఏదో చిన్న ఆశ. కానీ 16వ ఓవర్లో అతడితో పాటు ఆర్చర్‌ను ఔట్ చేసిన ప్రసిద్ధ్, మ్యాచ్‌ను పూర్తిగా గుజరాత్ చేతుల్లోకి తెచ్చాడు. ఆ తర్వాత ఆ జట్టు గెలుపు లాంఛనమే.

సుదర్శన్ మళ్లీ..: సూపర్ ఫామ్‌లో ఉన్న ఓపెనర్ సుదర్శన్ మరోసారి సత్తా చాటాడు. అతడు ఇన్నింగ్స్‌కు వెన్నెముకలా నిలవడంతో అంతకుముందు గుజరాత్ భారీ స్కోరు సాధించింది. అద్భుతమైన టైమింగ్‌తో షాట్లు ఆడిన సుదర్శన్.. విలువైన భాగస్వామ్యాలతో తన జట్టును బలమైన స్థితిలో నిలిపాడు. అతడు బట్లర్ (36బీ 25 బంతుల్లో 5ఐ4)తో రెండో వికెట్‌కు 80, షారుఖ్ ఖాన్ (36బీ 20 బంతుల్లో 4ఐ4, 2ఐ6)తో మూడో వికెట్‌కు 62 పరుగులు జోడించాడు. సీజన్‌లో మూడో అర్ధశతకాన్ని నమోదు చేశాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్.. రెండో ఓవర్లోనే ఓపెనర్ గిల్ (2) వికెట్‌ను కోల్పోయింది. ఓ ఇన్‌స్వింగింగ్ డెలివరీతో ఆర్చర్ అతణ్ని బౌల్డ్ చేశాడు. కానీ చక్కగా బ్యాటింగ్ చేసిన సుదర్శన్.. రాజస్థాన్‌కు తమ జట్టుపై ఒత్తిడి పెంచే అవకాశమివ్వలేదు. తొలి 11 బంతుల్లో 11 పరుగులే చేసినా.. క్రమంగా బ్యాట్ ఝుళిపించాడు. బట్లర్‌తో కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ఫారూఖీ బౌలింగ్‌లో అప్పర్ కట్‌తో సుదర్శన్ సూపర్ సిక్స్ కొట్టాడు.



# నేను ఎప్పుడూ ధోనీ ఫ్యాన్‌నే: అంబటి రాయుడు

టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ఎంఎస్ ధోని (ని ప్రశంసిస్తూ చేసిన వ్యాఖ్యలపై పలు విమర్శలు వచ్చాయి. వాటిని అతడు ఖండించాడు. తాను ఎప్పటికీ ధోనీకి అభిమాని అని స్పష్టం చేశాడు. మంగళవారం ముల్లాన్‌పూర్‌లో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ (%జష్ట్రవఅఖుఅ ాబజూవతీ ఖఅఅస్త్రం%) ఓటమిపాలైంది. ఈ నేపథ్యంలో మ్యాచ్‌కు ముందు హిందీ కామెంట్రీలో రాయుడు చేసిన వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ధోనీని చేతిలో కత్తి పట్టుకున్న యుద్ధ వీరుడితో పోల్చిన తర్వాత కొంతమంది అభిమానులు అతని వ్యాఖ్యలు కాస్త అతిగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. కాగా రాయుడు ఆ విమర్శలకు సమాధానం ఇచ్చాడు.

మ్యాచ్‌లో భాగంగా ధోనీ బ్యాటుతో క్రీజులోకి వస్తున్నప్పుడు... 'ఐసా లగ్‌రహా హై తల్వార్ లేఖర్ ఆ రహేహై ధోనీ. బిల్‌కుల్ చలేగా తల్వార్ ఆజ్.. ధోనీ తల్వార్ చలేగా..' (ధోనీ ఖడ్గాన్ని పట్టుకుని వస్తున్నట్లు ఉంది. ఆ ఖడ్గం కచ్చితంగా ఫలితం సాధిస్తుంది. ధోనీ ఖడ్గం కచ్చితంగా విజయం సాధిస్తుంది) అని అంబటి రాయుడు, నవజ్యోత్ సింగ్ సిద్ధూ తో మైక్ పంచుకుంటూ ఈ వ్యాఖ్యలు చేశాడు. 'ధోనీ క్రికెట్ ఖేల్‌నే ఆయా హై గురూ. యుద్ధ్ లడ్‌నే నహీ!' (ధోనీ క్రికెట్ ఆడటానికి వచ్చాడు. యుద్ధంలో పాల్గొనడానికి కాదు) అని సిద్ధు ఎక్స్ ఖాతాలో అంబటి రాయుడును ఉద్దేశిస్తూ రాశాడు. పలువురు క్రికెట్ అభిమానులు కూడా అంబటి రాయుడును దుయ్యబట్టారు. ధోనీని మరీ ఎక్కువగా పొగిడేస్తున్నాడు అంటూ.. సోషల్ మీడియాలో అతణ్ని ట్రోల్ చేశారు.

'నేను తలా ఫ్యాన్‌ను. ఎప్పటికీ తలా ఫ్యాన్‌నే. ఎవరు ఏం అనుకున్నా.. ఏం చేసుకున్నా ఫర్వాలేదు. దాని వల్ల ఒక్క శాతం కూడా తేడా ఉండదు. కాబట్టి దయచేసి పెయిడ్ ప్రమోషన్లపై డబ్బు ఖర్చు చేయడం మానేసి, ఆ ధనాన్ని దాతృత్వం కోసం వెచ్చించండి. చాలా మంది పేదలు ప్రయోజనం పొందుతారు' అని అంబటి రాయుడు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టారు. మంగళవారం పంజాబ్‌కింగ్స్‌తో, చెన్నై సూపర్ కింగ్స్‌కు జరిగిన మ్యాచ్లో ధోనీ అయిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. ఆ సమయంలో చెన్నై విజయానికి 25 బంతుల్లో 69 పరుగులు కావాల్సిన పరిస్థితి. ఆ సమయంలో ధోనీ కేవలం 12 బంతుల్లోనే 27 పరుగులు చేశాడు. ఇందులో మూడు సిక్స్‌లు, ఒక ఫోర్ ఉన్నాయి. అయినప్పటికీ చెన్నై సూపర్ కింగ్స్ ఈ మ్యాచ్‌లో 18 పరుగులతో ఓడిపోయిన సంగతి తెలిసిందే.

# ఇన్‌స్టాలో కోహ్లి సర్‌ప్రైజ్.. ఆ వీడియోలన్నీ తొలగింపు..

టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి బయటే కాదు.. సోషల్ మీడియాలోనూ విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అతడి ఇన్‌స్టాగ్రామ్ ఖాతాకు 27.1 కోట్ల మంది, 'ఎక్స్' ఖాతాకు 6.7 కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. అందుకే టాప్ బ్రాండ్లన్నీ అతడితో ప్రచారం చేయించేందుకు పోటీపడుతుంటాయి. అలాంటి వీడియోలను కోహ్లి ( కూడా తన సోషల్ మీడియాలోనూ పోస్ట్ చేస్తుంటాడు. ఇప్పటివరకు తన ఫీడ్‌లో అలాంటి పోస్ట్‌లే ఎక్కువగా కన్పించేవి. అయితే, తాజాగా ఇన్‌స్టాలో అతడు అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చాడు. యాడ్ కంటెంట్‌ను 'పోస్ట్' ఫీడ్ నుంచి తొలగించాడు.



ఇందుకు గల కారణం ఏంటో తెలియదు గానీ.. ప్రస్తుతం అతడి ఇన్‌స్టా ఖాతా తెరవగానే వ్యక్తిగత అంశాలకు సంబంధించిన విషయాలే కన్పిస్తున్నాయి. క్రికెట్ విశేషాలు, జిమ్‌లో కసరత్తులు, భార్య అనుష్క శర్మ, కుటుంబంతో దిగిన ఫొటోలు, వీడియోలతో పాటు తన వ్యక్తిగత వ్యాపారాలకు సంబంధించిన పోస్టులు మాత్రమే దర్శనమిస్తున్నాయి.

అయితే, తాను ప్రచారకర్తగా వ్యవహరిస్తున్న యాడ్ వీడియోలను కోహ్లీ పూర్తిగా ఖాతా నుంచి తొలగించలేదు. వాటన్నింటినీ 'రీల్స్' సెక్షన్‌లోకి మార్చారు. ఇప్పుడా వీడియోలన్నీ రీల్స్‌లో కనబడుతున్నాయి. ఇందుకు గల కారణాన్ని కోహ్లీ టీమ్ ఇంకా వెల్లడించలేదు. అయితే, ఈ మార్పుపై అభిమానుల నుంచి భిన్న స్పందనలు వస్తున్నాయి. యాడ్స్ లేకపోవడం చాలా బాగుందని కొందరు చెబుతుండగా.. స్పాన్సర్స్ డీల్స్‌ను బ్రేక్ చేసుకున్నాడా? అని కొందరు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఇది నెట్టింట చర్చనీయాంశంగా మారింది.

ప్రస్తుతం ఐపీఎల్ మ్యాచ్‌ల్లో బిజీగా ఉన్న కోహ్లీ.. ఇటీవలే మరో భారీ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. టీ20 క్రికెట్‌లో 13,000 పరుగులు చేసిన తొలి భారత బ్యాటర్‌గా రికార్డుల్లోకెక్కాడు. ఐపీఎల్ 18 సీజన్‌లో భాగంగా ముంబయి ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరిగిన మ్యాచ్‌లో విరాట్ ఈ ఫీట్ సాధించాడు. 386 ఇన్నింగ్స్‌ల్లో కోహ్లీ 13,000 పరుగుల మైలురాయి అందుకున్నాడు. అతడి కంటే ముందు నలుగురు క్రికెటర్లు టీ20ల్లో 13 వేల రన్స్ పూర్తి చేశారు.

# షూటింగ్ ప్రపంచకప్.. విజయ్‌వీర్‌కు స్వర్ణం

బ్యూనస్‌ఎయిర్స్: షూటింగ్ ప్రపంచకప్‌లో భారత్‌కు నాలుగో స్వర్ణం దక్కింది. 25మీ ర్యాపిడ్ ఫైర్ పిస్టల్‌లో విజయ్‌వీర్ సిద్ధు పసిడి గెలుచుకున్నాడు. హోరాహోరీగా సాగిన ఫైనల్లో.. ఎనిమిది సిరీస్‌ల్లో విజయ్‌వీర్ 29 పాయింట్లు స్కోర్ చేశాడు. ఒక్క పాయింట్ తేడాతో రికార్డో మజట్టి (ఇటలీ)ని ఓడించాడు. ఏడో సిరీస్ వరకు విజయ్‌వీర్, మజట్టిలు ఇద్దరూ సమంగా ఉన్నారు. ఎనిమిదో సిరీస్‌లో మజట్టి మూడు పాయింట్లు సాధించగా.. విజయ్‌వీర్ నాలుగు పాయింట్లు స్కోర్ చేసి విజేతగా నిలిచాడు. విజయ్‌వీర్‌కు ఇదే తొలి ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ స్వర్ణం. చైనాకు చెందిన యాంగ్ యుహావో (చైనా) కాంస్యం సొంతం చేసుకున్నాడు. గుర్‌ప్రీత్ సింగ్ 10వ స్థానంలో, అనీష్ భన్వాలా 13వ స్థానంలో నిలిచారు. టోర్నీలో భారత్ ఇప్పటివరకు ఆరు పతకాలు గెలుచుకుంది.





# స్టాక్ మార్కెట్‌పై పోస్ట్.. ట్రంప్‌పై ఇన్‌సైడర్ ట్రేడింగ్ ఆరోపణలు

భాగస్వామ్య దేశాలపై విధించిన సుంకాలను 90 రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (. మొదటినుంచీ వెనక్కి తగ్గేది లేదంటూ ప్రకటనలు చేసిన ఆయన.. ఒక్క చైనా మినహా మిగిలిన దేశాలకు తాత్కాలిక ఊరట కల్పించారు. ఈ నేపథ్యంలో అమెరికా స్టాక్ మార్కెట్లు దూసుకెళ్లాయి. అయితే, సుంకాల మినహాయింపు ప్రకటన కంటే ముందు ట్రంప్ సామాజిక మాధ్యమాల్లో పెట్టిన పోస్టు.. వివాదానికి కారణమైంది. ఆయన ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడ్డారంటూ డెమోక్రట్లు ఆరోపిస్తున్నారు.

వివిధ దేశాలపై సుంకాల వాయిదా ప్రకటనకు ముందు ఉదయం డొనాల్డ్ ట్రంప్ ట్రూత్ సోషల్‌లో అధికారిక హ్యాండిల్ నుంచి కొన్ని పోస్టులు పెట్టారు. "బి కూల్: అంతా సక్రమంగా జరుగుతుంది. అమెరికా ఇంతకుముందుతో పోలిస్తే మరింత మెరుగుగ్గా రాణిస్తుంది" అని తొలుత ఓ పోస్ట్ పెట్టారు. కాసేపటి తర్వాత "కొనుగోలు చేయడానికి ఇదే సరైన సమయం" అంటూ మరో పోస్ట్ పెట్టారు. చివర్లో %ణజీ% అని జోడించారు. డొనాల్డ్ ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ కార్పొరేషన్‌ను డీజేటీగా వ్యవహరిస్తారు.

అక్కడికి కొన్ని గంటల తర్వాత సుంకాలపై డొనాల్డ్ ట్రంప్ తన నిర్ణయం వెలువరించారు. ఈనేపథ్యంలో అమెరికా టెక్ సూచీ అయిన నాస్‌డాక్ 12 శాతం మేర రాణించింది. ఎస్అండ్‌పీ 500 సూచీ 9.5 శాతం, డోజోన్స్ 8 శాతం మేర లాభపడ్డాయి. డొనాల్డ్ ట్రంప్‌నకు చెందిన మీడియా కంపెనీ షేర్లు భారీగా పెరిగి 22.67 శాతం మేర లాభాల్లో ముగిశాయి. ఈ కంపెనీలో ట్రంప్‌నకు 53 శాతం మేర వాటా ఉంది. దీంతో ఆయన వ్యక్తిగత సంపద 415 మిలియన్ డాలర్ల మేరకు పెరిగింది. ఈ మీడియా సంస్థను ట్రంప్ కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ నిర్వహిస్తున్నారు. ట్రంప్ ఈ పిలుపునివ్వడం.. కొన్ని గంటల తర్వాత టారిఫ్‌లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించడం.. ఆపై అమెరికా స్టాక్ మార్కెట్లు రాణించడం గమనార్హం.

ఇన్‌సైడర్ ట్రేడింగ్ అంటున్న డెమోక్రట్లు

ఈ నాటకీయ పరిణామాలపై డెమోక్రట్ సెనేటర్ ఆడమ్ స్కిఫ్ తొలుత దీనిపై గళమెత్తారు. ట్రంప్ ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడ్డారని లేదా మార్కెట్ అవతవకలకు పాల్పడ్డారంటూ ఆరోపించారు. దీనిపై విచారణ జరిపించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఇదంతా చేస్తున్నారంటూ వర్జీనియాకు చెందిన మరో సెనేటర్ టిమ్ కైన్ ఆరోపించారు. మరికొందరు డెమోక్రట్లు సైతం ఇదేతరహా అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈనేపథ్యంలో ట్రంప్ పోస్ట్‌ను కామర్స్ సెక్రటరీ హొవర్డ్ లుట్నిక్ సమర్థించారు. అమెరికా గొప్ప దేశం అని చెప్పడం ఆయన ఉద్దేశమని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడిగా దేశ ఆర్థికవ్యవస్థపై, మార్కెట్లపై నమ్మకాన్ని పాదుకొల్పే బాధ్యత ఆయనపై ఉందంటూ వైట్‌హౌస్ అధికార ప్రతినిధి కుష్ దేశాయ్ కూడా అధ్యక్షుడి చర్యను సమర్థించారు. మొత్తానికి ట్రంప్ పోస్ట్‌తో మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టినవారు మాత్రం భారీగా లాభపడ్డారని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి.

# ఆనందమానందమాయె



వృద్ధి-ద్రవ్యోల్బణ లక్ష్యాల కోసం ప్రభుత్వం బడ్జెట్‌లో పలు చర్యలు ప్రకటించింది. ఈ ఏడాదిలో 2 సార్లు రేట్ల కోతను మేం విధించాం. భవిష్యత్తులో రేట్ల కోత ఉంటుందా, ఉండదా అనేది చెప్పడానికి నేనేమీ మహాభారతంలో సంజయుడిని కాదు. కేవలం సంజయ్ మల్హోత్రాను. టారిఫ్ యుద్ధ ప్రభావం మన ఆర్థిక వ్యవస్థ పైనా ఉంటుంది.

ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తాజా సమీక్షలోనూ రెపోరేటును 0.25% తగ్గించింది. గత ఫిబ్రవరిలోనూ 0.25% కోత విధించిన సంగతి విదితమే. తాజా కోతతో రెపోరేటు 6.25% నుంచి 6 శాతానికి పరిమితమైంది. అమెరికా టారిఫ్‌ల వల్ల ఆర్థిక వ్యవస్థపై పడుతున్న ఒత్తిడిని అధిగమించేందుకు, మరిన్ని వడ్డీ రేట్ల కోతలు ఉంటాయనే సంకేతాలు ఇచ్చింది. సోమవారం నుంచి జరుగుతున్న ఆర్‌బీఐ పరపతి విధాన కమిటీ (ఎమ్‌పీసీ) సమావేశ నిర్ణయాలను గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. కమిటీలోని ఆరుగురు సభ్యులూ ఏకగ్రీవంగా 0.25% మేర రేట్ల కోతకు ఓటు వేశారు. ఆర్‌బీఐ తన విధాన ధోరణికి 'తటస్థం' నుంచి 'సర్దుబాటు' ధోరణికి మార్చింది. దీని అర్థం వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచడం లేదా కోతలు వేస్తామనే. 2020 మే తర్వాత వడ్డీరేట్లు తగ్గించడం ఈ ఏడాదిలోనే కావడం గమనార్హం.

వృద్ధి రేటు, ద్రవ్యోల్బణ అంచనాల తగ్గింపు

ప్రస్తుత ఆర్థిక సంవత్సర (2025-26) వృద్ధి రేటు అంచనాను 6.7% నుంచి 6.5 శాతానికి ఆర్‌బీఐ సవరించింది. ద్రవ్యోల్బణ అంచనాను 4.2% నుంచి 4 శాతానికి తగ్గించింది. ద్రవ్యోల్బణ లక్ష్యం శ్రేణిని 2-6% వద్ద కొనసాగించింది. 2024-25లోనూ జీడీపీ వృద్ధి 6.5 శాతమే. కొవిడ్ పరిణామాల అనంతరం ఇదే తక్కువ కావడం గమనార్హం. అమెరికా టారిఫ్‌ల కారణంగా భారత జీడీపీ వృద్ధి 20-40 బేసిస్ పాయింట్ల మేర తగ్గొచ్చని కొంత మంది విశ్లేషకులు అంచనా వేశారు. ఆర్‌బీఐ కూడా అలానే పేర్కొంది.

రూపాయి విషయంలో మనం మేలే: 'రూపాయి-డాలరు మారకపు విలువ విషయంలో ఎటువంటి లక్ష్యాన్ని, శ్రేణిని ఆర్‌బీఐ పెట్టుకోలేదు. మారకపు విలువలో అధిక ఊగిసలాటలు కనిపిస్తేనే ఫారెక్స్ మార్కెట్‌లో జోక్యం చేసుకుంటామ'ని మల్హోత్రా పేర్కొన్నారు. ఇతర దేశాల కరెన్సీలతో పోలిస్తే మన రూపాయి మెరుగ్గా ఉందన్నారు.

టారిఫ్‌ల వల్ల ఇబ్బందే: 'టారిఫ్‌ల వల్ల అన్ని ఆర్థిక వ్యవస్థలపై నీలినీడలు కమ్ముకున్నాయి. అంతర్జాతీయ వృద్ధి, ద్రవ్యోల్బణానికి ఇవి ఇబ్బందిగా మారనున్నాయ'ని మల్హోత్రా పేర్కొన్నారు. మన వస్తువుల ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడినా, సేవల ఎగుమతులు బలంగానే కొనసాగుతాయని అభిప్రాయపడ్డారు.

వృద్ధిపైనే దృష్టి

గవర్నరుగా తన తొలి విధాన సమావేశంలోనే మల్హోత్రా, రేట్ల కోతకు ఉపక్రమించడంతో పాటు గత రెండు నెలల్లో 80 బిలియన్ డాలర్లను బ్యాంకింగ్ వ్యవస్థలోకి చొప్పించారు. తక్కువ వడ్డీ రేట్ల వల్ల వ్యాపారులు, వినియోగదార్లకు ఊరట కలగడంతో పాటు రుణ గిరాకీ, పెట్టుబడులు, ఉద్యోగ సృష్టికి ఊతం లభిస్తుంది.

మరిన్ని రేట్ల కోత అవసరం: విశ్లేషకులు

అంతర్జాతీయ పరిస్థితుల వల్ల మన దేశమూ మందగమనం పాలయ్యే అవకాశం ఉంది. వృద్ధికి ఊతమిచ్చేలా మరిన్ని రేట్ల కోతలు అవసరం. ఈ ఏడాదిలో మరో 75-100 బేసిస్ పాయింట్ల మేర రేట్ల కోతలుంటాయని భావిస్తున్నామని కోటక్ మహీంద్రా బ్యాంక్ ముఖ్య ఆర్థికవేత్త ఉపాసన భరద్వాజ్ పేర్కొన్నారు. డీబీఎస్ బ్యాంక్ ఈడీ రాధికా రావు మాట్లాడుతూ, అనిశ్చితుల మధ్య దేశీయ ఆర్థిక మార్కెట్లు స్థిరంగా ఉండాలంటే ఈ ఏడాది మరో 50 బేసిస్ పాయింట్ల కోత అవసరమన్నారు.

యూపీఐ చెల్లింపు పరిమితి పెంచుకోవచ్చు

యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) పద్ధతిలో వ్యక్తుల నుంచి వ్యాపారులకు (పీ2ఎమ్) జరిపే లావాదేవీ పరిమితిని పెంచుకోవడానికి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ)కు రిజర్వ్ బ్యాంక్ అనుమతినిచ్చింది. ప్రస్తుతం పీ2పీ, పీ2ఎమ్‌లో లావాదేవీలకు రూ.లక్ష పరిమితి ఉంది. ప్రత్యేక కేసుల్లో పీ2ఎమ్ చెల్లింపు పరిమితి కొందరికి రూ.2 లక్షలు, మరికొందరికి రూ.5 లక్షలుగా ఉంది. 'కొత్త వినియోగ అవసరాలను బట్టి, బ్యాంకులతో చర్చించి ఎన్‌పీసీఐ ఈ పరిమితులను పెంచుకోవచ్చ'ని ఆర్‌బీఐ గవర్నర్ తెలిపారు. ఎన్‌పీసీఐ పరిమితులతో సంబంధం లేకుండా, బ్యాంకులూ తమ అంతర్గత పరిమితులను నిర్ణయించుకోవచ్చని స్పష్టం చేశారు. వ్యక్తి నుంచి వ్యక్తికి మాత్రం రూ.లక్ష పరిమితి కొనసాగుతుందన్నారు.

వాహన, స్థిరాస్తి రంగానికి సానుకూలం

వడ్డీరేట్లు తగ్గితే, నెలవారీ వాయిదా (ఈఎమ్ఐ) దిగివచ్చి.. ఎక్కువ మంది వాహనాలను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతారని భారతీయ వాహన తయారీదార్ల సంఘం (సియామ్) పేర్కొంది. ప్రారంభ, మధ్య స్థాయి వాహనాల కొనుగోళ్లు పెరగొచ్చని అంచనా వేసింది.

రూ. కోటి లోపు ధర ఉండే గృహాల విక్రయాలు పెరుగుతాయని క్రెడాయ్, నరెడ్కో వంటి స్థిరాస్తి సంఘాలు అంచనా వేశాయి.

# తగ్గిన టీసీఎస్ లాభం.. ఒక్కో షేరుపై రూ.30 డివిడెండ్




టాటా గ్రూపునకు చెందిన ప్రముఖ ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. 2024-25 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికానికి (జనవరి-మార్చి) గానూ కంపెనీ రూ.12,224 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గతేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే 2 శాతం తగ్గింది. విశ్లేషకుల అంచనాలను అందుకోవడంలో విఫలమైంది.

ఇక ఆదాయం చూస్తే నాలుగో త్రైమాసికంలో రూ.64,479 కోట్లుగా నమోదైంది. గతేడాది రూ.61,237 కోట్లతో పోలిస్తే ఈ మొత్తం 5.3 శాతం మేర పెరిగింది. పూర్తి ఆర్థిక సంవత్సరానికి గానూ టీసీఎస్ రూ.48,553 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. అంతకుముందు ఏడాది కాలంతో పోలిస్తే 5.76 శాతం మేర పెరిగింది. ఆదాయం 5.99 శాతం వృద్ధితో రూ.2,55,324 కోట్లకు పెరిగింది.

ఒక రూపాయి ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుకు రూ.30 చొప్పున తుది డివిడెండ్‌ను చెల్లించేందుకు కంపెనీ నిర్ణయించింది. కంపెనీ వార్షిక సాధారణ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు.

వరుసగా రెండో త్రైమాసికంలోనూ మెరుగైన ఆర్డర్ బుక్ సాధించామని కంపెనీ సీఈఓ కృతివాసన్ పేర్కొన్నారు. వార్షిక ఆదాయం 30 బిలియన్ డాలర్లను దాటడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు.

చివరి త్రైమాసికంలో కొత్తగా 625 మందిని మాత్రమే చేర్చుకున్నట్లు కంపెనీ చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ మిలింద్ లక్కడ్ పేర్కొన్నారు. పూర్తి సంవత్సరానికి 6433 మందిని చేర్చుకోవడంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 6.07 లక్షలకు చేరిందన్నారు.

# పసిడి రుణాలకు ఆర్బీఐ ముసాయిదా మార్గదర్శకాలు ఇవే..

పసిడిని తనఖా పెట్టుకుని ఇచ్చే రుణ విలువ, ఆ పసిడి విలువలో 75% కంటే అధికంగా ఉండరాదు. బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు (ఎన్‌బీఎఫ్‌సీ) మంజూరు చేసే అన్ని పసిడి రుణాలకు ఇది వర్తిస్తుంది. ఏ అవసరం కోసం మంజూరు చేస్తున్నామనే దానితో సంబంధం ఉండదు.

బులెట్ రీపేమెంట్ రుణాల (రుణ చెల్లింపు గడువు సమయంలో, అసలును బకాయిగా ఉంచే రుణాలు) విషయంలో.. ఈ రుణ-విలువ నిష్పత్తిని మెచ్యూరిటీ సమయంలో రుణస్వీకర్త చెల్లించే మొత్తం విలువతోనే లెక్కించాలి. ఆర్థిక సంస్థ మంజూరు చేసే రుణంతో లెక్కించరాదు. ఈ రుణాల విషయంలో గరిష్ఠ పరిమితి రూ. 5 లక్షలుగా ఉంటుంది.

ఈ మార్గదర్శకాలు వెండి ఆభరణాలు, నాణేలపై ఇచ్చే రుణాలకూ వర్తిస్తాయి.

'హామీగా పెట్టిన ఆభరణం ఎవరిది' అనే విషయంలో అనుమానాలుంటే రుణం ఇవ్వకూడదు.

కఠినతరం చేయడం లేదు: పసిడి రుణాలను కఠినతరం చేయడం లేదని.. కేవలం హేతుబద్ధీకరిస్తున్నామని ఆర్‌బీఐ గవర్నర్ మల్హోత్రా పేర్కొన్నారు. మే 12లోగా వీటిపై సూచనలు ఇవ్వొచ్చని.. తదుపరి తుది మార్గదర్శకాలను జారీ చేస్తామన్నారు.

# ఎయిర్‌బస్ హెచ్130 హెలికాప్టర్ల ఫ్యూజ్‌లేజ్ తయారీ: మహీంద్రా ఏరోస్ట్రక్చర్స్

దిల్లీ: ఒకే ఇంజిన్ ఉండే ఎయిర్‌బస్ హెచ్130 హెలికాప్టర్ల కోసం ఫ్యూజ్‌లేజ్‌ను మహీంద్రా ఏరోస్ట్రక్చర్స్ మన దేశంలో ఉత్పత్తి చేయనుంది. కర్ణాటకలోని కోలార్‌లో ఉన్న మహీంద్రా ఏరోస్ట్రక్చర్స్ తయారీ కేంద్రంలో ఈ ఫ్యూజ్‌లేజ్‌లను ఉత్పత్తి చేయనున్నారు. ఏటా 60-70 వరకు హెచ్130 ఫ్యూజ్‌లేజ్‌లను ఉత్పత్తి చేయాలని మహీంద్రా భావిస్తోంది. ఒప్పందంలో భాగంగా హెచ్130 హెలికాప్టర్ ప్రధాన ఫ్యూజ్‌లేజ్‌ను ఉత్పత్తి చేసి, ఐరోపాలోని ఎయిర్‌బస్ హెలికాప్టర్ తయారీకేంద్రాలకు ఎగుమతి చేయనుంది. 2027 మార్చిలో మొదటి యూనిట్ డెలివరీ అయ్యే అవకాశం ఉంది. ఈ కాంట్రాక్టుకు సంబంధించి ఆర్థిక వివరాలను కంపెనీ వెల్లడించలేదు. ప్రస్తుతం ప్రపంచంలో ప్రాచుర్యం పొందిన హెలికాప్టర్లలో 8 సీట్లు కలిగిన హెచ్130 ఒకటి. రవాణా, పర్యాటకం, వైద్యం, నిఘా, ప్రైవేట్ విమానయాన కార్యకలాపాలకు ఈ హెలికాప్టర్లను వినియోగిస్తున్నారు.

భారత్‌లో పెట్టుబడులను కొనసాగిస్తామని ఎయిర్‌బస్ ఎండియా అధ్యక్షుడు, దక్షిణాసియా ప్రాంత ఎండీ రెమీ మైలార్డ్ తెలిపారు. ఏడాదికి 2 బిలియన్ డాలర్ల (సుమారు రూ.17,200 కోట్ల) విలువైన విడిభాగాలు, సేవలను భారత్ నుంచి పొందాలనే లక్ష్యాన్ని 2030లోగా సాధిస్తామని పేర్కొన్నారు. 2024లో ఈ విలువ 1.4 బి.డాలర్లుగా ఉంది.

అంతర్జాతీయ విమానయాన కేంద్రంగా భారత్ అవతరించనుందని కేంద్ర



విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ప్రపంచంలోనే అత్యంత విలువైన రెండో విమానయాన సంస్థ ఇండిగో

దిల్లీ: మార్కెట్ విలువ పరంగా ప్రపంచంలోనే అగ్రగామి విమానయాన సంస్థగా, దేశీయ విమానయాన సంస్థ ఇండిగో కొద్దిసేపు నిలిచింది. ఇండిగో బ్రాండ్‌పై విమాన కార్యకలాపాలు సాగించే ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ షేరు ధర బుధవారం మధ్యాహ్నం రూ.5,265కు చేరడంతో, సంస్థ మార్కెట్ విలువ 23.24 బిలియన్ డాలర్ల (సుమారు రూ.2,01,514కోట్ల)కు చేరింది.

ఆ సమయంలో అమెరికా విమానయాన సంస్థ డెల్టా మార్కెట్ విలువ 23.18 బి.డాలర్లు (సుమారు రూ.2,00,994 కోట్లు)గా ఉంది. ఫలితంగా ఇండిగో మార్కెట్ విలువ పరంగా అగ్రస్థానం సాధించింది. అయితే ట్రేడింగ్ ముగిసే సమయానికి ఇండిగో షేరు రూ.5194కు తగ్గడంతో, మార్కెట్ విలువ మళ్లీ 23.16 బి.డాలర్ల (సుమారు రూ.2,00,698 కోట్ల)కు తగ్గింది. ఫలితంగా ప్రపంచ విమానయాన సంస్థల్లో మార్కెట్ విలువ పరంగా రెండో స్థానంలో నిలిచింది. ప్రపంచ అగ్రగామి 10 విమానయాన సంస్థల్లో స్థానం సంపాదించుకున్న ఏకైక భారతీయ కంపెనీ ఇండిగోనే.

# స్టార్ హీరో సినిమా.. రిలీజైనట్లు కూడా తెలియదు: గౌతమ్ మేనన్ అసహనం



: మలయాళ అగ్ర నటుల్లో ఒకరైన మమ్ముట్టి గో ప్రముఖ దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మేనన్ ( రూపొందించిన చిత్రం 'డొమినిక్ అండ్ ది లేడీస్ పర్స్' (. మిస్టరీ కామెడీ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం జనవరి నెలలో విడుదలైంది. తాజాగా ఈ చిత్రాన్ని ఉద్దేశించి గౌతమ్ మేనన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఆ సినిమాకు సంబంధించిన ఒక విషయంలో ఆయన ఒకింత అసహనం వ్యక్తంచేశారు. తమ సినిమా విడుదలైందనే విషయం కూడా చాలామందికి తెలియదన్నారు. అది తనని బాధించిందన్నారు.

"విభిన్నమైన కాన్సెప్ట్‌తో 'డొమినిక్ అండ్ ది లేడీస్ పర్స్' రూపొందించాం. చూసిన వాళ్లకు మా సినిమా నచ్చింది. అయితే మా చిత్రాన్ని మేము సరిగ్గా ప్రమోట్ చేయలేదనే భావన నాకు ఉంది. ఎందుకంటే, మా సినిమా విడుదలైన విషయం కూడా చాలామందికి తెలియదు. 'మమ్ముట్టితో సినిమా చేస్తున్నారు కదా అది ఎప్పుడు రిలీజ్ కానుంది?' అని ఇప్పటికీ నన్ను అడుగుతున్నవాళ్లు ఉన్నారు. బయట రాష్ట్రాల వారు అడిగితే ఫర్వాలేదు కానీ, కేరళలోని వారికి కూడా మా సినిమా వచ్చిందనే విషయం తెలియకపోవడం గమనార్హం. ఇటీవల నేను కేరళలోని ఓ ప్రాంతానికి వెళ్లా. అక్కడ కొంతమంది 'డొమినిక్' రిలీజ్ ఎప్పుడు అని అడిగారు. వారి మాటలకు నాకెంతో చిరాకు వచ్చింది" అని గౌతమ్ మేనన్ తెలిపారు.

అనంతరం ఆయన, మమ్ముట్టితో కలిసి నటించిన 'బజూక' గురించి మాట్లాడారు. ఈ సినిమా కథ చాలా విభిన్నంగా ఉంటుందని.. కథలో ఎన్నో ట్విస్టులు ఉంటాయని చెప్పారు. డీనో డెన్నిస్ దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్ థ్రిల్లర్ మూవీలో తన రోల్ చాలా ప్రత్యేకంగా ఉంటుందని గౌతమ్ మేనన్ వెల్లడించారు. ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నన్ను అందరూ అడిగే ప్రశ్న ఇదే: దీపికా పదుకొణె



బెంగళూరు, ముంబయిలలో ఏది ముఖ్యమో చెప్పమంటే చాలా కష్టమన్నారు నటి దీపికా పదుకొణె . ఈ ప్రశ్నకు తాను ఎప్పటికీ సమాధానమివ్వలేనని చెప్పారు. తాజాగా తన ఇన్‌స్టాలో ఓ సరదా వీడియో పంచుకున్నారు. అందులో ఈ రెండు నగరాల గురించి మాట్లాడారు.


"నా చిన్నతనమంతా బెంగళూరులోనే గడిచింది. నేను దాన్ని మిస్ అవుతున్నాను. అక్కడకు వెళ్లినప్పుడల్లా నా ఇంటికి వెళ్లినట్లు అనిపిస్తుంటుంది. నా జీవితంలో ఎక్కువ భాగం అక్కడే గడిపాను. నా స్నేహితులంతా ఆ ఊర్లోనే ఉంటారు. నా స్కూల్, కాలేజీ అన్ని బెంగళూరులోనే ఉన్నాయి. అందుకే అక్కడకు వెళ్లగానే అప్పటి రోజులు గుర్తుకు వస్తాయి. ఇక ముంబయి నాకు వృత్తిపరంగా జీవితాన్నిచ్చింది. ప్రస్తుతం ఇక్కడ నివసిస్తున్నా. అందుకే ఈ రెండు నగరాలు నాకు ఎప్పటికీ ప్రత్యేకమే. రెండింటిలో ఏది ఇష్టమో చెప్పమంటే చెప్పలేను. నా జీవితాన్ని ఈ రెండు నగరాలు ప్రభావితం చేశాయి" అని చెప్పారు. ఈ వీడియోకు 'తరచుగా అడిగే ప్రశ్న' అనే క్యాప్షన్‌ను దీపికా జోడించారు.

సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం దీపికా అప్‌కమింగ్ మూవీకి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. షారుక్ కుమార్తె సుహానా నటిస్తోన్న 'కింగ్'లో దీపికా నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాలో సుహానాకు తల్లిగా దీపికను ఎంపిక చేసినట్లు సమాచారం. ప్రతీకార నేపథ్యంలో తీర్చిదిద్దుతున్న ఈ చిత్రంలో నటించడానికి ఆమె కూడా చాలా ఉత్సాహంగా ఉన్నారని.. ప్రస్తుతం ఈ విషయంపై ఆమెతో చిత్రబృందం చర్చలు జరుపుతోందని బాలీవుడ్‌లో కథనాలు వస్తున్నాయి.

గమనిక: ఈనాడు.నెట్‌లో కనిపించే వ్యాపార ప్రకటనలు వివిధ దేశాల్లోని వ్యాపారస్తులు, సంస్థల నుంచి వస్తాయి. కొన్ని ప్రకటనలు పాఠకుల అభిరుచిననుసరించి కృత్రిమ మేధస్సుతో పంపబడతాయి. పాఠకులు తగిన జాగ్రత్త వహించి, ఉత్పత్తులు లేదా సేవల గురించి సముచిత విచారణ చేసి కొనుగోలు చేయాలి. ఆయా ఉత్పత్తులు / సేవల నాణ్యత లేదా లోపాలకు ఈనాడు యాజమాన్యం బాధ్యత వహించదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకి తావు లేదు.

# షారుక్ ఖాన్ గొడవలు.. 32 ఏళ్ల తర్వాత గతం గతః అంటోన్న నటుడు

బాలీవుడ్ స్టార్ హీరో షారుక్ ఖాన్ నటుడు సన్నీదేవోల్‌కలిసి యాక్ట్ చేసిన చిత్రం



'డర్'. ఈ సినిమా చిత్రీకరణ సమయంలోనే షారుక్ - సన్నీదేవోల్ మధ్య మనస్పర్థలు తలెత్తిన విషయం తెలిసిందే. ఆ సినిమా తర్వాత వీరిద్దరూ కలిసి వర్క్ చేసిన దాఖలాల్లేవు. ఈ నేపథ్యంలోనే సుమారు 32 ఏళ్ల తర్వాత తమ మధ్య నెలకొన్న వివాదం గురించి సన్నీ దేవోల్ స్పందించారు. జరిగిందేదో జరిగిపోయిందన్నారు. నాటి గొడవల గురించి ఇప్పుడు మాట్లాడుకోవడం వల్ల ఏం లాభం లేదన్నారు.

''డర్' సినిమా సమయంలో ఏదైతే జరిగిందో అందుకు నేను ఏమాత్రం బాధపడటం లేదు. జరిగిందేదో జరిగింది. అది గడిచిపోయిన కాలం. ఏది తప్పు, ఏది ఒప్పు అనేది ఆ తర్వాత అందరికీ అర్థమైంది. కాబట్టి, ఇప్పుడు మళ్లీ నాటి విషయాల గురించి మాట్లాడి ఉపయోగం లేదు. అలా, కాని పక్షంలో మనం జీవితంలో ముందుకు ఎలా సాగుతాం'' అని అన్నారు. తనకు ఎంతోమంది నటులతో మల్టీ స్టారర్ చిత్రాల్లో యాక్ట్ చేయాలని ఉందని.. అందులో షారుక్ పేరు కూడా ఉందన్నారు.

'డర్' చిత్రానికి యశ్ చోప్రా దర్శకత్వం వహించారు. సన్నీ దేవోల్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రంలో షారుక్ ఖాన్ కీలక పాత్రలో కనిపించారు. ఇందులో తన రోల్ కంటే షారుక్ ఖాన్ పాత్రనే ఎక్కువ హైలైట్ చేసేలా చూపించడంపై సన్నీదేవోల్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే చిత్రబృందంతో మనస్పర్థలు ఏర్పడ్డాయి. ఈ సినిమా విడుదలైన నాటి నుంచి షారుక్, సన్నీ దేవోల్ మధ్య మాటలు కరవయ్యాయి. ఇదే విషయంపై గతంలో సన్నీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇందులో యాక్ట్ చేసి తాను తప్పు చేశానన్నారు. అబద్ధాలతో తాను విసిగిపోయానన్నారు. వాళ్లు తన నమ్మకంపై దెబ్బ కొట్టారని.. మళ్లీ వారితో కలిసి వర్క్ చేయనని చెప్పడం అప్పట్లో చర్చనీయాంశమైంది.




# రివ్యూ: జాక్.. సిద్ధు, వైష్ణవిల యాక్షన్ కామెడీ ఫిల్మ్ ఎలా ఉంది?

చిత్రం: జాక్‌బీ నటీనటులు: సిద్ధు జొన్నలగడ్డ, వైష్ణవి చైతన్య, ప్రకాశ్‌రాజ్, నరేశ్, రాజేశ్ ఖట్టర్, బ్రహ్మాజీ, వీటీవీ గణేశ్ తదితరులుబీ సంగీతం: అచ్చు రాజామణి, శ్యామ్ సీఎస్, సురేశ్ బొబ్బిలిబీ సినిమాటోగ్రఫీ: విజయ్ కె.చక్రవర్తిబీ ఎడిటింగ్: నవీన్ నూలిబీ నిర్మాత: బీవీఎస్ఎన్ ప్రసాద్‌బీ రచన, దర్శకత్వం: బొమ్మరిల్లు భాస్కర్‌బీ విడుదల: 10-04-2025

టిల్లు అంటే మనకు గుర్తొచ్చే పేరు సిద్ధు జొన్నలగడ్డ. జోష్‌కు మారుపేరైన ఆయన 'బొమ్మరిల్లు' భాస్కర్‌తో జట్టు కట్టి 'జాక్ - కొంచెం క్రాక్' అంటూ ఆశ్చర్యపరిచారు. 'బేబి' ఫేం వైష్ణవి చైతన్య కథానాయికగా నటించడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఫీల్‌గుడ్ మూవీలకు కేరాఫ్ అడ్రస్ అయిన 'బొమ్మరిల్లు' భాస్కర్ ఎలాంటి ప్రభావం చూపించారు?() సినిమా ఎలా ఉంది?

కథేంటంటే..

పాబ్లో నెరుడా అలియాస్ జాక్ (సిద్ధు జొన్నలగడ్డ) చురుకైన నేటితరం యువకుడు. జీవితంలో ఏం చేసినా అందులో ఫన్ ఉండాలనేది సిద్ధాంతం. ఫన్ లేకుండా చేసే పని నరకంతో సమానమని నమ్ముతుంటాడు. అతని తత్వం నచ్చకపోవడంతో చాలా ఇంటర్వ్యూల్లో తిరస్కరణకి గురవుతాడు. అయినా సరే తన తీరుని మార్చుకోని జాక్... దేశాన్ని రక్షించడంలో ముందుండే 'రా' విభాగంలో చేరాలని ఇంటర్వ్యూకి వెళతాడు. అందులో ఎంపిక కాకముందే ఆపరేషన్ బటర్ ఫ్లై పేరుతో ఓ మిషన్ మొదలుపెడతాడు. తనలాగే 'రా' విభాగంలో చేరాలనుకున్న ఐపీఎస్ అధికారి రంగనాథ్‌తో కలిసి పొంచి ఉన్న ఉగ్ర ముప్పుని పసిగట్టి, వాళ్లని పట్టుకునేందుకు రంగంలోకి దిగుతాడు. మరి ఉగ్రవాదుల పన్నాగాన్ని జాక్ తిప్పికొట్టాడా?'రా'లో అతనికి ఉద్యోగం వచ్చిందా లేదా? మరోవైపు జాక్ ఏం చేస్తున్నాడో తెలుసుకునేందుకు అతడిని వెంటాడిన అఫ్షాన్ బేగం (వైష్ణవి చైతన్య) ఎవరు? ఆపరేషన్ రెడ్ థండర్ పేరుతో సాగిన మరో మిషన్ కథేమిటి? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవాల్సిందే!

ఎలా ఉందంటే..

దేశానికి ముందుంటూ శత్రువుల కుట్రల నుంచి కంటికి రెప్పలా కాపాడేదే 'రా' (రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్) అంటూ ఆ విభాగం ఎంత కీలకమైందో ఈ సినిమాలో దర్శకుడు చెప్పాడు. అలాంటి కీలక విభాగం ఎంత పకడ్బందీగా పనిచేస్తుందో.. దేశభద్రత, ప్రతిష్టకి సంబంధించిన ఆ వ్యవహారాలు ఎంత సీరియస్‌గా సాగుతుంటాయో ఊహించుకోవచ్చు. అలాంటి నేపథ్యాన్ని 'ఫన్' కోణంలో ఆవిష్కరించాలని ఎవరైనా అనుకుంటారా? కానీ, ఆ అవసరం బలంగా పడినట్టుంది దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్‌కు. 'టిల్లు స్క్వేర్' తర్వాత సిద్ధు జొన్నలగడ్డ చేసిన చిత్రమిది. టిల్లులా ఫన్ పంచుతాడనే అంచనాలతో ప్రేక్షకులు వస్తే? ఆ అంచనాకి తగ్గట్టుగా హీరో అల్లరి చేయకపోతే ప్రేక్షకులు నిరుత్సాహపడతారేమోననే సందేహాలు బలంగా వెంటాడినట్టున్నాయి. అందుకే సన్నివేశాల్ని టిల్లు ఇమేజ్‌కు అనుగుణంగా మార్చేసి, 'రా' విభాగంలోకి తీసుకెళ్లి అల్లరి చేయించాడు.

ఎదురుగా ఉన్నది ఉగ్రవాదులైనా, రా అధికారులైనా ఇంకెవరైనా సరే ఓ ఆట ఆడుకుంటూ ఉంటాడు జాక్. ఐపీఎస్‌గా పనిచేస్తున్న రంగా దగ్గరికి వెళ్లి 'నువ్వూ, నేను రా ఏజెంట్స్, మనం ఓ మిషన్‌లో భాగంగా పనిచేస్తున్నామని తన చుట్టూ తిప్పుకొంటాడు హీరో. పోనీ, ఇంతా చేసి కడుపుబ్బా నవ్వించారా అంటే అదీ లేదు. అటు 'రా' విభాగంలో కనిపించే సీరియస్‌నెస్ లేక, ఇటు జాక్ చేసిన అల్లరి టిల్లు తరహాలో ఫన్ పంచలేక... సినిమా రెంటికీ చెడ్డ రేవడిలా తయారైంది. జోక్ కాదు ఫన్ అనే ఓ మాట ఈ సినిమాలో ఓ చోట వినిపిస్తుంది. కానీ, 'రా' నేపథ్యాన్ని, రా ఏజెంట్స్‌ని చూపించిన తీరు చూస్తే ఇదంతా ఓ పెద్ద జోక్ అనిపించక మానదు. హీరో పాత్ర, ఫిలాసఫీ విషయంలో మాత్రం బొమ్మరిల్లు భాస్కర్ మార్క్ కనిపిస్తుంది. హీరో నేపథ్యం, తను ప్రారంభించిన ఆపరేషన్ బటర్ ఫ్లై మిషన్, హీరోయిన్‌తో కలిసి చేసే సందడి తదితర సన్నివేశాలతో ప్రథమార్ధం పర్వాలేదనిపించినా, ద్వితీయార్ధంలో విషయమేమీ లేదు. నేపాల్‌కి మారిన కథ ఏ దశలోనూ ఆసక్తిని రేకెత్తించదు. చాలా వరకూ సన్నివేశాలు ఊహకు అందేలా సాగుతుంటాయి. పతాక సన్నివేశాలు తేలిపోయాయి.

ఎవరెలా చేశారంటే..

టిల్లు తరహాలోనే తెరపై హుషారుగా కనిపిస్తూ సందడి చేశాడు సిద్ధు జొన్నలగడ్డ. టిల్లు మార్క్ సంభాషణలు కూడా ఇందులో ఉంటాయి. అయితే తను చేసే ప్రతి సినిమాలోనూ టిల్లు కనిపించలేడనే విషయాన్ని ఆయన ఎంత త్వరగా గుర్తిస్తే అంత మేలని ఈ సినిమా చెప్పకనే చెబుతుంది.

వైష్ణవి చైతన్య అందంగా కనిపించింది. అంతకుమించి ఆమె పాత్రలో చెప్పుకోదగ్గ విషయమేమీ లేదు. హీరోయిన్ పాత్రలపై భాస్కర్ మార్క్ ప్రత్యేకంగా ఉంటుంది. కానీ, ఈ సినిమాలో ఆ ప్రభావమేమీ కనిపించదు.

రా అధికారి మనోజ్ పాత్రలో ప్రకాష్‌రాజ్ కనిపిస్తారు. ఆ పాత్రలో బలం లేదు. నరేష్, సుబ్బరాజు తదితరులు అలవాటైన పాత్రల్లోనే కనిపిస్తారు.

సాంకేతిక విభాగాల్లో కెమెరా పనితనం మెప్పిస్తుంది. నేపథ్య సంగీతం ఆకట్టుకుంటుంది. పాటలు పెద్దగా ప్రభావం చూపించవు. దర్శకుడు భాస్కర్ తన శైలిని పక్కనపెట్టి, హీరో ఇమేజ్‌కి లొంగి స్క్రిప్ట్ రాసుకుని కథ చెప్పినట్టు అనిపిస్తుంది. నిర్మాణం పర్వాలేదు.

బలాలుజి

ం సిద్ధు నటన

ం అక్కడక్కడా ఫన్

బలహీనతలుజి

- కథ, కథనం
- నాయకానాయికల మధ్య కెమిస్ట్రీ
- బలం లేని దర్శకత్వం

చివరిగా: జాక్... కొంచెం కాదు, చాలా క్రాక్

# డైలాగ్ లేకుండా చిరంజీవి సీన్.. ఆ మాటకు షాకైన అశ్వనీదత్

%హైదరాబాద్: చిరంజీవి కథానాయకుడిగా గుణశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్‌బస్టర్ మూవీ 'చూడాలని ఉంది' అశ్వనీదత్ నిర్మించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. ఇందులో చిరు-అంజల ఝవేరిల మధ్య వచ్చే రైల్వేస్టేషన్ లవ్ చాలా స్పెషల్‌గా ఉంటుంది. చిరు, అంజలిల మధ్య డైలాగ్స్ లేకుండా కేవలం హావభావాలతో ఆ సీన్‌ను తెరకెక్కించి అలరించారు గుణశేఖర్. ఓ ఇంటర్వ్యూలో భాగంగా ఆ సీన్ వెనుక ఉన్న ఆసక్తకర విషయాన్ని ఆయన పంచుకున్నారు.

"రైల్వేస్టేషన్‌లో ఆ లవ్ సీన్ దాదాపు పది నిమిషాలు ఉంటుంది. చిరంజీవిగారికి అసలు డైలాగ్‌లు ఉండవు. ఆయన స్టేషన్‌లో చైర్ మీద కూర్చొని అమ్మాయిని చూస్తూ ఉంటారు. చిరంజీవికి డైలాగ్ లేకుండా ఒక నిమిషం పాటు సన్నివేశం నడపటం మామూలు విషయం కాదు. అలాంటిది అంత సేపు షూట్ చేశాం. ఈ సన్నివేశం తీయడానికి నాంపల్లి, కాచిగూడ రైల్వేస్టేషన్లు కావాలని నేను అడిగా. నిర్మాత అశ్వనీదత్‌గారు షాకైపోయారు. ఎందుకంటే అప్పట్లో నాంపల్లి స్టేషన్ పెద్దది. అనేక రైళ్లు రాకపోకలు సాగిస్తుంటాయి. మూడు రోజులు చిరంజీవిగారిని పెట్టుకుని షూట్ చేయడం చాలా కష్టం. పైగా ఆయనతో షూటింగ్ అంటే రైల్వేశాఖ కూడా అనుమతి ఇవ్వదు. ఎందుకంటే ఇక్కడ షూటింగ్ జరుగుతుంటే ప్రయాణికులకు చాలా ఇబ్బంది. రైళ్లు ఆగిపోతాయి. సమయాలు మారిపోతాయి. అతి కష్టమ్మీద అనుమతి లభించింది. ఆ సినిమా షూటింగ్ జరుగుతుండగా చాలా మంది రైళ్లు ఎక్కకుండా స్టేషన్‌లోనే ఆగిపోయారు " అని గుణశేఖర్ చెప్పుకొచ్చారు.

# ఈ జీవనశైలి అలవాట్లతో దీర్ఘాయువు సొంతం..

ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు ఏప్రిల్ 7ను అంతర్జాతీయ ఆరోగ్య దినంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) పాటిస్తోంది. ఇక ప్రజలు దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించేందుకు ఇదే వేదికగా డబ్ల్యూహెచ్ఓ అవగాహనా కార్యక్రమాలను చేపడుతోంది. ప్రజలు దీర్ఘాయువుతో ఆరోగ్యంగా జీవించాలంటే జన్యుపరమైన కారణాలతో పాటు, పర్యావరణం, జీవనశైలి వంటి ఎన్నో అంశాలు ముడిపడిఉంటాయి.



మనిషి ఆయుప్రమాణాన్ని నిర్ధేశించడంలో జన్యువులు ప్రధాన పాత్ర పోషించినా జీవనశైలి అలవాట్లు కూడా ఆరోగ్యాన్ని, దీర్ఘాయువును ప్రభావితం చేస్తాయి. జీవనశైలి అలవాట్లలో మార్పులతో దీర్ఘాయువును ఎలా సొంతం చేసుకోవచ్చో పరిశీలిద్దాం..నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యకరమైన బరువును కొనసాగించడంతో పాటు గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. రోజూ వ్యాయామం చేయడం ద్వారా రక్త ప్రసరణ పెరగడంతో పాటు మధుమేహం, బీపీ వంటి అనారోగ్యాల ముప్పు తగ్గించుకోవచ్చు. ఇక వారానికి ఓ మోస్తరు తీవ్రతతో కూడిన వ్యాయామాన్ని 150 నిమిషాలు చేస్తే సరిపోతుంది.

ఇక వ్యాయామంతో పాటు ఆరోగ్యకర ఆహారం తీసుకోవడం కీలకం. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ఆరోగ్యకర కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్‌తో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి. ప్రాసెస్డ్ ఫుడ్, తీపి పదార్థాలు, తీపి పానీయాలకు దూరంగా ఉండటంతో పాటు సోడియం, ఫ్యాట్స్ తక్కువ తీసుకోవాలి. ఈ జీవనశైలిని పాటిస్తూనే రోజుకు 7 నుంచి 8 గంటల పాటు నిద్రపోవడం ముఖ్యం. ఇక ఆరోగ్యం, దీర్ఘాయువు కోసం ఈ జీవనశైలి అలవాట్లను అలవరచుకోవాలి..

# పచ్చి ఉల్లిపాయ తినడం మంచిదేనా..?

మన వంట గదిలో ఎప్పుడూ ఉండేది.. అన్ని కూరల్లో తప్పకుండా వేసుకునేది ఉల్లిపాయ. ఇవి కూరకు మంచి రుచిని అందిస్తాయి. గ్రేవీని పెంచడంలోనూ తోడ్పడుతుంది. అయితే రోజూ కర్రీలో వేసుకునే ఉల్లిపాయలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా పచ్చి ఉల్లిపాయలు తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం..



రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే లక్షణాలు ఉల్లిపాయల్లో మెండుగా ఉంటాయి. అలాగే ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచే రసాయనాలు కూడా ఉల్లిపాయలో పుష్కలంగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారికి పచ్చి ఉల్లిపాయ చాలా మేలు చేస్తుంది.

2. చర్మ ఆరోగ్యానికి

ఉల్లిపాయలోని యాంటీ ఆక్సిడెంట్లు వృద్ధాప్యాన్ని తగ్గిస్తాయి. అలాగే ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే హాని నుంచి రక్షిస్తాయి. పచ్చి ఉల్లిపాయలు తినడం వల్ల చర్మం మెరిసేలా ఆరోగ్యంగా మారుతుంది.

3. బరువు నియంత్రణ

ఉల్లిపాయలు తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ కలిగి ఉంటాయి. ఇది మీ కడపు ఎక్కువ సేపు నిండుగా ఉండేందుకు సహాయపడుతుంది. ఫలితంగా శరీర బరువు నియంత్రణలో ఉంచుతుంది.

4. ఎముకలకు బలం

ఉల్లిపాయలో ఉండే సల్ఫర్, క్వెర్సెటిన్ అనే పదార్థాలు ఎముకల ఆరోగ్యానికి తోడ్పడతాయి. బోలు లాంటి ఎముకల వ్యాధిలకు దూరంగా ఉంచుతాయి.

5. ఆక్సీకరణ ఒత్తిడి

యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్స్, పాలీఫెనాల్స్ పుష్కలంగా ఉండే ఉల్లిపాయలను పచ్చిగా తినడం వల్ల దీర్ఘకాలిక అనారోగ్యాల ప్రమాదాలు తగ్గుతాయి. ముఖ్యంగా శరీరం ఆక్సీకరణ ఒత్తిడితో పోరాడేందుకు ఉల్లిపాయలు చాలా సహాయపడతాయి.

6. గుండెకు మంచిది

ఉల్లిపాయలోని సల్ఫర్ రక్తపోటును, కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. ఫలితంగా గుండె జబ్బులు, హార్ట్ స్ట్రోక్ వంటివి దరి చేరకుండా ఉంటాయి.

7. జీర్ణవ్యవస్థ

ఫైబర్ అధికంగా ఉండే ఉల్లిపాయను పచ్చిగా తిన్నా.. వండుకుని తిన్నా సులభంగా అరుగుతుంది. ఇది మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. అలాగే దీంట్లోని ప్రీబయోటిక్స్ పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది.

8. క్యాన్సర్ నివారణ

ఉల్లిపాయలోని సల్ఫర్, యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాలు ఏర్పడకుండా చేస్తాయి. కొలొరెక్టల్, కడుపు కాన్సర్ వంటి ప్రాణాంతక క్యాన్సర్ ప్రమాదాలను తగ్గించే లక్షణాలు ఉల్లిపాయకు ఉన్నాయి.

# ఈ ఆహార పదార్థాలతో నిద్రలేమికి చెక్

మెరుగైన శారీరక, మానసిక ఆరోగ్యానికి కంటి నిండా కునుకు తీయడం ఎంతో అవసరం. నిద్రలేమితో పలు అనారోగ్య సమస్యలు వెంటాడతాయి. హార్మోన్లు సహా ఎన్నో అంశాలు నిద్రను ప్రభావితం చేస్తుంటాయి. నిద్ర లేమితో బాధపడేవారు మెలటోనిన్ సప్లిమెంట్స్ తీసుకుంటారు.


ఈ సప్లిమెంట్స్ సురక్షితమే అయినా కొందరిలో తలనొప్పి, కండ్లు తిరగడం, వికారం, మగత వంటి సైడ్ ఎఫెక్ట్స్ కనిపిస్తాయి. నిద్రలేమితో బాధపడేవారు సప్లిమెంట్స్ జోలికి వెళ్లకుండా మెలటోనిన్ అధికంగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా సమస్యను అధిగమించవచ్చు. ఇక నిద్రలేమికి చెక్ పెట్టేందుకు ప్రతిరోజూ ఆహారంలో ఎగ్స్‌ను భాగం చేసుకోవాలి.



ఎగ్స్‌లో ప్రొటీన్ సహా ఇరత సూక్ష్మపోషకాలు ఉంటాయి. ఇందులో మెలటోనిన్ అధికంగా ఉండటంతో నిద్రలేమిని నివారిస్తుంది. ఇక గుడ్లతో పాటు రోజూ పాలు తీసుకోవాలి. పాలలో క్యాల్షియంతో పాటు మెలటోనిన్ కూడా ఉండటంతో ఇన్‌సోమ్నియాను ఇది నివారిస్తుంది. ఇంకా కంటినిండా కునుకు తీసేందుకు ఈ ఆహార పదార్థాలను నిత్యం తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

# చిరుధాన్యాలు రోజూ తినొచ్చా?

అన్నం పూర్తిగా మానేసి మిల్లెట్ (చిరుధాన్యాలు) డైట్ పాటించడం మంచిదేనా. చిన్నప్పటి నుంచి మనకు అలవాటైన వరి అన్నాన్ని నెలల తరబడి వదిలిపెట్టడం వల్ల ఏవైనా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందా! మిల్లెట్ డైట్ తీసుకొనే వారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?



మనం పుట్టినప్పటి నుంచి వరి అన్నం తింటున్నాం. అలాంటిది షుగర్ అదుపులోకి రావాలనో, బరువు త్వరగా తగ్గాలనో ఉన్నట్టుండి దాన్ని పూర్తిగా మానేసి చిరుధాన్యాల మీద ఆధారపడటం మంచిది కాదు. ఇందులో ఉండే హై ఫైబర్ వల్ల జీర్ణవ్యవస్థ మీద ఒక్కసారిగా భారం పెరిగిపోతుంది. అందులోనూ ఈ ఆహారం కొందరికి పడొచ్చు. కొందరికి పడకపోవచ్చు. కాబట్టి మూడు పూటలా మిల్లెట్‌డైట్‌కి వెంటనే మారిపోకూడదు. నెమ్మదిగా దీన్ని అలవాటు చేసుకోవడం ముఖ్యం. ముందు ఒకసారి తీసుకునే ఆహారంలో దీన్ని చేర్చుకోవాలి. ఉదాహరణకు బ్రేక్‌ఫాస్ట్%ౕా% మిల్లెట్ ఇడ్లీ, దోశ, ఉప్మాలాంటివి వారంలో రెండు మూడుసార్లు తీసుకోవడం మొదలుపెట్టి కొద్ది రోజుల తర్వాత రోజూ తీసుకోవచ్చు. అందులోనూ దోశల్లాంటి వాటికి సగం బియ్యం సగం మిల్లెట్‌లు%ౕా% ఇలా ఉండేలా చూసుకోవాలి. అంటే మనం రోజూ తినేవాటితో వీటిని కలిపి తీసుకోవాలి.

మధ్యాహ్న భోజనం విషయానికి వస్తే.. రాగి ముద్ద, బియ్యంలో కొర్రలు లేదా ఇతర మిల్లెట్లు కలిపి అన్నంలా వండుకోవచ్చు. ఇలా అలవాటు చేసుకున్నాక, మొత్తంగా చిరుధాన్యాలు తినొచ్చు. అది కూడా మొదట్లో రోజు విడిచి రోజు తినాలి.

ఇలా అల్పాహారం, మధ్యాహ్న భోజనం అలవాటయ్యాక, రాత్రి కూడా మిల్లెట్లు తినడానికి ప్రయత్నించొచ్చు. చపాతీల్లాంటివి తినేవారు గోధుమ పిండి, మిల్లెట్ పిండి కలిపి చేసుకోవచ్చు. అలాగే మల్టీగ్రెయిన్ ఆటా%ౕా% అంటే రాగులు, కొర్రలు, జొన్నలు అన్నీ కలిపి పట్టించుకున్నవి తినొచ్చు. ఇలా అలవాటు అయ్యాక%ౕా% మన ఇష్టాన్ని బట్టి ఏవో ఒక రెండు మిల్లెట్‌లు రెగ్యులర్‌గా ఉండేలా చూసుకోవాలి. ఇలా నెమ్మదిగా మూడు పూటలా మిల్లెట్ డైట్ అలవాటు చేసుకోవచ్చు. అందులోనూ ఒక్కో రోజు ఒక్కో రకం చొప్పున%ౕా% కొర్రలు, రాగులు, జొన్నలు, సజ్జలు%ౕా% అన్ని రకాలూ తినగలిగితే మంచిది. వారంలో నాలుగు లేదా అయిదు రోజులు ఈ మిల్లెట్ డైట్ పాటిస్తున్నా సరే, మిగతా రెండు మూడు రోజులు చక్కగా మామూలు భోజనం చేయొచ్చు. అయితే చిరుధాన్యాలు సరిగ్గా ఉడకకపోతే అజీర్తి చేయడం, కడుపునొప్పి రావడంలాంటివి జరగొచ్చు. అందుకే రాత్రంతా నానబెట్టి వండుకోవాలి. లేదా పిండిపట్టకోవాలి. వీటిలో ఉండే గాయిట్రోజెన్‌లు అయోడిన్ శోషణను ఇబ్బంది పెడతాయి. అందుకే థైరాయిడ్ సమస్య ఉన్న వాళ్లు తప్పకుండా పోషకాహార నిపుణుల సలహా మీదే ఈ డైట్ పాటించాలి.

# ఆహారంలో తగినంత ఫైబర్ తీసుకోకుంటే ఏం జరుగుతుందంటే..?

శరీర ఆరోగ్యానికి తగినంతగా ఫైబర్‌తో కూడిన ఆహారం తీసుకోవడం కీలకం. జీర్ణక్రియ సాఫీగా సాగడం నుంచి కొలెస్ట్రాల్, బ్లడ్ షుగర్ లెవెల్స్ నియంత్రించడం వరకూ ఫైబర్ ఎన్నో శరీర ధర్మాలను చక్కబెడుతుంది. మలబద్ధకం నివారించి ప్రేవుల కదలికలను ప్రేరేపించి జీర్ణక్రియ సజావుగా సాగేలా చూస్తుంది.



ఫైబర్ అధికంగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవడంతో పాటు ఆరోగ్యకర జీవనశైలిని అనుసరిస్తే ఫైబర్ లోపాలను అధిగమించడంతో పాటు శరీర ఆరోగ్యం మెరుగుపరుచుకోవచ్చు. ఆరోగ్యానికి కీలకమైన ఫైబర్‌లో రెండు రకాలుంటాయి. నీటిలో కరిగే సాల్యుబుల్ ఫైబర్ రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్‌ను, బ్లడ్‌షుగర్ లెవెల్స్‌ను తగ్గిస్తుంది.

నీటిలో కరగని ఇన్‌సాల్యుబుల్ ఫైబర్ మలబద్ధకాన్ని నివారించి ప్రేవుల కదలికలను ప్రేరేపిస్తుంది. అయితే మనం ఫైబర్ తగినంతగా తీసుకోవడం లేదని పలు సంకేతాల ద్వారా పసిగట్టవచ్చు. మనం తీసుకునే ఆహార పదార్థాల్లో ఫైబర్ తగినంతగా తీసుకోవడం లేదని తెలిపే సంకేతాలను పరిశీలిస్తే..

## ఆటిజం.. అరువు తెచ్చుకుంటున్నం!

ఒకప్పుడు చందమామను చూపిస్తూ.. గోరుముద్దలు తినిపించేది అమ్మ! పిల్లాడు ఆరోగ్యంగా పెరిగేవాడు. ఇప్పుడు.. సెల్‌ఫోన్ చేతికిచ్చి, ముద్దలు తినిపిస్తుంది. నాన్నేమో.. ట్యాబ్ చూపిస్తూ లాల పోస్తున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో ఎదుగుతున్న చిన్నారులను.. పసితనంలోనే అనేక రుగ్మతలు చుట్టుముడుతున్నాయి. పెరుగుతున్న సాంకేతికత కొన్నిరకాల వ్యాధులకు కారణం అవుతున్నది. అందులో ఒకటి ఆటిజం. సెల్‌ఫోన్లు, ట్యాబ్‌ల వాడకం పెరిగేకొద్దీ ఆటిజం సమస్య హెచ్చుతున్నది.మన దేశంలో ప్రతి 80మంది చిన్నారుల్లో ఒకరికి ఆటిజం సమస్య ఉండవచ్చనేది ఒక అంచనా. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకుని ఆటిజంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏటా ఏప్రిల్ 2న 'వరల్డ్ ఆటిజం అవేర్‌నెస్ డే' నిర్వహిస్తున్నది. అసలు ఈ ఆటిజం అంటే ఏంటి, అది ఎందుకు వస్తుంది, రావడానికి గల కారణాలేంటి? దాని లక్షణాలు, ఆటిజం వల్ల పిల్లల్లో ఎలాంటి అనారోగ్యం ఏర్పడుతుంది? ఈ సమస్యను ఎలా గుర్తించాలి, నిర్ధారణ పద్ధతులు, చికిత్సా విధానం తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.ఆటిజం అనేది బయటికి కనిపించే ఒక రకమైన మానసిక వ్యాధి లక్షణం. చాలా ఆటిజం కేసుల్లో మాటలు మొదట్లో వస్తాయి. కానీ రెండేండ్లు వచ్చేసరికి మాటలు ఆగిపోతాయి.

# నిద్రలేమితో హైబీపీ ముప్పు

రోజుకు ఏడు గంటల కన్నా తక్కువ నిద్రిస్తే క్రమంగా అధిక రక్తపోటుకు దారితీసే ముప్పు పొంచిఉందని తాజా అధ్యయనం వెల్లడించింది. అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీ వార్షిక శాస్త్రీయ సెషన్‌లో పరిశోధకులు తమ నివేదికను సమర్పించారు. 2000 జనవరి నుంచి 2023 మే మధ్య చేపట్టిన 16 అధ్యయనాల గణాంకాలను విశ్లేషించి ఈ వివరాలను నిగ్గుతేల్చారు.



గతంలో హైబీపీ నేపథ్యంలేని ఆరు దేశాలకు చెందిన 10,44,035 మందిలో హైపర్‌టెన్షన్‌ను గుర్తించారు. వయసు, లింగబేధం, విద్యార్హతలు, బీఎంఐ, స్మోకింగ్ వంటి అంశాలతో సంబంధం లేకుండా నిద్రలేమి బీపీకి కారణమవుతుందని ఈ అధ్యయనంలో కనుగొన్నారు. రోజుకు ఐదు గంటల కన్నా తక్కువ నిద్రించే వారిలో బీపీ ముప్పు 11 శాతం అధికంగా ఉండగా, రోజుకు ఏడు గంటల కన్నా తక్కువ నిద్రపోయేవారిలో బీపీ ముప్పు 7 శాతం పెరిగినట్టు పరిశోధకులు గుర్తించారు.

రోజుకు ఏడు నుంచి ఎనిమిది గంటల నిద్ర అవసరమని నిపుణులు సూచిస్తున్నారని, ఇలా చేయడం మీ గుండెకు కూడా మేలు చేస్తుందని అధ్యయన పరిశోధకులు, ఇరాన్‌లోని టెహ్రాన్ హార్ట్ సెంటర్ కార్డియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కవే హొసెని చెప్పారు. మధుమేహం, స్మోకింగ్ అలవాటున్న వారిలో మధుమేహ ముప్పు 20 శాఈతం అధికమని వివరించారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy